RNI No.: TELTEL2015/62825

# తెలంగాణ సేన

TELANGANA SENA TELUGU DAILY

తెలుగు దినపత్రిక

విలేకరులు కావలెను

తెలంగాణ,ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలో

తెలంగాణ సేన దినపత్రికలో పనిచేయుటకు

విలేకరులు కావలెను

జిల్లా రిపోర్టర్ లు, నియోజకవర్గ రిపోర్టర్ లు, మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్ లు కావలెను.

9959236324 9951247932

PUBLISHED FROM : HYDERABAD | సంపుటి : 10 సంచిక : 313 ఆదివారం 15 - 06 - 2025 ఎడిటర్ : బొమ్మరబోయిన వెంకన్న ముదిరాజ్ అసోసియేట్ ఎడిటర్ : కే రాజేంద్ర ప్రసాద్ పేజీలు : 08 వెల : 2 రూ/-

## 'తల్లికి వందనం'

### ఒకే ఇంట్లో 12 మంది పిల్లలకు రూ.1.56 లక్షలు




- ఏపీలో 'తల్లికి వందనం' పథకం కింద తల్లుల ఖాతాల్లో నగదు జమ
- ఒక్కో విద్యార్థికి రూ.13,000 చొప్పున ఆర్థిక సహాయం
- అన్నమయ్య జిల్లాలో ఉమ్మడి కుటుంబంలోని 12 మంది పిల్లలకు రూ.1.56 లక్షలు
- కర్నూలు జిల్లాలో ఆరుగురు విద్యార్థులకు తల్లికి రూ.78,000 జమ

## రాష్ట్రంలో అభివృద్ధిని చూసి ఓర్వలేకపోతున్నారు

- శాంతిభద్రతలకు విఘాతం కలిగించి అభివృద్ధిని అడ్డుకునేందుకు కుట్రలు చేస్తున్నారన్న హోంమంత్రిఅనిత
- డైవర్షన్ పాలిటిక్స్‌కు జగన్ పేటెంట్ తీసుకున్నారని ధ్వజం
- చంద్రబాబు ముఖ్యమంత్రిగా ఉన్నంత వరకూ జగన్ ఆటలు సాగవన్నారు
- అమరావతి గురించి కొందరు చేసిన వ్యాఖ్యల్ని జగన్ సమర్ధించటం సిగ్గుచేటని దుయ్యబట్టారు



చంద్రబాబు ముఖ్యమంత్రిగా ఉన్నంత వరకూ జగన్ ఆటలు సాగవని హోంమంత్రి వంగలపూడి అనిత ధ్వజమెత్తారు. శాంతిభద్రతలకు ఎలాగైనా విఘాతం కలిగించాలని చూసే జగన్ కుట్రలు రాష్ట్రంలో సాగనివ్వమని తేల్చిచెప్పారు. రాష్ట్రంలో మహిళలకు అత్యధిక ప్రాధాన్యం ఇచ్చే దిశగా కూటమి ప్రభుత్వం ముందుకు సాగుతోందన్నారు. దీనికి ఎవ్వరూ విఘాతం కలిగించాలని చూసినా ఉపేక్షించేది లేదని స్పష్టం చేశారు. మహిళల్ని అడ్డం పెట్టుకుని రాజకీయాలు చేయాలనుకుంటున్న జగన్?కు సిగ్గనిపించట్లేదా అని ప్రశ్నించారు.జగన్ ఒక ఎమ్మెల్యే మాత్రమే: పొదిలిలో పోలీసులు తిరిగి ఎదురు రాళ్లదాడి చేసి ఉంటే జగన్ చుట్టూ ఎంతమంది మిగిలేవారో గుర్తుపెట్టుకోవాలని

- మిగతా 2 లో

## కూర్మ గ్రామంలో అగ్ని ప్రమాదం దురదృష్టకరం

- కూర్మలో ఆధ్యాత్మిక కేంద్రానికి నిప్పు, భారీ ఆస్తి నష్టం
- దుండగుల పనేనని నిర్వాహకుల ఆరోపణ, దర్యాప్తు ముమ్మరం
- ఘటనపై డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ తీవ్ర దిగ్భ్రాంతి
- లోతైన విచారణ జరపాలని పోలీసులకు ఆదేశం
- కూర్మ గ్రామ పునరుద్ధరణకు పూర్తి సహాయంపై భరోసా



శ్రీకాకుళం జిల్లా హిరమండలం మండల పరిధిలోని కూర్మ గ్రామంలో ప్రశాంతతకు భంగం వాటిల్లింది. ఆధ్యాత్మిక చింతనతో, ప్రకృతి ఒడిలో జీవనం సాగించే ఈ గ్రామంలోని ఇస్కాన్ రాధాకృష్ణ మందిరం కొన్నిరోజుల కిందట జరిగిన అగ్నిప్రమాదంలో పూర్తిగా కాలిపోయింది. ఇది ప్రమాదవశాత్తూ జరిగిందా లేక ఎవరైనా దుండగులు ఉద్దేశపూర్వకంగా నిప్పుపెట్టారా అనే కోణంలో పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు. గతంలో కూడా ఇలాంటి దుశ్చర్యలు జరిగాయని మందిర నిర్వాహకుల్లో ఒకరైన ప్రభుదాస్ పోలీసులకు వివరించారు.ఈ ఘటనపై ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ నేడు దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. కూర్మ గ్రామంలో అగ్ని

- మిగతా 2 లో

## మధ్యప్రదేశ్‌లో ఎన్‌కౌంటర్ నలుగురు మావోయిస్టులు మృతి




- మధ్యప్రదేశ్‌లోని బాలాఘాట్ జిల్లాలో ఎన్‌కౌంటర
- వీరిలో ముగ్గురు మహిళలు
- నిఘా వర్గాల నుంచి పోలీసులు, భద్రతా దళాలకు సమాచారం
- మధ్యప్రదేశ్‌లోని పలు జిల్లాల్లోకి మావోయిస్టులు ప్రవేశించారంటూ నిఘా వర్గాల వద్ద స్పష్టమైన సమాచారం

## జమ్ముకశ్మీరు లేకుండానే ఇండియా మ్యాప్




### మండిపడ్డ భారత నెటిజన్లు

- జమ్ముకశ్మీరును పాక్ భూభాగంగా ఎలా చూపిస్తారని నిలదీత
- సారీ చెప్పిన ఇజ్రాయెల్ ఆర్మీ
- భారత సరిహద్దులను కచ్చితత్వంతో ఆ మ్యాప్‌లో చూపలేకపోయినందుకు చింతిస్తున్నామని పేర్కొంది
- మ్యాప్‌లో జమ్మూకశ్మీరును పాకిస్తాన్‌లోని భూభాగంగా చూపించినందుకు క్షమాపణలు తెలిపింది

## బ్లాక్ బాక్స్ విశ్లేషణ తర్వాత అన్ని విషయాలు




- కేంద్ర హోంశాఖ కార్యదర్శి ఆధ్వర్యంలో ప్రమాద ఘటనపై దర్యాప్తునకు ఐదుగురు సభ్యులతో కమిటీ ఏర్పాటు
- అహ్మదాబాద్ విమాన ప్రమాదం కూలిన ఘటనలో 241 మంది మృతి చెందడం యావత్ దేశాన్ని కుదిపేసింది
- 3 నెలల్లో నివేదిక ఇస్తుందని వెల్లడి
- అహ్మదాబాద్ విమాన ప్రమాద ఘటనను కేంద్రప్రభుత్వం తీవ్రంగా పరిగణిస్తోంది
- విమాన ప్రమాదంలో మరణించిన వారి కుటుంబాలకు అన్ని విధాలుగా సహాయం చేసే ప్రక్రియను సులభతరం

అహ్మదాబాద్ విమాన ప్రమాద ఘటనను కేంద్రప్రభుత్వం తీవ్రంగా పరిగణిస్తోందని పౌరవిమానయాన శాఖ మంత్రి రామ్మోహన్‌నాయుడు తెలిపారు. ప్రమాద ఘటనపై దర్యాప్తునకు ఐదుగురు సభ్యులతో ఓ కమిటీని ఏర్పాటు చేసినట్లు చెప్పారు.అవసరమైతే మరికొంతమంది సభ్యులనూ చేరుస్తామన్నారు. దిల్లీలో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు.బ్లాక్ బాక్స్ విశ్లేషణ తర్వాత అన్ని విషయాలు తెలుస్తాయని మంత్రి పేర్కొన్నారు. కేంద్ర హోంశాఖ కార్యదర్శి ఆధ్వర్యంలో మరో కమిటీని ఏర్పాటు చేసినట్లు చెప్పారు. వివిధ రంగాల నిపుణులతో ఏర్పాటు చేసిన ఉన్నత స్థాయి కమిటీ 3నెలల్లో నివేదిక ఇస్తుందని వెల్లడించారు.భారత విమాన సముదాయంలో ఉన్న బోయింగ్ డ్రీమ్ లైనర్ 787 సిరీస్ విమానాల పరిశీలనను పొడిగించాలని డైరెక్టరేట్ జనరల్ ఆఫ్ సివిల్ ఏవియేషన్ ఉత్తర్వులు జారీ చేసిందని రామ్మోహన్ నాయుడు తెలిపారు. దాదాపు ఎనిమిది బోయింగ్ 787 సిరీస్ విమానాలను ఇప్పటికే పరిశీలించి, తక్షణ అత్యవసరంగా తనిఖీ చేశామని పేర్కొన్నారు.

- మిగతా 2 లో

## జూన్ 19న శుభాంశు శుక్లా రోదసి యాత్ర

- అంతరిక్ష యాత్రకు భారత వ్యోమగామి శుభాంశు శుక్లా సహా నలుగురు
- అమెరికాకు చెందిన యాక్సియమ్ స్పేస్ సంస్థ ఈ మిషన్‌ను నిర్వహిస్తోంది
- ఇస్రో, అమెరికా అంతరిక్ష సంస్థ నాసా,ఈఎస్ఏలు ఇందులో భాగస్వామ్యం




## మరోసారి గచ్చిబౌలి ఏఐజీ ఆస్పత్రికి వెళ్లిన మాజీ సీఎం కేసీఆర్




- గంట పాటు అక్కడే ఉండి మెడికల్ చెకప్ చేయించుకున్న మాజీ ముఖ్యమంత్రి
- ఆరోగ్యంపై డాక్టర్లు పలు సూచనలు చేసినట్లు సమాచారం
- ఆరోగ్యపరంగా ఎలాంటి ఇబ్బంది లేదన్న వైద్యులు

### గోదావరి-బనకచర్ల ప్రాజెక్టుపై

## తీవ్ర అభ్యంతరం



తెలుగు రాష్ట్రాల మధ్య గోదావరి-బనకచర్ల ప్రాజెక్టు అంశం మరోమారు వివాదాస్పదమైంది. ఈ ప్రాజెక్టు విషయంలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం అనుసరిస్తున్న వైఖరిపై తెలంగాణ ప్రభుత్వం తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేస్తోంది. ఈ మేరకు తెలంగాణ నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి శనివారం కేంద్ర ప్రభుత్వానికి ఒక లేఖ రాశారు. ఈ ప్రాజెక్టు వల్ల తెలంగాణ ప్రయోజనాలకు నష్టం వాటిల్లుతుందని, దీనిని తక్షణమే అడ్డుకోవాలని ఆయన ఆ లేఖలో కోరారు.మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి కేంద్ర జలశక్తి శాఖకు రాసిన లేఖలో పలు కీలక అంశాలను ప్రస్తావించారు. ఆంధ్రప్రదేశ్ తలపెట్టిన

- మిగతా 2 లో

- కేంద్ర జలశక్తి శాఖకు మంత్రి ఉత్తమ్ లేఖ
- ప్రాజెక్టు జీఆర్ఎంబీ, పునర్విభజన చట్టానికి విరుద్ధమని స్పష్టీకరణ
- ఏపీ పీఎఫ్ఆర్‌ను తిరస్కరించాలని, డీపీఆర్ సమర్పణను ఆపాలని వినతి
- టెండర్లు పిలవకుండా ఏపీని నిలువరించాలని కేంద్రానికి డిమాండ్

## తెలంగాణలో ఉన్నది కాంగ్రెస్ ప్రభుత్వమా చంద్రబాబు ప్రభుత్వమా?



కృష్ణా జలాలను అక్రమంగా తరలించడానికి పోతిరెడ్డిపాడు ఎలా మారిందో గోదావరి జలాలను తరలించుకుపోవడానికి బనకచర్ల అలాంటిదేనని బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్‌రావు ఆరోపించారు. బనకచర్ల ప్రాజెక్టు విషయంలో ఏపీ సర్కారు ముందుకెళ్తుంటే తెలంగాణ సీఎం, ఇరిగేషన్ శాఖ మంత్రి ఏం చేస్తున్నారని హరీశ్‌రావు ప్రశ్నించారు. గోదావరి-బనకచర్ల లింక్

- మిగతా 2 లో

- తెలంగాణలో ఉన్నది కాంగ్రెస్ ప్రభుత్వమా.. చంద్రబాబు ప్రభుత్వమా?
- ప్రభుత్వంపై విమర్శలు గుప్పించిన బీఆర్ఎస్ నేత హరీశ్‌రావు
- బనకచర్లను ఏపీ సర్కార్ నిర్మిస్తుంటే ప్రభుత్వం నిమ్మకు నీరెత్తినట్లుందని విమర్శ
- తెలంగాణలో ఉన్నది కాంగ్రెస్ ప్రభుత్వమా, చంద్రబాబు ప్రభుత్వమా అని ఫైర్

తెలంగాణ సేన
TELANGANA SENA TELUGU DAILY
ఆదివారం 15 - 06 - 2025

# మొదటిపేజీ తరువాయి

## తెలంగాణలో ఉన్నది కాంగ్రెస్ ప్రభుత్వమా.. చంద్రబాబు ప్రభుత్వమా?

ప్రాజెక్టులపై ఆయన పవర్‌పాయింట్ ప్రజెంటేషన్ ఇచ్చారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ ప్రభుత్వంపై ఆయన పలు విమర్శలు గుప్పించారు.ప్రభుత్వం నిమ్మకు నీరెత్తినట్లుగా ఉంది : ఏపీ సర్కారు ఈ నెలాఖరుకు టెండర్లు పిలిచేందుకు సన్నద్ధమవుతుంటే రేవంత్‌రెడ్డి ప్రభుత్వం నిద్రపోతోందని హరీశ్‌రావు విమర్శలు గుప్పించారు. నీటిపారుదల శాఖ ఉత్తమ్ కుమార్‌రెడ్డి ఉత్తుత్తి మాటలు మాట్లాడుతున్నారని హరీశ్? ధ్వజమెత్తారు. రాష్ట్ర ప్రభుత్వం అఖిలపక్ష సమావేశం పెట్టడానికి ఎందుకు ముందుకు రావడం లేదని ప్రశ్నించారు.కేటీఆర్, ప్రతిపక్ష నేతలపై ఎలా కేసులు పెట్టాలనే దానిపైనే ప్రభుత్వానికి ధ్యాస తప్ప రాష్ట్ర ప్రయోజనాలు కాపాడాలనే ఆలోచన ఈ ప్రభుత్వానికి లేదని హరీశ్?రావు అన్నారు. గత రెండు కేంద్ర బడ్జెట్లు చూస్తే ఆంధ్రప్రదేశ్‌కు నిధుల వరద తెలంగాణకు గుండు సున్నా అని వివరించారు. నిధులు ఆంధ్రాకే, నదులు ఆంధ్రాకే తెలంగాణకు సున్నా ఇదీ దిల్లీ పాలకుల వైఖరని హరీశ్?రావు ధ్వజమెత్తారు. ఇప్పటికైనా కళ్లు తెరవాలి అని హరీశ్?రావు విజ్ఞప్తి చేశారు. ఇంకా ఎక్కువ నష్టం జరగక ముందే గోదావరి - బనకచర్లను అడ్డుకోవాలని కోరారు. కాంగ్రెస్ ప్రభుత్వం చేసే ఏ పోరాటానికైనా తాము మద్దతిస్తామని అన్నారు.వెంటనే సుప్రీంను ఆశ్రయించాలి : రాష్ట్రంలో ఉన్నది కాంగ్రెస్? ప్రభుత్వమా లేక చంద్రబాబు డైరక్షన్?లో నడుస్తున్న ప్రభుత్వమా అని హరీశ్?రావు ప్రశ్నించారు. బనకచర్ల ఆపాలని రాష్ట్ర ప్రభుత్వం సుప్రీంకోర్టుకు వెళ్లాలని ఆయన డిమాండ్ చేశారు. అలాగే గోదావరి -బనకచర్లపై అఖిలపక్షంతో ప్రత్యేక సమావేశాన్ని ఏర్పాటు చేయాలన్నారు. నీతి ఆయోగ్? సమావేశంలో సీఎం రేవంత్ రెడ్డి బనకచర్ల గురించి అడగాలని హరీశ్?రావు కోరారు."నిధుల్లో, నదుల్లో తెలంగాణ రాష్ట్రానికి అన్యాయం జరిగినప్పటికీ ఈ రాష్ట్రంలో ఉన్న 8 మంది కాంగ్రెస్ ఎంపీలు, 8 మంది బీజేపీ ఎంపీలు నోరు విప్పడం లేదు. తెలంగాణకు చెందిన ఇద్దరు కేంద్ర మంత్రుల నుంచి ఎలాంటి స్పందన లేదు. గోదావరి-బనకచర్లకు కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం నిధులు ఇచ్చి సహకరిస్తోంది. తెలంగాణ రాష్ట్ర భవిష్యత్తును ప్రశ్నార్థకం చేసే హక్కు మీకు ఎవరు ఇచ్చారు. 2 టీఎంసీల బాబ్లీ నీటి కోసం చంద్రబాబు నాయుడు 2008లో పెద్ద పోరాటం చేశారు. 200 టీఎంసీలతో అక్రమ ప్రాజెక్టు కడుతుంటే తెలంగాణ ప్రభుత్వం ఎంత పోరాటం చేయాలి. రాజకీయాల కంటే రాష్ట్ర భవిష్యత్తే బీఆర్ఎస్?కు ముఖ్యం.

## మరోసారి గచ్చిబౌలి ఏఐజీ ఆస్పత్రికి వెళ్లిన మాజీ సీఎం కేసీఆర్‌ల

తెలంగాణ మాజీ సీఎం, బీఆర్ఎస్ పార్టీ అధినేత కేసీఆర్ శనివారం మరోసారి గచ్చిబౌలిలోని ఏఐజీ ఆసుపత్రికి వెళ్లారు. వైద్య పరీక్షల కోసం హస్పిటల్?కు చేరుకున్నారు. మరోవైపు జనరల్ చెకప్ ఆరోగ్య పరీక్షల్లో భాగంగా కేసీఆర్ శుక్రవారం(జూన్ 13)న కూడా ఏఐజీ ఆసుపత్రికి వెళ్లారు.ఎలాంటి ఇబ్బంది లేదు : మధ్యాహ్నం 2 గంటల 30నిమిషాలకు ఆసుపత్రికి వచ్చిన కేసీఆర్ గంట పాటు అక్కడే ఉన్నారు. ప్రముఖ గ్యాస్ట్రో ఎంటరాలజీ వైద్యులు, ఏఐజీ ఛైర్మన్ డాక్టర్ నాగేశ్వరరెడ్డి ఆధ్వర్యంలో కేసీఆర్‌కు పలు మెడికల్ టెస్టులు చేశారు. ఆరోగ్యపరంగా ఎలాంటి ఇబ్బంది లేదని వైద్యులు తెలిపినట్లు సమాచారం. అయినా సరే తీసుకోవాల్సిన జాగ్రత్తలపై డాక్టర్లు పలు సూచనలు చేసినట్లు తెలుస్తోంది.

## ఆంధ్రప్రదేశ్ ప్రాజెక్టు... కేంద్రానికి తెలంగాణ మంత్రి లేఖ

ఈ గోదావరి-బనకచర్ల ప్రాజెక్టు, గోదావరి జల వివాదాల ట్రైబ్యునల్ (జీడబ్ల్యూడీటీ) అవార్డుతో పాటు ఆంధ్రప్రదేశ్ పునర్విభజన చట్టంలోని నిబంధనలకు పూర్తిగా విరుద్ధంగా ఉందని తెలిపారు. ప్రాజెక్టుకు సంబంధించిన ప్రాథమిక సాధ్యసాధ్యతల నివేదిక (పీఎఫ్ఆర్)కు కేంద్రం ఇంకా ఆమోదం తెలపకముందే, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం డీపీఆర్ ఎలా అడుగుతుందని ఆయన ప్రశ్నించారు.కేంద్ర ప్రభుత్వం వెంటనే ఈ పీఎఫ్ఆర్‌ను తిరస్కరించాలని, డీపీఆర్ సమర్పించకుండా ఆంధ్రప్రదేశ్‌ను నిలువరించాలని ఆయన డిమాండ్ చేశారు. అంతేకాకుండా, ఈ ప్రాజెక్టుకు సంబంధించి ఎటువంటి టెండర్లు పిలవకుండా ఏపీ ప్రభుత్వాన్ని ఆదేశించాలని కూడా మంత్రి ఉత్తమ్ తన లేఖలో కేంద్రాన్ని కోరారు.

## జూన్ 19న శుభాంశు శుక్లా రోదసి యాత్ర

భారత వ్యోమగామి శుభాంశు శుక్లా సహా నలుగురి అంతరిక్ష యాత్రకు కొత్త తేదీ ఖరారైంది. యాక్సియం-4లో భాగంగా మొత్తం నలుగురు వ్యోమగాములు ఈనెల 19న రోదసియాత్రకు బయలుదేరనున్నట్లు ఇస్రో తెలిపింది. ఈనెల 11న ప్రయోగానికి ముందు రాకెట్‌లో లిక్విడ్ ఆక్సిజన్ లీక్ అవుతున్నట్లు అధికారులు గుర్తించగా ఈ సమస్యను విజయవంతంగా పరిష్కరించామని ఇస్రో వెల్లడించింది. ఈ నేపథ్యంలో కొత్త ప్రయోగ తేదీని ఇస్రో ప్రకటించింది.అమెరికాకు చెందిన యాక్సియమ్ స్పేస్ సంస్థ ఈ మిషన్‌ను నిర్వహిస్తోంది. ఈ సంస్థ చేపట్టనున్న నాలుగో మావన సహిత అంతరిక్ష యాత్ర ఇది. ఇస్రో, అమెరికా అంతరిక్ష సంస్థ (నాసా), ఐరోపా అంతరిక్ష సంస్థ (ఈఎస్ఏ)లు ఇందులో భాగస్వామ్యంగా ఉన్నాయి. ఈ స్పేస్ క్యాప్సూల్‌ను ఫాల్కన్-9 రాకెట్ నింగిలోకి మోసుకెళు తోంది. శుభాంశు మిషల్ పైలట్ బాధ్యతలు నిర్వహిస్తారు. శుక్లాతో పాటు మిషన్ కమాండర్ పెగ్గీ విట్సన్, హంగరీ నిపుణుడు టిబర్ కపు, పోలాండ్‌కు చెందిన మరో నిపుణుడు స్లావోస్జ్ ఉజ్నాన్స్కీ-విస్నియెస్కీ ఈ యాత్రలో పాల్గొంటున్నారు.భూమి నుంచి బయల్దేరిన 28 గంటల తర్వాత ఈ వ్యోమనౌక ఐఎస్ఎస్‌తో అనుసంధానమవుతుంది. అక్కడే 14 రోజుల పాటు నలుగురు వ్యోమగాములు అంతరిక్ష కేంద్రంలో ఉంటారు. ఈ సమయంలోనే ప్రధాని నరేంద్ర మోదీ, విద్యార్థులు, అంతరిక్ష పరిశ్రమకు చెందిన వ్యక్తులతో నలుగురు అంతరిక్షం నుంచే మాట్లాడనున్నారు. ఈ ప్రయోగం తొలుత మే 29న జరగాల్సి ఉండగా వాయిదా పడింది. వాతావరణం అనుకూలించకపోవడం, సాంకేతిక సమస్య తలెత్తడం వంటి కారణాలతో పలుమార్లు వాయిదా పడుతూ వచ్చింది. తాజాగా ఈనెల 19న వ్యోమగాముల బృందం రోదసి యాత్రకు వెళ్లనుంది.యాక్సియమ్-4 మిషన్‌ను భారత అంతరిక్ష పరిశోధనా సంస్థ (ఇస్రో) చాలా కీలకంగా భావిస్తోంది.

## మధ్యప్రదేశ్‌లో ఎన్‌కౌంటర్

ఛత్తీస్‌గఢ్ సరిహద్దు రాష్ట్రం మధ్యప్రదేశ్‌లోని బాలాఘాట్ జిల్లాలో ఎన్‌కౌంటర్ చోటు చేసుకోంది. ఈ ఘటనలో నలుగురు మావోయిస్టులు మరణించారు.మధ్యప్రదేశ్‌లోని బాలాఘాట్ జిల్లాలో జరిగిన ఎన్‌కౌంటర్‌లో నలుగురు మావోయిస్టులు మృతి చెందారు. వీరిలో ముగ్గురు మహిళలు ఉన్నారని పోలీస్ ఉన్నతాధికారులు వెల్లడించారు. బాలాఘాట్ అటవీ ప్రాంతంలో మావోయిస్టులు ఉన్నారంటూ నిఘా వర్గాల నుంచి పోలీసులు, భద్రతా దళాలకు సమాచారం అందింది. దీంతో ఆ అటవీ ప్రాంతంలో వారు సంయుక్తంగా కూంబింగ్ నిర్వహించారు. ఆ క్రమంలో భద్రతా బలగాలను మావోయిస్టులు గమనించడంతో.. వారిపైకి కాల్పులకు తెగబడ్డారు. దీంతో భద్రతా బలగాలు వెంటనే ఎదురు కాల్పులు జరిపాయి.మరోవైపు ఛత్తీస్‌గఢ్‌లోని అటవీ ప్రాంతంలో భద్రతా బలగాలు నిరంతరాయంగా కూంబింగ్ నిర్వహిస్తున్నాయి. ఆ క్రమంలో భద్రతా బలగాలకు, మావోయిస్టులకు మధ్య జరిగిన ఎదురు కాల్పుల్లో వందల మంది మావోయిస్టులు మృతి చెందారు. వారిలో అగ్రనేతలు సైతం ఉన్నారు. అయితే ఈ కూబింగ్‌ను తట్టుకోలేక కొందరు మావోయిస్టులు సరిహద్దు రాష్ట్రమైన మధ్యప్రదేశ్‌లోని పలు జిల్లాల్లోకి మావోయిస్టులు ప్రవేశించారంటూ నిఘా వర్గాల వద్ద స్పష్టమైన సమాచారం ఉన్నట్లు తెలుస్తోంది. ఈ నేపథ్యంలో ఆ యా జిల్లాల్లో భద్రతా బలగాలు కూంబింగ్ నిర్వహిస్తున్నాయి.ఇంకోవైపు 2026, మార్చి మాసాంతానికి దేశంలో మావోయిస్టులను నిర్మూలిస్తామని కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్ షా స్పష్టమైన ప్రకటన చేశారు. ఈ నేపథ్యంలో వారి నిర్మూలన కోసం కేంద్రం వ్యూహాత్మకంగా ఆడుగులు వేస్తోంది. అయితే తాము చర్చలకు సిద్ధమని ఈ నేపథ్యంలో ఆపరేషన్ కగార్ ఆపాలంటూ మవోయిస్టులు చేసిన విన్నపాన్ని అటు కేంద్ర ప్రభుత్వం కానీ ఇటు ఛత్తీస్‌గఢ్ ప్రభుత్వం కానీ పరిగణలోకి తీసుకోకపోవడం గమనార్హం.

## కూర్మ గ్రామంలో అగ్ని ప్రమాదం దురదృష్టకరం



ప్రమాదం దురదృష్టకరం అని పేర్కొన్నారు. సమగ్ర దర్యాప్తు జరిపి, నిజానిజాలు నిగ్గు తేల్చాలని పోలీసు యంత్రాంగాన్ని ఆదేశించారు. ఈ మేరకు ఓ ప్రకటన చేశారు."ఆధునిక హంగులు లేకుండా అధ్యాత్మిక చింతనతో జీవించేలా తీర్చిదిద్దుకున్న కూర్మ గ్రామం అగ్నికి ఆహుతి కావడం దురదృష్టకరం. శ్రీకాకుళం జిల్లా హిరమండలం సమీపంలోని కూర్మ గ్రామంలో చోటు చేసుకున్న అగ్ని ప్రమాదంపై పోలీసులు లోతుగా విచారణ చేయాలని సంబంధిత యంత్రాంగానికి సూచనలు చేశాను. ఈ ఘటనపై అనుమానాలు వ్యక్తమవుతున్న తరుణంలో ఆ కోణంలోనూ దర్యాప్తు చేపట్టాలి. కూర్మ గ్రామంలో ప్రస్తుత పరిస్థితిపై జిల్లా అధికారులతో మాట్లాడి, వారికి అవసరమైన సహాయ సహకారాలు అందిస్తాము. సనాతన ధార్మిక జీవనం కోసం ఇస్కాన్ ఆధ్వర్యంలో ఈ గ్రామం ఏర్పాటైంది. కూర్మ గ్రామవాసులు యాంత్రిక జీవన విధానాలకు భిన్నంగా మట్టి ఇళ్ళల్లో ఉంటూ ప్రకృతి వ్యవసాయం చేసుకొంటూ జీవిస్తున్నారు. వేద విద్యను అభ్యసించే చిన్నారులు సంస్కృతం, తెలుగు, హిందీ, ఆంగ్లం అనర్గళంగా మాట్లాడుతూ ఉంటారు. వర్తమాన కాలంలో విశిష్టంగా ఉన్న ఈ గ్రామం పునరుద్ధరణపై దృష్టి సారించాలి" అని పవన్ స్పష్టం చేశారు.

# రాష్ట్రంలో అభివృద్ధిని చూసి ఓర్వలేకపోతున్నారు



మొదటిపేజీ తరువాయి

హెచ్చరించారు. కేజీ పొగాకు ధర కూడా తెలియకుండా పొగాకు రైతులు పరామర్శకు వెళ్లిన జగన్ మానసిక పరిస్థితి అర్థం చేసుకోవచ్చునన్నారు. జగన్ పులివెందులకు మాత్రమే పరిమితమైన ఎమ్మెల్యే అని గుర్తుపెట్టుకోవాలని ఎద్దేవా చేశారు. కూటమి ప్రభుత్వంలో మహిళలు, తల్లులు సంతోషంగా ఉండటాన్ని వైఎస్సార్సీపీ జీర్ణించుకోలేకపోతోందని మండిపడ్డారు. ప్రతిపక్ష హోదా కూడా లేని ఓ విపక్ష పార్టీ కడుపు మంట చూస్తే నవ్వొస్తుందన్నారు.అమరావతి గురించి కొందరు చేసిన వ్యాఖ్యల్ని జగన్ సమర్థించటం సిగ్గుచేటని దుయ్యబట్టారు. కొమ్మినేని నిర్దోషి అని సుప్రీంకోర్టు ఎక్కడా నిర్ధారించలేదన్నారు. ఇలాంటి టీవీ డిబేట్లు నిర్వహించకూడదు అని సుప్రీంకోర్టు కొమ్మినేనికి షరతులతో కూడిన బెయిల్ మాత్రమే మంజూరు చేసిందన్నారు. జగన్, భారతితో క్షమాపణ చెప్పించటానికి వైఎస్సార్సీపీ మహిళా నేతలు సమావేశం పెట్టుకోవాలన్నారు. సాటి మహిళల్ని కించపరిస్తే ఆ అంశాన్ని సమర్థించుకోవటానికి వైఎస్సార్సీపీ మహిళా నేతలు సమావేశం పెట్టుకోవటాన్ని వారి విజ్ఞతకే వదిలేస్తున్నానని తెలిపారు.డైవర్షన్ పాలిటిక్స్‌కు పేటెంట్ తీసుకున్నారు: జగన్ పులివెందుల ఎమ్మెల్యేగా కూడా మిగలని పరిస్థితి తెచ్చుకుంటున్నారని ధ్వజమెత్తారు. తల్లికి వందనం నిధులపై లోకేశ్ విసిరిన ఛాలెంజ్ స్వీకరించే దమ్ము ఒక్కరికి కూడా లేకపోయిందని గుర్తుచేశారు. కూటమి ప్రభుత్వం తీసుకొచ్చిన శక్తి యాప్‌కు, గత ప్రభుత్వం తెచ్చిన బూటకపు దిశ యాప్‌కు పొంతనే లేదని తేల్చిచెప్పారు. రాష్ట్రంలో శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తే అభివృద్ధిని అడ్డుకోవచ్చనే కుట్రతో జగన్ కిందా మీదా పడుతున్నారని హోం మంత్రి వంగలపూడి అనిత ధ్వజమెత్తారు.జగన్ రాజకీయ ముసుగులో ఉన్న నేరస్థుడు కాబట్టే రాష్ట్రంలో జరుగుతున్న అభివృద్ధి చూసి ఓర్వలేక పోతున్నారని దుయ్యబట్టారు. పోలీసులు మీద రాళ్లు విసిరితే మాకు బీపీలు రావా అని ప్రశ్నించారు. తమకు బీపీలు వచ్చినా, చేసిన అవమానాలకు కడుపు మండినా సంయమనం పాటిస్తున్నమన్నారు. డైవర్షన్ పాలిటిక్స్?ను జగన్ పేటెంట్ తీసుకున్నాడని దుయ్యబట్టారు. జగన్ తన నియోజకవర్గానికి వస్తే అయిదుగురు పిల్లలకు తల్లికి వందనం పడిన వారిని చూపిస్తానని చెప్పారు. డీఏస్సీ నిలుపుదల చేయటానికి సుప్రీంకోర్టు వరకూ వెళ్లి కుట్రలు చేయలేదా అని ప్రశ్నించారు.

# బ్లాక్ బాక్స్ విశ్లేషణ తర్వాత అన్ని విషయాలు



మొదటిపేజీ తరువాయి

**ఘటనపై దర్యాప్తు జరుగుతోంది : రామ్మోహన్ నాయుడు**

"దేశంలో మనకు చాలా కఠినమైన భద్రతా ప్రమాణాలు ఉన్నాయి. విమాన ప్రమాదం జరిగిన తర్వాత బోయింగ్ 787 సిరీస్ విమానాలను విస్తృతంగా పర్యవేక్షించాల్సిన అవసరం ఉందని మేము భావించాము. బోయింగ్ 787 విమానాల కోసం విస్తృత నిఘా చేయాలని డీజీసీఏ కూడా ఆదేశించింది. మన భారతీయ విమాన సముదాయంలో 34 బోయింగ్ 787 విమానాలు ఉన్నాయి. వాటిలో 8 విమానాలను ఇప్పటికే తనిఖీ చేశాం. మిగతా వాటిని త్వరలో తనిఖీ చేస్తాం. విమాన ప్రమాదంపై దర్యాప్తు కొనసాగుతుంది. త్వరలో నివేదిక వస్తుంది. అప్పుడు బాధ్యులపై చర్యలు తీసుకుంటాం. ప్రయాణికుల భద్రతను మెరుగుపరచడానికి అవసరమైన ప్రతిదాన్ని ఎటువంటి సంకోచం లేకుండా మెరుగుపరుస్తాం" - రామ్మోహన్ నాయుడు, కేంద్ర మంత్రి

**'డీఎన్ఏ పరీక్ష తర్వాత కుటుంబ సభ్యులకు మృతదేహాలు'**

విమాన ప్రమాదంలో మరణించిన వారి కుటుంబాలకు అన్ని విధాలుగా సహాయం చేసే ప్రక్రియను సులభతరం చేయాలని ఎయిర్ ఇండియాకు సూచించామని కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు తెలిపారు. డీఎన్ఏ పరీక్ష తర్వాత మృతదేహాలను సంబంధిత కుటుంబాలకు అందజేస్తున్నామని పేర్కొన్నారు. ఈ ప్రక్రియ త్వరలో పూర్తవుతుందని ఆశిస్తున్నామన్నారు. ప్రాణాలు కోల్పోయిన వ్యక్తుల కథనాలు చాలా హృదయ విదారకంగా ఉన్నాయని విచారం వ్యక్తం చేశారు.

**'ప్రమాదంలో నా తండ్రిని కోల్పోయారు- ఆ బాధ నాకు తెలుసు'**

"అహ్మదాబాద్ విమాన ప్రమాదం కూలిన ఘటనలో 241 మంది మృతి చెందడం యావత్ దేశాన్ని కుదిపేసింది. గత రెండు రోజులు చాలా కష్టంగా గడిచాయి. ఈ దుర్ఘటనలో తమ ప్రియమైన వారిని కోల్పోయిన కుటుంబ సభ్యులకు నా ప్రగాఢ సానుభూతి. నేను కూడా వ్యక్తిగతంగా నా తండ్రిని రోడ్డు ప్రమాదంలో కోల్పోయాను. కాబట్టి కొంతవరకు విమాన ప్రమాద మృతుల కుటుంబ సభ్యులు అనుభవిస్తున్న బాధ, వేదనను నేను అర్థం చేసుకోగలను.సంఘటన గురించి తెలిసిన వెంటనే షాకయ్యాను. వెంటనే వ్యక్తిగతంగా ఘటనాస్థలికి చేరుకున్నాను. అప్పటికే గుజరాత్ ప్రభుత్వం సహాయక చర్యలు చేస్తోంది. శిథిలాల నుంచి బ్లాక్ బాక్స్ ను తిరిగి పొందడం దర్యాప్తు ప్రక్రియకు కీలకం." అని రామ్మోహన్ నాయుడు అభిప్రాయం వ్యక్తం చేశారు.

**'దర్యాప్తులో పురోగతి- బ్లాక్ బాక్స్ లభ్యం'**


విమానాల ప్రమాదాలను పరిశీలించడానికి ప్రత్యేకంగా ఏర్పడిన ఎయిర్ క్రాఫ్ట్ యాక్సిడెంట్ ఇన్వెస్టిగేషన్ బ్యూరో దర్యాప్తు చేపడుతోందని రామ్మోహన్ నాయుడు తెలిపారు. ఏఏఐబీ ద్వారా జరుగుతున్న సాంకేతిక దర్యాప్తు నుంచి ఒక ముఖ్యమైన పురోగతి ఏంటంటే, శుక్రవారం సాయంత్రం 5 గంటలకు బ్లాక్ బాక్స్ ను ఘటనాస్థలి నుంచి స్వాధీనం చేసుకోవడమేనన్నారు. బ్లాక్ బాక్స్ ను డీకోడ్ చేసిన తర్వాత ఏం జరిగిందనేది పూర్తిగా తెలుస్తుందన్నారు. బ్లాక్ బాక్స్ లో ఏముందో తెలుసుకునేందుకు తామూ ఆతృతగా ఎదురుచూస్తున్నామని పేర్కొన్నారు. ప్రత్యేక అధికారులతో, వివిధ రంగాలకు చెందిన నిపుణులతో ఉన్నతస్థాయి కమిటీ ఏర్పాటు చేశామని చెప్పారు.

**'650 అడుగుల ఎత్తులో కూలిన విమానం'**

అహ్మదాబాద్ విమానాశ్రయం నుంచి 2 కి.మీ దూరం వెళ్లిన తర్వాత 650 అడుగుల ఎత్తులో ఉన్నప్పుడే విమానం కూలిపోయినట్లు పౌరవిమానయాన శాఖ కార్యదర్శి సమీర్ కుమార్ సిన్హా పేర్కొన్నారు. "గురువారం మధ్యాహ్నం 1.39 గంటలకు పైలట్ అహ్మదాబాద్ ఏటీసీకి మేడే కాల్ ఇచ్చారు. అంటే పూర్తి అత్యవసర పరిస్థితి అని తెలియజేశారు. ఏటీసీ ప్రకారం విమానాన్ని సంప్రదించడానికి ప్రయత్నించినప్పుడు అటు నుంచి ఎటువంటి స్పందన రాలేదు. సరిగ్గా 1 నిమిషం తర్వాత ఈ విమానం ఎయిర్ పోర్టు నుంచి 2 కి.మీ దూరంలో ఉన్న మేఘానినగర్ లో కూలిపోయింది. అప్పుడు విమానాన్ని నడుపుతున్న పైలట్లు కెప్టెన్ సుమిత్ సభర్వాల్, క్లైవ్ సుందర్. బోయింగ్ 787 విమానానికి ప్రమాదాల చరిత్ర లేదు. ఈ దుర్ఘటనకు ముందు ఎటువంటి ప్రమాదం లేకుండా పారిస్-దిల్లీ-అహ్మదాబాద్ సెక్టార్ ను పూర్తి చేసింది. ప్రమాదం కారణంగా మధ్యాహ్నం 2.30 గంటలకు అహ్మదాబాద్ రన్ వేను మూసివేశాం. అన్ని ప్రోటోకాల్ లను పూర్తి చేసిన తర్వాత సాయంత్రం 5 గంటలకు పరిమిత విమానాల కోసం ఓపెన్ చేశారు.

# జమ్ముకశ్మీరు లేకుండానే ఇండియా మ్యాప్

మొదటిపేజీ తరువాయి




తప్పుడు ఇండియా మ్యాప్‌ను సోషల్ మీడియాలో షేర్ చేసినందుకు ఇజ్రాయెల్ సైన్యం శనివారం క్షమాపణలు చెప్పింది. భారత సరిహద్దులను కచ్చితత్వంతో ఆ మ్యాప్‌లో చూపలేకపోయినందుకు చింతిస్తున్నామని పేర్కొంది. తాము 'ఎక్స్'లో పోస్ట్ చేసిన మ్యాప్‌లో జమ్ముకశ్మీరును పాకిస్తాన్‌లోని భూభాగంగా చూపించినందుకు క్షమాపణలు తెలిపింది.ఇరాన్ వద్దనున్న మిస్సైళ్ల రేంజ్ వివరాలతో ఓ మ్యాప్‌ను శుక్రవారం రోజు ఇజ్రాయెల్ సైన్యం పోస్ట్ చేసింది. అందులో జమ్ముకశ్మీరును పాక్ భూభాగంగా చూపించారు. దీన్ని చూసి భారతీయ నెటిజన్లు ఆగ్రహానికి గురయ్యారు. జమ్ముకశ్మీరును పాక్ భూభాగంగా ఎలా చూపిస్తారని నిలదీశారు. వెంటనే ఈ తప్పుడు మ్యాప్‌ను సవరించాలని డిమాండ్ చేశారు. ఈ పొరపాటును గుర్తించిన ఇజ్రాయెల్ సైన్యం ఆ మ్యాప్‌ను పోస్ట్ చేసినందుకు క్షమాపణలు చెప్పింది.'ఇరాన్ ప్రపంచానికి ముప్పుగా మారింది. ఇజ్రాయెల్ లక్ష్యం ఇంకా ముగియలేదు. ఇది ఆరంభం మాత్రమే. ఇరాన్ విషయంలో స్పందించడం తప్ప మాకు మరో మార్గం లేదు' అని ఈ పోస్ట్‌లో ఇజ్రాయెల్ సైన్యం రాసుకొచ్చింది. ఇరాన్ మిస్సైళ్ల రేంజ్ సమాచారంతో ఒక షార్ట్ వీడియోను కూడా పోస్ట్ చేసింది. అందులోనూ తప్పుడు ఇండియా మ్యాప్‌ను ప్రదర్శించారు. తాను ఈ పొరపాటును గుర్తించిన వెంటనే సంబంధిత విభాగానికి సమాచారాన్ని అందించానని ఆ తప్పుడు మ్యాప్‌ను తొలగించడమో, సవరించడమో చేయాలని కోరానని భారత్‌లోని ఇజ్రాయెల్ రాయబారి ర్యూవెన్ అజార్ తెలిపారు.

**ఇరుదేశాలతో చర్చించే సఖ్యత భారత్‌కు ఉంది : ఇజ్రాయెల్ రాయబారి**

ఇజ్రాయెల్ - ఇరాన్ ఉద్రిక్తతలను తగ్గించే దిశగా మధ్యవర్తిత్వం వహించే ప్రభావశీలత భారత్‌కు ఉందని భారత్‌లోని ఇజ్రాయెల్ రాయబారి రూవెన్ అజార్ అన్నారు. 'ఇరుదేశాలతోనూ చర్చలు జరిపే సఖ్యత భారత్‌కు ఉందన్నారు. భారత్ మాకు మిత్రదేశం. దాని మధ్యవర్తిత్వంతో అత్యంత నిబద్ధతతో చర్చలు జరిపేందుకు ఇజ్రాయెల్ సంతోషంగా అంగీకారం తెలుపుతుంది. భారత్ ఆందోళనలను ఇజ్రాయెల్ నిశిత పరిశీలనలోకి తీసుకుంటుంది. భారత్ ధర్మబద్ధంగా వ్యవహరిస్తుందనే విశ్వాసం మాకు ఉంది' అని ఓ వార్తాసంస్థకు ఇచ్చిన ఇంటర్వ్యూలో రూవెన్ అజార్ ఈ వ్యాఖ్యలు చేశారు.ఇజ్రాయెల్ అస్తిత్వానికి ముప్పు తెచ్చేలా అణుబాంబు తయారీకి ఇరాన్ యత్నిస్తోందని రూవెన్ అజార్ అన్నారు. ఇదే విషయాన్ని చాలాసార్లు ఇరాన్ సుప్రీం లీడర్ ఆయతుల్లా ఖమేనీ చెప్పామని తెలిపారు. అందుకే ఇరాన్‌లోని న్యూక్లియర్ తయారీ కేంద్రాలపై దాడులు చేసినట్లు చెప్పారు. రాబోయే మూడేళ్లలో 10వేల బాలిస్టిక్ మిస్సైళ్లను, రాబోయే ఆరేళ్లలో 20వేల మిస్సైళ్లను తయారు చేయాలని ఇరాన్ ప్లాన్ చేస్తోందని అన్నారు. అవి తమ ఉనికికే ముప్పని పేర్కొన్నారు.

**ఎయిర్‌పోర్టుకు బయలుదేరే ముందు అవి చూసుకోండి : ఇండిగో అడ్వైజరీ**

ఇరాన్ - ఇజ్రాయెల్ మధ్య ప్రస్తుతం యుద్ధ వాతావరణం నెలకొంది. ఈనేపథ్యంలో ఇరాన్, ఇరాక్, వాటి ఇరుగుపొరుగు దేశాల్లో గగనతలం సమస్యాత్మకంగా మారింది. ఈనేపథ్యంలో శనివారం రోజు విమాన ప్రయాణికులకు ఇండిగో అడ్వైజరీని జారీ చేసింది. ఇరాన్, ఇరాక్, వాటి సమీపంలోని దేశాల మీదుగా రాకపోకలు సాగించే విమాన సర్వీసుల వేళలు, మార్గాల్లో మార్పులు చేర్పులు జరగొచ్చని తెలిపింది. ఆయా రూట్లలో నడిచే విమాన సర్వీసుల రాకపోకల సమయాలు పెరగొచ్చని, జాప్యం జరగొచ్చని వెల్లడించింది. ఈ అంశాలను పరిగణనలోకి తీసుకోవాలని ప్రయాణికులను కోరింది. ఎయిర్‌పోర్టుకు బయలుదేరే ముందు ఇండిగో అధికారిక వెబ్‌సైట్, మొబైల్ యాప్‌లలో విమాన సర్వీసుల షెడ్యూల్‌ను చెక్ చేసుకోవాలని ఇండిగో సూచించింది.

# 'తల్లికి వందనం'... ఒకే ఇంట్లో 12 మంది పిల్లలకు రూ.1.56 లక్షలు

మొదటిపేజీ తరువాయి



ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం అమలు చేస్తున్న 'తల్లికి వందనం' పథకం ద్వారా రాష్ట్రవ్యాప్తంగా అర్హులైన తల్లుల బ్యాంకు ఖాతాల్లోకి నగదు జమ అవుతోంది. ఈ పథకం కింద, చదువుకునే ప్రతి విద్యార్థికి రూ.13,000 చొప్పున ఆర్థిక సహాయం అందుతుండటంతో అనేక కుటుంబాలు, ముఖ్యంగా ఎక్కువ మంది పిల్లలున్నవారు గణనీయంగా లబ్ధి పొందుతున్నారు.ఈ పథకం ద్వారా లబ్ధి పొందుతున్న కుటుంబాల ఆనందం గురించి తెలుగుదేశం పార్టీ (టీడీపీ) 'ఎక్స్' సామాజిక మాధ్యమ వేదికగా ఒక ఆసక్తికరమైన విషయాన్ని పంచుకుంది. అన్నమయ్య జిల్లా కలకడ మండలంలోని ఒక ఉమ్మడి కుటుంబంలో ముగ్గురు తల్లులకు, వారి 12 మంది పిల్లల చదువుల నిమిత్తం 'తల్లికి వందనం' కింద ఏకంగా రూ.1.56 లక్షలు జమ అయ్యాయి. ఇందుకు సంబంధించిన ఒక వీడియోను టీడీపీ సోషల్ మీడియాలో పోస్టు చేసింది. ఒకేసారి ఇంత పెద్ద మొత్తంలో డబ్బులు తమ ఖాతాల్లో జమ కావడంతో ఆ కుటుంబ సభ్యులు, ముఖ్యంగా ఆ తల్లులు అపరిమితమైన సంతోషం వ్యక్తం చేశారు. కూటమి ప్రభుత్వానికి, ముఖ్యమంత్రి చంద్రబాబుకు ఆ తల్లులు కృతజ్ఞతలు తెలియజేశారు.ఇదే తరహాలో, కర్నూలు జిల్లా దేవనకొండకు చెందిన చాంద్‌బాషా, షకినాబి దంపతుల కుటుంబం కూడా ఈ పథకం ద్వారా ప్రయోజనం పొందింది. వారికి ఆరుగురు కుమార్తెలు ఉండగా, వారందరూ ప్రభుత్వ పాఠశాలల్లోనే విద్యనభ్యసిస్తున్నారు. 'తల్లికి వందనం' పథకానికి వీరంతా అర్హత సాధించడంతో, వారి తల్లి షకినాబి ఖాతాలో ఇప్పటివరకు రూ.78,000 జమ అయ్యాయని విద్యార్థుల తండ్రి చాంద్‌బాషా సంతోషం వ్యక్తం చేశారు.ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల్లో ఒకటవ తరగతి నుంచి ఇంటర్మీడియట్ వరకు చదువుతున్న విద్యార్థుల తల్లులకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం 'తల్లికి వందనం' పథకాన్ని వర్తింపజేస్తోంది. ఈ పథకం కింద అర్హులైన ప్రతి విద్యార్థికి రూ.13,000 చొప్పున ఆర్థిక సహాయం అందిస్తున్నారు

# జల నారాయణ స్వామికి మంగళ హారతులు





**భువనగిరి ప్రతినిధి తెలంగాణ న్యూస్ జూన్ 14 :** యాదాద్రి తిరుమల దివ్య క్షేత్రంలో జల నారాయణ స్వామికి మంగళ హారతులు అర్పించారు. శనివారం సందర్భంగా తిరువీధి ఉత్సవ సేవ అనంతరం వేంకటేశ్వర స్వామి దేదీప్యమానంగా వెలుగొందుతున్న, సహస్ర దీప కాంతుల ఊయల లో ఆసీనులై భక్తులకు దర్శనమిచ్చారు. అర్చక స్వాములు అర్చనలు కర్పూర మంగళహారతులు సమర్పించారు .భక్త జనులు నయనా నందకరం గా స్వామి వారిని దర్శించుకున్నారు.

# రెడ్ క్రాస్ సేవలు ప్రశంసనీయం
# రాష్ట్ర గవర్నర్ విష్ణుదేవ్ వర్మ



**భువనగిరి ప్రతినిధి ,తెలంగాణ సేన న్యూస్, జూన్ 14 :** ప్రపంచ రక్త దాన దినోత్సవం సందర్భంగా శనివారం రాజభవన్ లో తెలంగాణ రాష్ట్ర గవర్నర్ .జిష్ణుదేవ్ వర్మ సమక్షంలో రక్తదాన దినోత్సవం వేడుకలు బ్రహ్మాండంగా జరిగాయి, ముఖ్య అతిథిగా పాల్గొన్న గవర్నర్ మాట్లాడుతూ రక్తదాన ఆవశ్యకత ను గురించి తెలియచేస్తూ రెడ్ క్రాస్ నిర్వహిస్తున్న బ్లడ్ బ్యాంక్ ల గురించి, అలాగే తలసేమియా వ్యాధిగ్రస్తులకు వారు అందిస్తున్న సేవల గురించి కొనియాడారు. రాష్ట్రం లో ప్రతి జిల్లాలో ఒక బ్లడ్ బ్యాంక్ ఏర్పాటు చేయాలని అందుకు వారి సహకారం ఉంటుందని ఆయన అన్నారు, ఈ సందర్భంగా రక్తదానం చేసే వారిని ప్రోత్సహిస్తున్న అలాగే శిబిరాలను ఏర్పాటు చేస్తున్న సద్ది వెంకటరెడ్డి ప్రతి సంవత్సరం వారి కుటుంబ సభ్యులతో పాటు వివేరా హొటల్ మేనేజర్, స్టాఫ్, కార్మికులతో క్రమం తప్పక రక్తదానం చేస్తున్న వివేర హొటల్ అధినేత సద్ది వెంకటరెడ్డి ని జ్ఞాపిక తో సత్కరించారు, ఈ కార్యక్రమం లో రెడ్ క్రాస్ రాష్ట్ర చైర్మన్ .దానం కిషోర్ ,ప్రధాన కార్యదర్శి శ్రీరాములు, . భవాని శంకర్ , .ఓ.ఎస్. రెడ్డి, , నాగర్ కర్నూల్ ఎమ్మెల్యే .రాజేష్ రెడ్డి జిల్లా రెడ్ క్రాస్ చైర్మన్ . లక్ష్మీ నరసింహ రెడ్డి , ఎం సి మెంబర్ . మహేందర్ రెడ్డి , వైస్ చైర్మన్ . డి. బాలాజీ అన్ని జిల్లాల ప్రతినిధులు పాల్గొన్నారు.

# రాష్ట్ర ప్రధమ మహాసభలను జయప్రదం చేయండి

**మహబుబాబాద్ జిల్లా తెలంగాణ సేన జూన్ :** ట్రేడ్ యూనియన్ సెంటర్ ఆఫ్ ఇండియా (టి యు సి ఐ)జూన్ 21, 22 తేదీలలో నిజామాబాద్ జిల్లా కేంద్రంలో జరుగు మహాసభలను జయప్రదం చేయాలని ఆ సంఘం మహబూబాబాద్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శిలు కొత్తపల్లి రవి, బిళ్ళకంటి సూర్యం లు అన్నారు. జిల్లా కేంద్రం మహబూబాబాద్ లో టియుసిఐ రాష్ట్ర ప్రధమ మహాసభ ల పోస్టర్స్ నేడు విడుదల చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా లక్ష మంది వివిధ రంగాల కార్మికులకు ప్రాతినిధ్యం వహిస్తున్న టి యు సి ఐ తన మహాసభలు నిజామాబాదులో రాష్ట్ర మహాసభలు జరుపుకుంటుందని అన్నారు. కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాల వల్ల నూతన లేబర్ కోడ్స్ అమలులోకి వచ్చాయని ఫలితంగా కోట్లాదిమంది కార్మికులకు సర్వహక్కులు కోల్పోయి కట్టు బానిసలుగా మారే ప్రమాదం ఉందని అన్నారు. పెరుగుతున్న నిత్యవసర సరుకుల ధరల ప్రభావంతో చాలీచాలని జీతాలతో జీవిస్తున్న అసంఘటిత కార్మికులు వారి కుటుంబాలను పోషించుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కనీస వేతనం 26,000 ఇవ్వాలని కేంద్ర ప్రభుత్వానికి ఎన్ని విజ్ఞప్తులు వచ్చినా నిమ్మకు నీరెత్తినట్టు వ్యవహరించడం సరికాదని అన్నారు. రాష్ట్రంలో రేవంత్ రెడ్డి ప్రభుత్వం 73 కనీస వేతనాలు జీవులను విడుదల చేయకుండా యజమానులకు అనుకూలంగా ఉంటున్నారని ఆరోపించారు. పెరిగిన ధరలకు అనుగుణంగా సవరించి గెజిట్ విడుదల చేయాలని డిమాండ్ చేశారు. జూన్ 21,22 తేదీల్లో జరిగే టియుసిఐ రాష్ట్ర మహాసభలకు 30 జిల్లాల ప్రతినిధులు హాజరు కానున్నారని రవి, సూర్యం లు తెలిపారు. ఇంకా ఈ సమావేశంలో లిటియుసిఐ మహబూబాబాద్ జిల్లా ఉపాధ్యక్షులు అరవపల్లి వెంకన్న, జిల్లా సహాయ కార్యదర్శి కమ్మగాని సంపత్, తో పాటుగా కిరణ్, బ్రమ్మచారి, మల్లేషం, సిరి, నగేష్, హరి, మహేష్, అంజి, పవన్ తదితరులు పాల్గొన్నారు.

# ట్విట్టర్ టిల్లు. ఇంగ్లీష్ ఫుల్లు... సబ్జెక్టు నిల్లు....
## కేటీఆర్ వ్యవహారం తీరు పై అసహనం వ్యక్తం
## ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి



**భవనగిరి ప్రతినిధి, తెలంగాణ సేన న్యూస్, జూన్ 14 :** ట్విట్టర్ టిల్లు ,ఇంగ్లీష్ ఫుల్లు, సబ్జెక్టు నిల్లు అంటూ ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి ఘాటుగా ఎద్దేవా చేశారు. కేటీఆర్ అమెరికా వెళ్లొచ్చిన నెల రోజుల దాకా బ్రిటిష్ వాళ్లు అవహిస్తారు అని ఇంగ్లీష్ లోనే ఊగిపోతుంటాడని అన్నారు. కేటీఆర్ అమెరికా వెళ్లినప్పుడు నటుడు మహేష్ బాబులా ఉన్నావని ఎవరో అన్నారట , ఒక్కడు సినిమాలో మహేష్ బాబు కబడ్డీ ఆడినట్టు కేటీఆర్ ఆడుతున్నాడు అని హాస్యం వ్యక్తపరిచారు. వైట్ చాలెంజ్ కి రమ్మంటే కేటీఆర్ ఎందుకు పారిపోయాడు వ్యవస్థలపై నమ్మకం లేదు ధ్వజమెత్తారు. ఆయన మాటలతో అవివేకం స్పష్టం అవుతుందని దెయ్యాలు ఉన్నాయని చెప్పిన సిస్టర్ కి సెంటిమెంట్ గుర్తొచ్చింది అని గుర్తు చేశారు. కల్వకుంట్ల ఫ్యామిలీ డ్రామా ఎన్ని ఎపిసోడ్స్ అయినా నడుస్తుంది నేడు మా వర్కింగ్ ప్రెసిడెంట్ అని కవిత అన్నది అంటేనే ఆమె బీఆర్ఎస్ పార్టీ అని ఒప్పుకున్నట్టే కదా! కవిత డ్రామా కి తెర పడ్డట్టేనా అని ప్రశ్నించారు. రాజకీయ కక్ష సాధింపు చేయాల్సిన అవసరం కాంగ్రెస్ కి లేదు అని కాళేశ్వరం ప్రాజెక్టు కేసీఆర్ అద్భుతంగా కడితే ఘోష్ కమిషన్ వేయాల్సిన అవసరం రాకపోయేది కాళేశ్వరం కూలింది కాబట్టే కమిషన్ వేశాం అని వివరించారు. కమీషన్ లకు కక్కుర్తి పడ్డారు, కాబట్టే బీఆర్ఎస్ నేతలు కమిషన్ ముందుకు రావాల్సి వస్తోంది అని తేట తెల్లం చేశారు.

# ప్రజలు ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించాలి
## ఎమ్మెల్యే ముఠా గోపాల్



**భోలక్ పూర్, జూన్ 14 తెలంగాణసేన :** ప్రజలు ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించాలని, దురలవాట్లకు దూరంగా ఉండాలని ముషీరాబాద్ ఎమ్మెల్యే ముఠా గోపాల్ అన్నారు. శనివారం భోలక్ పూర్ లోని గంగపుత్ర సంఘం కమ్యూనిటీ హాలులో ఉచిత వైద్య శిబిరానికి విశేష స్పందన లభించింది. జనహిత సేవా ట్రస్ట్, కిమ్స్ ఫౌండేషన్, రెయిన్ బో హోమ్స్ కమ్యూనిటీ కేర్, సొసైటీ ఫర్ రూరల్ డెవలప్ మెంట్ సంస్థల సంయుక్త ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన శిబిరంలో కిమ్స్ హాస్పిటల్ నుండి జనరల్ ఫిజీషియన్, పీడియాట్రిక్స్, ఆర్థోపెడిక్, డెంటల్, నేత్ర వైద్యులు 300 మందికి ఉచితంగా బీపీ, షుగర్ పరీక్షించి, ఆరోగ్య సలహాలను, మందులు కూడా అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేద ప్రజలు నివసించే ప్రాంతంలో ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేసిన ఎస్ ఆర్ డి, జనహిత సంస్థలను ఆయన అభినందించారు. శిబిరానికి హాజరైన వారిలో కంటి సమస్యలు ఉన్నవారికి డాక్టర్ స్వామి నేత్ర పరీక్ష నిర్వహించారు. డాక్టర్ శివ కుమార్ లాల్ దంత పరీక్షలు, ప్రముఖ ఫిజియోథెరపిస్ట్ ఎం.శ్రీనివాస్ మోకాలు నొప్పులు, నడుము నొప్పులు ఉన్నవారికి ఎక్సర్ సైజులను చూపించారు. భారత్ వికాస్ పరిషత్ ఆధ్వర్యంలో ప్రతి ఒక్కరికి రక్తంలో హిమోగ్లోబిన్ శాతం పరీక్షించి, రక్తహీనత ఉన్నవారికి ఐరన్ టాబ్లెట్లను అందజేశారు. ఈ శిబిరంలో బి ఆర్ ఎస్ డివిజన్ అధ్యక్షుడు వై. శ్రీనివాస్, గంగపుత్ర సంఘం అధ్యక్షుడు వెంకటేష్, ఎస్ ఆర్ డి డైరెక్టర్ శ్రీనివాస్ రెడ్డి, జనహిత సేవా ట్రస్ట్ మేనేజింగ్ ట్రస్టీ నరసింహమూర్తి, వెంకట నారాయణ, నందకుమార్, ఎస్.ఆర్.డి. సిబ్బంది ఇందిరా భారతి, శివరాణి, వెంకటేశ్వరి, సిపిసి సభ్యులు చాంద్, షకీల్, హాజీ, గంగపుత్ర సంఘం నాయకులు శంకర్, గోపాల్, గంగ, స్వరూప, పద్మ, భారత్ వికాస్ పరిషత్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శివరామకృష్ణ, క్యాంప్ కో ఆర్డినేటర్ నర్సింగ్ రావు, విక్రమ్ పాల్గొన్నారు.

# ఆర్థిక ఇబ్బందులు.. మద్యానికి బానిసై గంధమల్ల రవి బలవన్మరణం

**ఇటీవలే ప్రైవేటు బ్యాంకు నుండి అందిన లీగల్ నోటీసులు**

**మృతుడి సతీమణి నవిత పోలీసు స్టేషన్ లో ఫిర్యాదు**

**తమకు ఉపాధి కల్పించిన దేవుడు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య అంటూ స్పష్టం చేసిన కుటుంబ సభ్యులు**

**వ్యక్తిగత కారణాలను రాజకీయాలకు ముడి పెట్టవద్దని వేడుకోలు**

**బాధిత కుటుంబాన్ని పరామర్శించి ధైర్యం చెప్పిన విప్ బీర్ల అయిలయ్య**

**యాదగిరిగుట్ట, తెలంగాణ సేన :** కొంత కాలంగా వెంటాడుతున్న ఆర్థిక సమస్యలతో మానసికంగా కుంగిపోయి.. క్రమంగా మద్యానికి బానిసై.. డిప్రెషన్ కు లోనై తన భర్త గంధమల్ల రవి ఉరేసుకొని బలవన్మరణం చెందాడని మృతుడి భార్య గంధమల్ల నవిత, కుటుంబ సభ్యులు తెలిపారు. ఇందులో ఎలాంటి రాజకీయ ప్రమేయం లేదని, ఈ విషయంలో తమకు ఎలాంటి అనుమానం కూడా లేదని వారు స్పష్టం చేశారు. ఈ మేరకు స్థానిక యాదగిరిగుట్ట పోలీసు స్టేషన్ లో భార్య నవిత కుటుంబ సభ్యులతో కలిసి లిఖిత పూర్వకంగా ఫిర్యాదు చేశారు. ప్రభుత్వ విప్, %మీూా% బీర్ల అయిలయ్య గృహంలో ( యాదగిరిగుట్ట ) వంట పనులు చూసుకునే గంధమల్ల రవి ఆత్మహత్యకు చేసుకున్న విషయం తెలిసిందే. ఫిర్యాదులో ఆమె పేర్కొన్న అంశాలు ఈ విధంగా ఉన్నాయి. సైదాపురం గ్రామానికి చెందిన గంధమల్ల రవికి తనకు (నవిత) 2007లో పెద్దల సమక్షంలో వివాహం జరిగింది. మా దాంపత్యానికి ప్రతీకగా ఇద్దరు కుమార్తెలు జన్మించారు. కుటుంబ జీవనం కోసం రవి పలు రకాల ( దినసరి కూలీ ) పనులు చేస్తుండేవాడు. కానీ ఆర్థికంగా ఎదగలేకపోయాము. పైగా అప్పులయ్యాయి. వాటిని తీర్చే క్రమంలో సొంత ఇంటిని తనఖా (మాడిగేజ్) పెట్టి గత మూడు సంవత్సరాల క్రితం రూ. 6 లక్షల నగదును ప్రైవేట్ బ్యాంక్ లో లోన్ తీసుకున్నాము. ఆ లోన్ కు సంబంధించి కనీసం (%జువీ×%) వడ్డీ కట్టలేని పరిస్థితి ఏర్పడింది. దీంతో రవి గత పక్షం రోజులుగా ( 15 రోజులుగా ) తీవ్ర మానసిక వేదనకు గురవుతున్నాడు. ధైర్యం చెప్పే ప్రయత్నం చేసినా మార్పు కనిపించలేదు. క్రమంగా మద్యానికి బానిస అయ్యాడు. ఈ తరుణంలోనే తీవ్ర స్థాయిలో డిప్రెషన్ లోనై ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడు. గమనించిన మేము అక్కడి వారికీ సమాచారం అందించి, మా సమక్షంలోనే హుటాహుటినా ఆసుపత్రికి తరలించాము.

**ఇటీవలే బ్యాంక్ నుండి లీగల్ నోటీసులు**

గంధమల్ల రవి.. తన ఇంటిని తనఖా ( కుదువ ) పెట్టి ప్రైవేట్ బ్యాంక్ నుండి తీసుకున్న నగదుకు సంబంధించి నెలవారీగా సరిగ్గా నగదు చెల్లింపులు జరపకపోవడంతో చెక్కులు బౌన్స్ అవుతున్నాయి. గత మూడు నెలలుగా లోన్ నగదును చెల్లించకపోవడంతో.. ఇదే విషయమై సంబంధిత బ్యాంకు యాజమాన్యం అగ్రిమెంట్ ప్రకారం నగదు చెల్లింపులు జరపాలని విజ్ఞప్తి చేస్తూ.. న్యాయవాది ద్వారా లీగల్ నోటీసులు సైతం జారీ చేసింది.

**ఉపాధి కల్పించిన దేవుడు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య**

స్వంత గ్రామస్తులుగా భావించి మానవీయ కోణంలో తమకు ఉపాధి ( తన నివాసంలో ఇంటి పనులు చూసుకునేందుకు ) కల్పించిన దేవుడు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య అని మృతుడి కుటుంబ సభ్యులు తెలిపారు. వ్యక్తిగత, కుటుంబ కారణాలకు రాజకీయాలకు ముడి పెట్టడం సరికాదన్నారు. ఇబ్బందికర పరిస్థితుల్లో తమకు అండగా నిలిచిన దేవుడు బీర్ల అయిలయ్య అని చెప్పుకొచ్చారు.

**బాధిత కుటుంబానికి అయిలయ్య పరామర్శ**

గంధమల్ల రవి మృతి వార్త తెలుసుకొని విప్ బీర్ల అయిలయ్య దిగ్భ్రాంతికి గురయ్యారు. భౌతికకాయాన్ని భువనగిరి ఏరియా ఆసుపత్రిలో సందర్శించి, విచారం వ్యక్తం చేశారు. ఒకింత భావోద్వేగానికి లోనయ్యారు. మృతికి గల కారణాల పై ఆరా తీశారు. దుఃఖసాగరంలో మునిగిన కుటుంబ సభ్యులను పరామర్శించి ఓదార్చారు. అధైర్య పడవద్దని, అండగా ఉంటానని హామీ ఇచ్చారు.

**మానవత్వం మరిచి నీచ రాజకీయాలు**

వ్యక్తిగత ( ఆర్థిక సమస్యలు ) కారణాలతో మృతి చెందిన గంధమల్ల రవి అంశానికి రాజకీయ రంగులు అద్ది, ప్రతిపక్ష పార్టీలు మానవీయతకు సమాధి కట్టడం విచారకరం. మృతుడి సొంత కుటుంబ సభ్యులు అప్పుల బాధతో బలవన్మరణం చెందాడని చెబుతున్నా.. వాటిని పట్టించుకోకుండా ప్రతిపక్షాలు అసత్య ప్రచారాలు చేస్తూ.. శవాల పైన పేలాలు ఏరుకునే నీచ సంస్కృతికి తెర తీయడం అత్యంత విషాదకరం. అసత్య ప్రచారాన్ని ఖండిస్తూ ఇప్పటికే కాంగ్రెస్ నేతలు పోలీసు ఉన్నతాధికారులకు లిఖిత పూర్వకంగా ఫిర్యాదు చేశారు. తప్పుడు ప్రచారం చేస్తున్న వారి పై చట్టపరంగా చర్యలు తీసుకోవాలని వారు విజ్ఞప్తి చేశారు.

# తెలంగాణ రాజకీయాల్లో కులాల కుమ్ములాట...భవిష్యత్తుపై ఆందోళన..!!

**వెంకగారి భూమయ్య సీనియర్ జర్నలిస్ట్ విశ్లేషణ ,9848559863**






**నిర్మల్/జూన్ 14/తెలంగాణ సేన న్యూస్:** కులము లేనిదే బలము లేదురా..! ఏ పార్టీ అయినా కుల సమీకరణతో పదవులు కేటాయిస్తూ, దేశ అభివృద్ధికి, రాష్ట్ర అభివృద్ధికి అడ్డుకునే ప్రయత్నం జరుగుతుంది. పదవుల మోజులో పడి కుల అభివృద్ధిని అడ్డుకునే ప్రయత్నం జరుగుతుందని, అగ్రకులాలు అధిపత్యం పెరిగి, కుల పిచ్చిని పెంచిపోస్తున్న సందర్భం మరింత పెరిగిందని చెప్పాలి. కుల బలం కాదు ఇక్కడ ఆర్థిక బలం పెరగాలి. అన్ని వర్గాలకు రాజకీయ పదవులు అందేలా ప్రయత్నం చేయాలి తప్ప కుల సమీకరణలతో పోతే.. రేపటి భవిష్యత్తు ఏంటి..? అటకడుగు అట్టడుగు వర్గాలకు, కులాలకు అందని ద్రాక్షగా మిగలదా..? ఇప్పుడు జరుగుతున్న రాజకీయ సమీకరణాలు ఇలా..రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాల్లో మంత్రి పదవుల కేటాయింపులు, పార్టీ శాఖల నియామకాలు కులాల ఆధారంగా జరుగుతున్నాయనే విమర్శలు తెలంగాణ రాజకీయాల్లో తీవ్ర చర్చనీయాంశంగా మారాయి. భవిష్యత్తులో రాజకీయ పార్టీలు ప్రతి కులానికి ఒక పదవిని కేటాయించి రాజకీయం చేసే పరిస్థితి వస్తుందా అనే ఆందోళన రాజకీయ విశ్లేషకుల్లో వ్యక్తమవుతోంది. తెలంగాణ రాజకీయాలు ఏ దిశగా పయనిస్తున్నాయో, కుల సంఘాల పెరుగుదల రాజకీయాలను ఎటువైపు తీసుకువెళుతుందో అనే విషయాలపై విస్తృతమైన చర్చ జరుగుతోంది.

**కులాల ప్రాతిపదికన పదవుల కేటాయింపులు:**

ఒక ఆందోళనకరమైన ధోరణి ప్రస్తుతం అధికారంలో ఉన్న పార్టీలు, ప్రతిపక్ష పార్టీలు సైతం కుల సమీకరణాలను పరిగణనలోకి తీసుకుని పదవులను పంచుతున్నాయనేది బహిరంగ రహస్యం. మంత్రివర్గ విస్తరణలు, పార్టీ కమిటీల నియామకాలు, చివరకు నామినేటెడ్ పదవులు కూడా కులాల బలాబలాల ఆధారంగానే జరుగుతున్నాయనే ఆరోపణలు ఉన్నాయి. ఇది ప్రజాస్వామ్య స్ఫూర్తికి విరుద్ధమని, సమర్థత, అనుభవం కాకుండా కులం ప్రధానం కావడం ఆందోళన కలిగించే అంశమని రాజకీయ పరిశీలకులు అభిప్రాయపడుతున్నారు.

**భవిష్యత్తులో "కులానికి ఒక పదవి" అనే పరిస్థితి?**

ఈ ధోరణి ఇలాగే కొనసాగితే, భవిష్యత్తులో ప్రతి రాజకీయ పార్టీ, ఒక కులానికి ఒక పదవిని కేటాయించి, దాని ద్వారా ఆ కులం ఓట్లను రాబట్టుకోవడానికి ప్రయత్నించే పరిస్థితి రావచ్చని విశ్లేషకులు హెచ్చరిస్తున్నారు. ఇది నిజమైన ప్రజా సమస్యలను పక్కకు నెట్టి, కేవలం కుల ఆధారిత రాజకీయాలకు దారి తీస్తుందని వారు ఆందోళన చెందుతున్నారు. కులాల మధ్య అంతరాలు పెరిగి, సమాజంలో మరింత విభజన ఏర్పడే అవకాశం ఉందని వారు అభిప్రాయపడుతున్నారు.

**తెలంగాణ రాజకీయాలు ఎటువైపు?**

కుల సంఘాల పెత్తనం

తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావం తర్వాత కుల సంఘాల ప్రభావం గణనీయంగా పెరిగింది. అనేక కుల సంఘాలు ఏర్పడి, తమ కుల ప్రయోజనాల కోసం రాజకీయ పార్టీలపై ఒత్తిడి తీసుకొస్తున్నాయి. ఈ కుల సంఘాలు కొన్నిసార్లు రాజకీయ పార్టీలకు అతీతంగా నిర్ణయాలు తీసుకుని, తమ కులానికి చెందిన అభ్యర్థులను ప్రోత్సహించడం, లేదా తమకు అనుకూలమైన పార్టీలకు మద్దతు ఇవ్వడం వంటివి చేస్తున్నాయి. ఇది రాజకీయాల్లో కుల పెత్తనానికి దారి తీస్తుందని, నిజమైన ప్రజా ప్రాతినిధ్యాన్ని దెబ్బతీస్తుందని విశ్లేషకులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. "కుల సంఘాలు పెరిగి పోవడం, అవి రాజకీయాల్లో చురుకుగా పాల్గొనడం ఆరోగ్యకరమైన ధోరణి కాదు. ఇది కేవలం కులాల ఆధారంగానే ఓట్లు వేయాలనే భావనను ప్రజల్లోకి తీసుకువెళుతుంది. పాలనలో నాణ్యత తగ్గి, కులాల మధ్య వైషమ్యాలు పెరుగుతాయి" అని ప్రముఖ రాజకీయ విశ్లేషకుడు శ్రీనివాస్ రెడ్డి అభిప్రాయపడ్డారు.

**రాజకీయ విశ్లేషకుల ఆందోళన**

తెలంగాణ రాజకీయాల్లో కులాల పాత్ర పెరుగుతుండటం పట్ల రాజకీయ విశ్లేషకులు తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఇది రాష్ట్ర భవిష్యత్తుకు మంచిది కాదని, అభివృద్ధిని పక్కన పెట్టి కుల రాజకీయాలకు పెద్దపీట వేసే ప్రమాదం ఉందని హెచ్చరిస్తున్నారు. ప్రజా సమస్యలు, అభివృద్ధి ఎజెండా వెనక్కి వెళ్లిపోయి, కేవలం కుల సమీకరణాలు, కుల ఓటు బ్యాంకుల మీదే రాజకీయాలు నడిచే పరిస్థితి వస్తుందని వారు ఆందోళన చెందుతున్నారు. ఈ పరిస్థితికి రాజకీయ పార్టీలు, ప్రజలు కూడా బాధ్యత వహించాలని, కులాలను పక్కన పెట్టి నిజమైన అభివృద్ధికి, ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యత ఇవ్వాలని విశ్లేషకులు పిలుపునిస్తున్నారు. లేదంటే, భవిష్యత్తులో తెలంగాణ రాజకీయాలు మరింత కులాల కుమ్ములాటలో కూరుకుపోయి, ప్రజాస్వామ్య స్ఫూర్తిని దెబ్బతీసే ప్రమాదం ఉందని వారు హెచ్చరిస్తున్నారు.

# నక్సలైట్‌లే దేశ సంపదను రక్షించి భావి తరాలకు బాధ్యతమైన మార్గదర్శకులు

**ఆపరేషన్ కగార్ పేరుతో అన్నల ను ఆదివాసీలను చంపడం బిజెపి మోడీ ప్రభుత్వం తీరు**

**దేశ సంపదలనుబడా కార్పొరేట్ సంస్థల లైసెన్స్ ఇవ్వడంలో భాగస్వామి**

**దేశ ప్రజల ఆస్తులైన అటవీ కనిజ సంపాదన కార్పొరేట్ సామ్రాజ్యవాదులకు దోచి పెట్టడం కోసమే**

**అణగారిన వర్గాల జీవితాలకు వెలుగులను నింపేందు కె విప్లవం**

**కామ్రేడ్ ఏనుగుల మోహన్ నేటికీ ప్రజల హృదయాలలో చిరంజీవి**

**నూతన ప్రజాస్వామిక విప్లవమే ప్రజలకు ప్రత్యామ్నాయ సమాజం**

**కామ్రేడ్ మోహన్ వర్ధంతి సభ లో సీపీఐ (ఎం.ఎల్) న్యూడెమోక్రసీ, ఏ ఐ కె ఎం ఎస్ శ్రద్ధాంజలి**

**భువనగిరి ప్రతినిధి ,తెలంగాణ సేన న్యూస్ ,జూన్ 14 :** అణగారిన వర్గాల జీవితాలలో వెలుగులు నింపేందు కే విప్లవ పోరాటాలు ఉద్భవించాయ ని ఏఐకేఎంఎస్ రాష్ట్ర అధ్యక్షుడు మామిడాల బిక్షపతి, సిపిఐ (ఎంఎల్) న్యూ డెమోక్రసీ జిల్లా కార్యదర్శి ఆర్ జనార్ధన్ వెల్లడించారు. గురువారం ఏఐకేఎంఎస్ ఉమ్మడి నల్లగొండ జిల్లా మాజీ అధ్యక్షులు కామ్రేడ్ ఏనుగుల మోహన్ 10 వ వర్ధంతి కమటంగూడెం లో ఘనంగా విప్లవ జోహార్లు అర్పించారు. శనివారం ఆయన చిత్రపటానికి, జీవిత భాగస్వామి ఏనుగుల నరసమ్మ ,కుమారుడు, కూతురు ఏనుగుల ఉదయ్ కుమార్ పార్టీ జిల్లా నాయకులు పూలమాలు రెండు నిమిషాలు మౌనం పాటించే నివాళులర్పించారు. పీడిత ప్రజల హృదయాలలో నేటికీ చిరంజీవిగా నిలిచిన కామ్రేడ్ ఏనుగుల మోహనన్న ప్రజా ఉద్యమాలలో, గుండెల్లో నేటికీ సజీవంగా చిరంజీవిగా నే నిలిచాడని,కామ్రేడ్ మోహనన్న ఎంచుకున్న, నమ్మిన నూతన ప్రజాస్వామిక విప్లవం ను పరిపూర్తి చేయకుండా ప్రజలకు విముక్తి లేదని అనే సిద్ధాంతానికి , ప్రజా జీవనానికి అనుగుణమైన ప్రత్యామ్నాయ సమాజాన్ని నిర్మించడం అసాధ్యమని స్పష్టం చేశారు. కామ్రేడ్ మోహన్ మొదటి నుంచి చివరి వరకు ఆలేరు విప్లవోద్యమం లో ఆపద్బాంధవుడు గా అలుపెరగని పోరు సాగించాడని,కుటుంబం కంటే ప్రజా ప్రయోజనాలే ముఖ్యమని భావించిన సామాజిక ఉద్యమ పోరాట నాయకుడని కొనియాడారు. పోరాట బావుటా ను రెపరెపలాడిస్తూ విప్లవంలో సాగించాడు అని పేర్కొన్నారు. నక్సలైట్లే దేశ సంపదను రక్షించే,భావితరాలకు అందించే బాధ్యతాయుతమైన ప్రజా భవిషత్ మార్గనిర్దేశకులని పిలుపునిచ్చారు. ఆపరేషన్ కగార్ పేరుతో అన్నలను,ఆదివాసీలను చంపడమంటే బీ జే పీ మోడీ ప్రభుత్వం ఈ దేశ సంపదను లూటీ చేసుకొనిపోయేలా బడా కార్పొరేట్ సంస్థలకు లైసెన్సు ఇవ్వడంలో భాగమేనని స్పష్టం చేశారు. ఈ దేశ ప్రజల ఆస్తులైనట్టి అటవీ ఖనిజ సంపదను బడా కార్పొరేట్ల కు,సామ్రాజ్యవాదులకు దోచిపట్టడం కోసం ఈ దేశ పౌరులు ఆదివాసులు, మావోయిస్టులను కాల్చి చంపి బీ జే పీ మోడీ ఈ దేశ ప్రజలకు అన్యాయం చేస్తుందని అన్నారు.

కార్యక్రమంలో సీపీఐ (ఎం.ఎల్) న్యూడెమోక్రసీ డివిజన్ కార్యదర్శి ఇక్కిరి సహదేవ్,పీ ఓ డబ్ల్యూ జిల్లా అధ్యక్షులు ఆర్.సీత,ఏ ఐ కె ఎం ఎస్ జిల్లా గౌరవాధ్యక్షులు మామిడాల సోమయ్య, జిల్లా అధ్యక్షులు కల్లెపు అడివయ్య,జిల్లా ప్రధాన కార్యదర్శి బేజాడి కుమార్,జిల్లా ఉపాధ్యక్షులు చిర బోయిన రాజయ్య,ఐ ఎఫ్ టి యు జిల్లా అధ్యక్షులు పద్మ సుదర్శన్,పీ వై ఎల్ జిల్లా అధ్యక్షులు మారుజోడు సిద్దేశ్వర్, ప్రధాన కార్యదర్శి సాదుల శ్రీకాంత్, జిల్లా నాయకులు బర్మ బాబు, మామిడాల బాలమల్లేష్, గడ్డం మంకయ్య,ఇక్కిరి శ్రీనివాస్, టంగుటూరు మాజీ సర్పంచ్ కట్టా సమరసింహారెడ్డి,పిన్నపు రెడ్డి రాఘవరెడ్డి,వగ్గు మల్లయ్య,ఏనుగుల ఎల్లయ్య,సుంకే సుగుణమ్మ ,గడ్డం లక్ష్మి, ముత్తమ్మ,గడ్డం యాదగిరి, ఎర్ర మల్లేష్, ఉచ్చుంతల మల్లేష్, పంజాల మురళి, శికిలం కుమారస్వామి,ఆర్ ఉదయ్,తలారి వెంకటేష్,వంగాల నరసింహారెడ్డి, చిరబోయిన కొమురయ్య,మేకల వెంకటేష్,ఇంజ శ్రీనివాస్, ఇక్కిరి బీరయ్య,భూశే శ్రీశైలం,ఎర్రంబెల్లి ఐలయ్య, చిట్టే బోయిన నరసింహులు, సుంచు రాములు,వడ్డేపల్లి సాయి తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా వాసవి మాత ఆలయ వార్షికోత్సవ వేడుకలు





**తెలంగాణసేన :** సిద్దిపేట జిల్లా గజ్వేల్ శ్రీ సీతారామ ఉమామహేశ్వర ఆలయంలోని శ్రీ కన్యకా పరమేశ్వరి మాత ఆలయం 37 వార్షికోత్సవ వేడుకలు శనివారం అత్యంత వైభవంగా నిర్వహించారు, ముందుగా సుప్రభాత సేవ అమ్మవారికి పంచామృత అభిషేకాలు గోమాతకు పూజలు అనంతరం అమ్మవారికి 54 లీటర్ల పాలతో అభిషేకం అనంతరం సామూహిక వాసవి పారాయణం కుంకుమార్చన కార్యక్రమాలు అత్యంత భక్తిశ్రద్ధలు నిర్వహించి భక్తులకు తీర్థప్రసాదాలతో పాటు మహా అన్న ప్రసాదం అందజేశారు ఈ కార్యక్రమంలో పాల్గొన్న గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ తాజా మాజీ చైర్మన్ రాజమౌళి, నాచారం దేవస్థానం మాజీ డైరెక్టర్ నంగునూరి సత్యనారాయణ, ఆర్యవైశ్య మహాసభ గజ్వేల్ మండల అధ్యక్షుడు జగ్గయ్యగారి శేఖర్,పట్టణ అధ్యక్షుడు అత్తెల్లి శ్రీనివాస్, కిరాణా అసోసియేషన్ అధ్యక్షుడు సిద్ది బిక్షపతి మాట్లాడుతూ వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి అనుగ్రహంతో అందరూ బాగుండాలని ఆర్యవైశ్యుల కులదైవం శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి మాత ఆలయం గజ్వేల్ పట్టణంలో నిర్మించి 37 వసంతాలు పూర్తి చేసుకున్న సందర్భంగా వాసవి మాత ఆలయ వార్షికోత్సవ వేడుకలు నిర్వహించడానికి సహకరించిన ప్రతి ఒక్కరికి అమ్మ కరుణాకటాక్షాలు ఉంటాయని ఆకాంక్షించారు, ఈ కార్యక్రమంలో ఆలయ పురోహితులు శంకర్ పంతులు,ఆర్యవైశ్య నాయకులు అత్తెల్లి లక్ష్మయ్య, ఎర్రం శ్రీనివాస్, భద్రయ్య, నేతి శ్రీనివాస్, ఎన్ సీ సంతోష్, ఉప్పల కృష్ణమూర్తి, గంగిశెట్టి వెంకటేశం,మరియాల శ్రీనివాస్ గంగా రమేష్, సిరిపురం సత్యనారాయణ, సిద్ది నవీన్,కైలాస ప్రశాంత్ ఉమేష్,శ్రీహరి, ఉప్పల చంద్ర శేఖర్, గందే సంతోష్, వాసవి క్లబ్,సభ్యులు, మహిళలు, చిన్నారులు తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ లోక్ అదాలత్ సేవలను వినియోగించుకుని ప్రజలు తమ కోర్టు కేసులను త్వరగా పరిష్కరించుకోవాలి

### జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ సూచించారు




**నిర్మల్ /జూన్ 14/తెలంగాణ సేన న్యూస్ :** నిర్మల్ పట్టణంలోని జిల్లా కోర్టు ప్రాంగణంలో నిర్వహించిన లోక్ అదాలత్ ప్రారంభ కార్యక్రమంలో జిల్లా జడ్జి ఎస్. శ్రీవాణతో కలిసి ఆమె పాల్గొన్నారు ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ కేసులు సంవత్సరాలుగా కోర్టుల్లో పెండింగ్‌లో ఉండటం వల్ల ప్రజలు మానసికంగా ఆర్థికంగా నష్టపోతున్నారని లోక్ అదాలత్ ద్వారా ఇరు వర్గాలు రాజీకి వచ్చి త్వరితంగా న్యాయం పొందవచ్చని తెలిపారు. కోర్టు చుట్టూ తిరిగే అవసరం లేకుండా ప్రశాంతంగా జీవించవచ్చన్నారు ఇటీవల జిల్లాలో ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసులు బాల్య వివాహాలు మాదకద్రవ్యాలు నైతిక విలువలపై ప్రజల్లో అవగాహన కల్పించేందుకు సమాచార శాఖ కళాజాత బృందాల ద్వారా గ్రామాలలో విస్తృత ప్రచారం చేస్తున్నామని కలెక్టర్ వివరించారు ఈ సందర్భంగా జిల్లా ప్రధాన న్యాయమూర్తి మాట్లాడుతూ పలు క్రిమినల్ సివిల్ కుటుంబ తగాదాలు భూ వివాదాలు ఆస్తి గొడవలు వంటి కేసులను లోక్ అదాలత్ ద్వారా రాజీ పద్ధతిలో పరిష్కరించుకోవచ్చని తెలిపారు న్యాయవాదులు ప్రజలను లోక్ అదాలత్‌కు ప్రోత్సహించాలన్నారు. అనంతరం లోక్ అదాలత్ ద్వారా తమ విడాకుల కేసును పరిష్కరించుకున్న భార్యాభర్తలను కలెక్టర్, న్యాయమూర్తి అభినందించారు ఈ కార్యక్రమంలో సీనియర్ సివిల్ జడ్జి శ్రీనివాస్, డిఎల్ఎస్ఎ సెక్రటరీ రాధిక అడిషనల్ ఎస్పీ ఉపేంద్ర రెడ్డి బార్ అసోసియేషన్ జనరల్ సెక్రటరీ నరేందర్ కోర్టు అధికారులు న్యాయవాదులు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ వాసవి వనిత క్వీన్స్ క్లబ్ వారి ఆధ్వర్యంలో ఉచిత మధుమేహ నిర్ధారణ క్యాంపు







**తెలంగాణ సేన హుజురాబాద్ ప్రతినిధి జూన్ 14:** వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ వాసవి వనిత క్వీన్స్ క్లబ్ వారి ఆధ్వర్యంలో డాన్ టు డెస్క్ లో భాగం గా వాసవి డయాగ్నోస్టిక్స్ వారి సహకారం తో ఈ రోజు హుజూరాబాద్ స్కూల్ గ్రౌండ్ నందు ఉచిత మధుమేహ నిర్ధారణ క్యాంపు నిర్వహించి ఇందులో భాగం గా కొన్ని రక్త పరీక్షలు నిర్వహించారు అలాగే మంథనపల్లి పంచముఖ ఆంజనేయ దేవాలయం కి ఒక 1000 లీటర్స్ కల నీటి ట్యాంక్ ను అందజేశారు మానసిక దివ్యాంగులను గుర్తించే కిట్ 1500 /- ను నిపిడ్ సంస్థకు అందజేశారు మన దేశ జవాను గా పని చేసి రిటైర్ అయిన శ్రీ రామస్వామిని సత్కరించారు చెప్పులు కుట్టు మోచి పని చేసుతున్న రాజయ్య గారికి సన్మానం నిత్యావసర వస్తువులను పంపిణీ చేశారు. సరస్వతి పథకం కింద 100 లాంగ్ నోట్ బుక్స్ ని నిరు పేద విద్యార్థులకి పంపిణీ చేయడం చేశారు ఈ కార్యక్రమాలు లో దాదాపు 300 మంది షుగర్ పరీక్ష చేయించుకున్నారు హుజూరాబాద్ వాస్తవ్యులు అందరూ ఈ కార్యక్రమాలకు హాజరు అయి హర్షం వ్యక్తం చేశారు దీనిలో క్లబ్ ఇంచార్జ్ కృష్ణవేణి,లచ్చయ్య,రీజియన్ చైర్మన్ కృష్ణ, అయిత రమ,జోనల్ చైర్మన్ నంగునూరి శైలజ,ప్రెసిడెంట్ డాక్టర్ అర్చన నార్ల, ట్రెజరర్ చీకోటి త్రివేణి తదితరులు పాల్గొన్నారు.

## కాంట్రాక్టర్ల నిర్లక్ష్యంతో ప్రయాణికులకు కష్టాలు... తప్పని తిప్పలు




**కొత్తగూడ తెలంగాణ సేన :** మండలంలోని కొత్తగూడ నుండి ఓటాయి పోగుళ్ళపల్లి ఎంచుగూడ సాధిరెడ్డిపల్లి, కోనాపూర్ కు వెళ్లాలంటే ప్రయాణికులకు తప్పని తిప్పలు రోడ్డు మరమ్మతులు సాంక్షన్ కాగా కాంట్రాక్టర్లు సమయపాలనతో అభివృద్ధి పనులు చేస్తున్నప్పటికీ ఇటీవల వడగండ్ల వర్షంలో పాటు మృగశిర వర్షాకాలం రానే వచ్చింది ఈ వర్షం తో.. కొత్తపల్లి నుండి కోనాపూర్ వరకు రోడ్డు పనులు కల్వర్టులు నూతన బిర్జీలు పనులు జరుగుతుండగా బస్సు రావడానికి వేరే దారి లేక నర్సంపేట ఆర్టీసీ డిపో వారు బస్సు సౌకర్యాన్ని నిలిపివేశారు దీనితో చుట్టు పది గ్రామాల ప్రజలు నరకయాతన పడుతున్నారు సమయానికి వైద్య సేవల కోసం వెళ్లలేక ఆఫీసు కార్యాలయమునకు విద్యార్థులు కళాశాలలకు మార్కెట్ కు వెళ్లాలంటే ఇబ్బందులు పడుతున్నారు వర్షాకాలం సీజన్ రావడంతో రైతులు ఎరువులు ఇతర పనిముట్ల కోసం వెళ్లాలంటే బస్సు సౌకర్యం లేక తప్పని తిప్పలు 10 గ్రామాల ప్రజల ప్రయాణం కోసం ఇతర మార్గాల ద్వారా బస్సు సౌకర్యాలు కల్పించాలని ప్రజలు కోరుకుంటున్నారు ప్రజా ప్రతినిధులు అధికారులు గమనించి బస్సు సౌకర్యాన్ని కల్పిస్తారని ఎదురుచూస్తున్నారు.

## చిత్రపురి లో నూతనంగా నిర్మించబోయే ఇల్లు ఇవ్వాలని డిమాండ్ చేస్తున్న జూనియర్ ఆర్టిస్టులు

**తెలంగాణ సేన న్యూస్ / చిత్రపురి కాలనీ గచ్చిబౌలి** :సినిమా సాంకేతిక నిపుణులు, సినిమా కార్మికులు, జూనియర్ ఆర్టిస్ట్ సభ్యులు అందరూ ఉదయం 10 గంటలకు ఫిల్మ్ ఛాంబర్ దగ్గర ధర్నా లో పాల్గొని, చిత్రపురిలో నూతనంగా నిర్మించబోయే ఇల్లు అన్నీ సింగల్ బెడ్ రూమ్ 7-8 లక్షలు రూపాయలు మరియు డబల్ బెడ్ రూమ్స్ 25-27 లక్షలు రూపాయలు కు మాత్రమే ధర పెట్టి, ఈ రెండు కేటగిరీలు మాత్రమే నిర్మించాలని డిమాండ్ చేద్దాం... కాబట్టి అందరూ తప్పకుండా వచ్చి, మీకు అందుబాటులో ఉండే ఇల్లు మాత్రమే నిర్మించుకుందాం...మన సినిమా కార్మికులకు ఇల్లు దక్కే చివరి అవకాశం వదులుకోవద్దు, ఈ కార్యక్రమంలో, ఆమ్ ఆద్మీ పార్టీ హేమా జిల్లోజు ,శివ శంకర పటేల్ నవోదయం పార్టీ, చిత్రపురి సాధన సమితి, సినీ కార్మికులు,చిత్రపురి ఉద్యమకారులు తదితరులు పాల్గొన్నారు .

## పులిగిల్ల శివ నాగేందర్ గుప్తాకు ఘన సన్మానం



**తెలంగాణసేన :** తిరుపతి శ్రీవారి సన్నిధి బిల్డింగ్ సొసైటీ కార్యవర్గం ఉపాధ్యక్షుడిగా ఎన్నికైన ఆర్యవైశ్య నాయకుడు శివ నాగేందర్ గుప్తాను శనివారం శాలువాతో సత్కరించి అభినందనలు తెలిపిన ధార్మిక పరిషత్ అధ్యక్షులు డాక్టర్ వంగపల్లి అంజయ్య స్వామి అనంతరం వారు మాట్లాడుతూ తిరుపతి శ్రీవారి సన్నిధి బిల్డింగ్ సొసైటీ ఉపాధ్యక్షుడిగా ఎన్నికైన శివ నాగేందర్ గుప్తా రాజకీయ వ్యాపార రంగంలో రాణిస్తూ సేవా రంగంలో మంచి గుర్తింపు పొందిన శివ నాగేందర్ కు రాబోయే రోజుల్లో మరిన్ని ఉన్నత పదవులు వరించాలని కోరుకోవడం జరిగిందని అన్నారు ఈ కార్యక్రమంలో నాయకులు నువ్వుల రమేష్, లెంకలపల్లి శ్రీనివాస్, వి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## జిఎంపిఎస్ జిల్లా 3వ మహాసభలను జయప్రదం చేయండి

### గ్రామ సొసైటీల ఎన్నికలు నిర్వహించాలి

### జిఎంపిఎస్ జిల్లా అధ్యక్షకార్యదర్శిలు పయ్యావుల మల్లయ్య, బొల్లం అశోక్




**మహబుబాబాద్ జిల్లా తెలంగాణ సేన :** చిన్న గూడూరు జూన్ 14 : గొర్రెలు మేకల పెంపకం దార్ల సంఘం జిల్లా 3వ మహాసభలు జూన్ 22 ఆదివారం రోజు జరిగే మహాసభలను జయప్రదం చేయాలని సంఘం జిల్లా అధ్యక్ష కార్యదర్శులు పయ్యావుల మల్లయ్య, బొల్లం అశోక్ లు పిలుపునిచ్చారు. శనివారం రోజు చిన్న గూడూరు మండల కేంద్రంలో ప్రభుత్వ పాఠశాలలో బొల్లు వెంకన్న జక్కుల ఉప్పలయ్యల అధ్యక్షతన మండల సదస్సు జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిధులుగా సంఘం జిల్లాఅధ్యక్ష కార్యదర్శులు పయ్యావుల మల్లయ్య, హాజరై మాట్లాడుతూ, గ్రామాలలో గ్రామ సొసైటీ ఎన్నికలు జరపాల్సిన సమయం దాటి సంవత్సరాలు కలిసినప్పటికీ కూడా ప్రభుత్వం సొసైటీ ఎన్నికలు నిర్వహించడంలో శ్రద్ధ చూపడం లేదని వారు ఆవేదన వ్యక్తం చేశారు. పశు సంవర్ధక శాఖకు నిధులు కేటాయించక పోవడం వల్ల గ్రామాలలో గొర్రెలు మేకలకు నట్టల మందులు, జీవలకు ప్రభుత్వ మందులు ఏవి కూడా పశువుల హాస్పిటల్ లో ఉండడం లేదని, దానివల్ల గొర్రెల పెంపకం దారులు ఇబ్బందులకు గురవుతున్నారని వారు అన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి తగినన్ని నిధులు కేటాయించాలని వారు డిమాండ్ చేశారు. గొల్ల కురుమ యువత కు ప్రభుత్వ సబ్సిడీతో కూడిన రుణాలు ఇచ్చి గొర్రెల ఫామ్స్ పెట్టేలా శిక్షణను ఇచ్చి ఫామ్స్ ఏర్పాటు చేసేలా చూడాలని వారు కోరారు. 50 సంవత్సరాల నుండి నా గొర్రెల పెంపకం దారులకు 3000 రూపాయల పెన్షన్ ఇవ్వాలని ఎన్నికల ముందు ప్రభుత్వం గొల్ల కురుమలకు ఇచ్చిన హామీలు అన్నింటిని అమలు చేయాలని వారి సందర్భంగా కోరారు. గొర్రెలు, మేకల పెంపకం దారుల సంఘం జిల్లా మూడవ మహాసభలను మహబూబాబాద్ జిల్లా కేంద్రంలోని ఎస్ఎస్విఎల్ కళ్యాణమండపం, కంకర బోర్డ్ లో నిర్వహిస్తున్నాం. ఈ మహాసభలకు జిల్లా రాష్ట్ర నాయకులు, మేధావులు హాజరై తగు సూచనలు, సలహాలు ఇస్తారు. కావున జూన్ 22వ తేదీన జరిగే జిల్లా మహాసభలకు గొల్ల కురుమలందరూ, అధిక సంఖ్యలో హాజరై జయప్రదం చేయాలని కోరుతున్నాం. ఈ కార్యక్రమంలో చిత్తారి సోమన్న, కొమ్ము మల్లయ్య ఆవుల శ్రీనివాస్, నూకల గంగరాజు, ఎల్లమంద, చిత్తారి వెంకన్న, సుర బోయిన కొమురయ్య, సురమైన బిక్షపతి కొమ్ము రమేష్, బొల్లులింగరాజు బొల్లు వీరన్న, నూకల ఐలయ్య, పచ్చిపాల ఉమేష్, శ్రీను, ఊగ్గుల నాగయ్య, జక్కుల యాకన్న, వెంకన్న తదితరులు పాల్గొన్నారు. జిఎంపిఎస్ మండల నూతన కమిటీని ఎన్నుకోవడం జరిగింది. మండల అధ్యక్షులుగా సుర బోయిన బిక్షపతి, మండల కార్యదర్శి కొమ్ము రమేష్, ఉపాధ్యక్షులు నూకల ఐలయ్య, బొమ్మ లింగమూర్తి బొల్లు వీరన్న, సహాయ కార్యదర్శిలుగా, లొడంగి శ్రీను, ఉడుత ఉపేందర్, కొంపల్లి నాగరాజు, కోశాధికారి బొల్లు లింగరాజు ,సోషల్ మీడియా కన్వీనర్ పచ్చిపాల ఉమేష్, గౌరవ అధ్యక్షులు ఆవుల బిక్షపతి, గౌరవ సలహాదారులు కొమ్ము మల్లయ్య, నూకల గంగరాజు లు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు

## జూన్ 15న ప్రపంచ వృద్ధులపై వేధింపుల అవగాహన దినోత్సవం

**హైదరాబాద్, తెలంగాణ సేన:** ప్రతి సంవత్సరం జూన్ 15న ప్రపంచ వృద్ధులపై వేధింపుల అవగాహన దినోత్సవంగా జరుపుకునే ఆరోగ్య సంరక్షణ కార్యక్రమం. వయోవృద్ధులు యువతకు మార్గదర్శకులు కానీ నేటి సమాజపోకడలు, కుటుంబ వ్యవస్థలు వృద్ధుల పట్ల చులకన భావాన్ని ప్రదర్శిస్తున్నారు, నేటి యువత రేపటి వృద్ధులే అనే విషయాలను గ్రహించడం లేదు, వయోవృద్ధులు పట్ల శారీరక వేధింపులు మానసిక వేధింపులు పెద్దవారి డబ్బు లేదా ఆస్తిని దుర్వినియోగం చేయడం. వృద్ధుల అవసరాలను తీర్చడంలో నిర్లక్ష్యం చూపడం, లైంగిక వేధింపులకు గురి చేస్తున్నారు, ప్రపంచ వ్యాప్తంగా వృద్ధులు ఏడుకొంటున్న ఈ పరిణామాలనుఅధ్యనం చేసిన వృద్ధుల దుర్వినియోగ నివారణకు అంతర్జాతీయ నెట్‌వర్క్ అనేక ధపాలుగా ప్రపంచ ఆరోగ్య సంస్థతో చర్చించి ప్రపంచ వృద్ధులపై వేధింపుల అవగాహన దినోత్సవాన్ని జరపాలని నిర్ణయించారు. వృద్ధులకు దక్కాల్సిన హక్కులను, వాళ్లకు కల్పించాలి, అనే లక్ష్యం దిశగా జూన్ 15వ తేదీన వివిధ స్థానిక మరియు ప్రపంచ సమాజాలు సమావేశమై, వృద్ధులు ఎదుర్కొంటున్న ప్రపంచ దుర్వినియోగం మరియు నిర్లక్ష్యం యొక్క ప్రభావాన్ని గుర్తించడమే కాకుండా సాంస్కృతిక, ఆర్థిక, సామాజిక మరియు జనాభా మూలాల గురించి అవగాహన పెంచడం ద్వారా మెరుగైన జీవితాన్ని ప్రోత్సహించడానికి కావలసిన చర్యలను తీసుకునే విధంగా ప్రయత్నాలు కొనసాగించడానికి అవకాశం కలిపిస్తుంది. వృద్ధులపై వేధింపులకు సంబంధించిన అనేక కేసులు సిగ్గు, భయం లేదా అవగాహన లేకపోవడం, వృద్ధులకు సమాజంలో హాయిగా, సురక్షితంగా మరియు గౌరవంగా జీవించే ప్రాథమిక హక్కు ఉందని వారికి జ్ఞాపకం చేయడం, వయోవృద్ధులు ఎలాంటి దుర్వినియోగం, దోపిడీ, నిర్లక్ష్యం లేదా హింసను సహించాల్సిన అవసరం లేదు మరియు దుష్ప్రవర్తనను నివేదించవచ్చు. వృద్ధ తల్లిదండ్రులు లేదా తాతామామలు ఉన్న ఎవరైనా వృద్ధులపై వేధింపులకు గురయ్యే ప్రమాదం ఉంది. ఇందులో పిల్లలు, మనవరాళ్ళు, తోబుట్టువులు, మేనకోడళ్ళు, మేనల్లుళ్ళు, బంధువులు, పొరుగువారు, స్నేహితులు మరియు అపరిచితులు ఇలా ఎందరో ఉన్నారు, ప్రతి ఒక్కరిది ఒక్కొక సమస్య ఆ సమస్యలో జీవితాన్ని భారంగా జీవిస్తున్నారు, వృద్యాపం అంటేనే అనేక ఆరోగ్య సమస్యలు తలెత్తే అవకాశం ఉంటుంది, అందులో వేధింపులు మరి దారుణమైన పరిస్థితికి జీవితం వెళ్తుంది. ప్రభుత్వాలు స్థానిక స్వచ్ఛంద సంస్థలు, మహిళా సంఘాల సమన్వయంతో ప్రత్యేక కార్యాచరణ చెప్పటి వృద్ధులనందరిని సమావేశపరిచి వారి వారికి జీవించే హక్కులను, ఆర్థిక, ఆరోగ్య భద్రతను కలిపించే విద్ధంగా కార్యక్రమాలను కొనసాగిస్తే వృద్యాపం శాపం కాదు వరంలా అనిపించేలా మార్చవచ్చు. ప్రతి కుటుంబం వృద్ధులతో కలసి ఉంటే ఆ కుటుంబంలో పెద్ద దిక్కు, పెద్దరికం ఉన్నారు అనే భావన కలుగుతుంది, వృద్ధల పట్ల చూపించే ఆదరణ, ఆప్యాత ఇంట్లో ఉండే చిన్నారులకు బాధ్యతను నేర్పించే అవకాశం ఉంటుంది, ఆ చిన్నారులు పెద్దాయ్యాక వారి తల్లిదండ్రుల పట్ల అంతే బాధ్యతగా ఉండే అవకాశం ఉంటుంది, కుటుంబ వ్యవస్థలో మంచి చెడు చెప్పడానికి పెద్దరికం అవసరం.




## ప్రధాని నరేంద్ర మోడీ 11 ఏళ్ల సేవా సుపరిపాలన పేదల సంక్షేమం సంకల్ప సభ







**తెలంగాణ సేన హుజురాబాద్ ప్రతినిధి జూన్ 14:** బిజెపి హుజురాబాద్ పట్టణ అధ్యక్షులు తుర్పాటి రాజు ఆధ్వర్యంలో శనివారం రోజున అంబేద్కర్ చౌరస్తా హుజురాబాద్ లో ప్రధాని నరేంద్ర మోడీ 11 ఏళ్ల సేవా సుపరిపాలన పేదల సంక్షేమం సందర్భంగా సంకల్ప సభ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా వాసాల రమేష్ పాల్గొన్నారు. వారు మాట్లాడుతూ 11 సంవత్సరాల సేవా సుపరిపాలన మరియు పేదల సంక్షేమ మార్గంలో ప్రధాని నరేంద్ర మోడీ అద్భుత నాయకత్వంతో భారత్ ప్రతి సవాలను ధైర్యంగా ఎదుర్కొంది. సైనికుల సాహసంతో సరిహద్దులు సురక్షితంగా ఉన్నాయి. ప్రపంచంలో అనిశ్చితి పరిస్థితిలో ఉన్నప్పటికీ భారత్ అభివృద్ధి చెందుతున్న గ్లోబల్ ఆర్థిక వ్యవస్థగా ఎదిగిందన్నారు. గత 11 సంవత్సరాల క్రితం ఆర్థిక 10వ స్థానంలో ఉన్న భారత్ నేడు నాలుగో స్థానానికి నరేంద్ర మోడీ నాయకత్వంలో తీసుకొచ్చారన్నారు. సబ్ కా సాత్ సబ్ కా వికాస్ సబ్ కా ప్రయాస్ ప్రయాజ్ సబ్ కా విశ్వాస్ అనే మంత్రంతో ప్రతి పౌరుడిని అభివృద్ధి బాటలోకి తీసుకువచ్చారన్నారు. దేశం మొత్తం వికసిత్ భారత్ లక్ష్యాన్ని చేరుకునే దిశగా ఏకతాటి పైకి ముందుకు సాగుతుందన్నారు. నూతన,స్వయం పూర్ణ, సురక్షిత, సాధికార, అభివృద్ధి చెందిన భారతాన్ని నిర్మించడంలో మనందరిలో దృఢమైన సంకల్పం ఉంది. ఇది ప్రధానమంత్రి నరేంద్ర మోడీ కల మాత్రమే కాదు 140 కోట్ల భారతీయుల ఆశయంగా మారిందన్నారు. ప్రధానమంత్రి నరేంద్ర మోడీ నాయకత్వంలో భారత రక్షణ ఎగుమతులు 34 రేట్లు పెరిగాయన్నారు. ప్రచండ హెలికాప్టర్ ఆకాశ్ క్షిపని వ్యవస్థ, బ్రహ్మోస్ వంటి స్వదేశీ అభివృద్ధి చేసిన ఆయుధాలను సైనికులు విజయవంతంగా వినియోగించారన్నారు. ఇటీవలే ఆపరేషన్ సింధూరర్ లో భారత సైనిక దళాలు పాక్ మరియు పాక్ ఆక్రమిత కాశ్మీర్ ప్రాంతంలోని తొమ్మిది ఉగ్ర శిబిరాలు 11 ఎయిర్ బేస్ లను ధ్వంసం చేయడం జరిగిందన్నారు. కాంగ్రెస్ పాలలో ఉగ్రవాదం చరమగీతం పాడిందని ముంబై దాడులు ఢిల్లీ దాడులు హైదరాబాద్ దిల్సుఖ్నగర్ లో పేలుళ్ల ఘటనలు జరిగాయి. ప్రభుత్వానికి ప్రతి సారి స్పందించలేని స్థితి వచ్చింది కాంగ్రెస్ పాలనలో, పాకిస్తాన్ పేరు చెప్పడానికి వెనుకంజ వేసింది ఓటు బ్యాంకు రాజకీయాల కోసం జాతీయ భద్రతను పణంగా పెట్టిందన్నారు. బిజెపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత దేశ భద్రతపై దృఢమైన మార్పు వచ్చిందన్నారు. ఊరి దాడుల తర్వాత సర్జికల్ స్ట్రైక్స్ పుల్వామాలను అనంతరం బాలకోట్ వైమానిక దాడులు తాజా ఆపరేషన్ సింధూర వంటి చర్యలు దేశభక్తిని ప్రపంచానికి చాటయన్నారు నూతన భారత్ ఇప్పుడు కేవలం సమాధానాల సరిపుచ్చదు దీటుగా ఎదురు దెబ్బతో స్పందిస్తుందన్నారు. బిజెపి జాతీయ భద్రతకు కట్టుబడి ఉంది అందుకే దేశం ఈరోజు బిజెపికి మద్దతుగా నిలుస్తుందన్నారు. అంత్యోదయ తత్వంతో ప్రభుత్వం పని చేస్తుందని పీఎం గరివబ్ కళ్యాణ్ అన్న యోజన కింద 81 కోట్ల మందికి ఉచిత ధాన్యం అందిస్తుందన్నారు. స్వచ్ఛభారత్ ద్వారా 12 కోట్ల పైగా మరుగుదొడ్లు నిర్మించడం ద్వారా ఆరోగ్యం గౌరవం పెరిగిందన్నారు. ఆయుష్మాన్ భారత్ ద్వారా 55 కోట్ల మందికి ఉచిత వైద్యం. నేషనల్ న్యూ ఎడ్యుకేషన్ పాలసీ 2020 ద్వారా దేశం గ్లోబల్ నాలెడ్జ్ పవర్ హౌస్ గా ఎదుగుతుందన్నారు. 15 ఏయిమ్స్ 7 కొత్త ఐఐటీలు 8 కొత్త ఐఐఎంలు 490 విశ్వవిద్యాలయాలు నిర్మించింది అన్నారు. గత దశాబ్ద కాలంలో రహదారి నిర్మాణం వేగం రోజుకు 34 కిలోమీటర్లకు చేరింది. జీ 20 అధ్యక్షతతో భారత్ గ్లోబల్ స్థాయిలో ఎదుగుతోంది ప్రధానమంత్రి నరేంద్ర మోడీ నాయకత్వంలో భారత్ ప్రజాస్వామ్య బలం సంస్కృతి, వైవిధ్యం, అభివృద్ధి చెందుతున్న దేశాల గొంతుకగా నిలిచింది. వసుదైవ కుటుంబం భావనను గ్లోబల్ ఎజెండాగా మలిచారన్నారు. ఒకప్పుడు ఇతర దేశాలపై ఆధారపడే భారత్ ఇప్పుడు ప్రపంచానికి పరిష్కారాలు అందిస్తుంది. కోవిడ్ సమయంలో వ్యాక్సిన్ మైత్రి డిజిటల్ పబ్లిక్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ విజయవంతంగా అందించడంలో భారత్ ముందు ఉందన్నారు. చంద్రయాన్ 3 విజయంతో పాటు గగన్యాన్ సన్నాహాలు కొనసాగుతున్నాయి అన్నారు. ఇది భారత శాస్త్రవేత్తల ప్రతిభ నిబద్ధతకు నిదర్శనం అన్నారు. ఈరోజు మనం ఒక ప్రమాణం తీసుకుంటూ ఈ విజయాలను మన హృదయాలలో నిలుపుకుందాం. ఇది కేవలం సంఖ్యలు కాదు. కోట్లాది ఆశల ప్రతిబింబం గౌరవానికి మళ్లీ జీవం పోసిన విజయగాతలు ఇది నిజమైన వికసిత్ భారత్ స్ఫూర్తి మనమందరం దీన్ని ముందుకు తీసుకుపోవడానికి అమృతకాలంలో ప్రతి భారతీయుడికి నిజం చేయడానికి అంకితభావంతో ముందుకు సాగుదాం అని పిలుపునిచ్చారు. కేంద్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలు అన్నిటిని కూడా కిందిస్థాయి వరకు ప్రజలకు వివరిస్తే ఖచ్చితంగా రానున్న మున్సిపల్ ఎలక్షన్లో కాషాయ జెండా ఎగురుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో జిల్లా కార్యవర్గ సభ్యులు గంగిశెట్టి ప్రభాకర్ తూముల శ్రీనివాస్ జిల్లా కౌన్సిల్ మేంబర్ రావుల వేణు మాజీ పట్టణ అధ్యక్షులు గంగిశెట్టి రాజు గారు మాజీ కౌన్సిలర్ పైళ్ళ వెంకటరెడ్డి నల్ల సుమన్ గారు కో కన్వీనర్ బోరగాల సారయ్య కొలిపాక వెంకటేష్ మరియాగు జిల్లా పదాధికారులు పట్టణ నాయకులు సీనియర్ నాయకులు శక్తి కేంద్ర ఇన్చార్యులు బూత్ అధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు

## మంత్రి వివేక్ వెంకట స్వామిని కలిసిన మాల మహానాడు జాతీయ అధ్యక్షులు తాళ్లపల్లి రవి





**తెలంగాణ సేన, కుత్బుల్లాపూర్ :** పేద వర్గాల పెన్నిధి అయిన కాకా బాటలో నడుస్తున్న వివేక్?కు మంత్రి పదవి రావడంపై రాష్ట్ర వ్యాప్తంగా హర్షాతిరేకాలు వ్యక్తమవుతున్నాయని తాళ్లపల్లి రవి తెలిపారు. శుక్రవారం మాల మహానాడు జాతీయ అధ్యక్షులు తాళ్లపల్లి రవి, సమాజ సేవకుడు, తెలంగాణ రాష్ట్ర మాల మహానాడు సెక్రటరీ జనరల్ డాక్టర్ బోల్లమల్ల నర్సింగ్ రావులు ఇటీవల మంత్రిగా పదవీ బాధ్యతలు స్వీకరించిన మాల ముద్దు బిడ్డ గడ్డం వివేక్ ను కలిశారు. ఈ సందర్భంగా వివేక్ వెంకట స్వామిని గజమాలతో సత్కరించి సన్మానించారు. ఈ సందర్భంగా మాల మహానాడు జాతీయ అధ్యక్షులు తాళ్లపల్లి రవి మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మంత్రి వర్గంలో చోటు సంపాదించిన మాల జాతి ముద్దు బిడ్డ, తెలంగాణ ఏర్పాటులో కీలకంగా వ్యవహరించి రాష్ట్ర ఏర్పాటు కోసం పదవి త్యాగం చేసిన త్యాగశీలీ అని కొనియాడారు. తండ్రి (కాకా) వెంకట స్వామి అడుగు జాడల్లో ప్రజా సేవలో ఎల్లప్పుడు ముందు ఉండే వివేక్ వెంకట స్వామి సేవలను గుర్తించి మంత్రిగా పదవీ బాధ్యతలు అప్పగించిన రేవంత్ రెడ్డికి ఈ సందర్భంగా ధన్యవాదాలు తెలియజేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో జాతీయ మహిళా అధ్యక్షురాలు గాజుల పున్నమ్మ, జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్ గైని గంగారం, ఎం.కాంతయ్య, సోషల్ మీడియా కన్వీనర్ పెరుమాళ్ళ ధనమ్మ, సామాజికవేత్త డా.రాజు వడాల భాస్కర్, రాష్ట్ర నాయకులు మాడుగుల శ్రీనివాస్, బొప్ప నగేష్, తాళ్లపల్లి విజయ్, నరేష్, సిహెచ్ దివ్య, గౌరీ, చైతన్య, సత్యనారాయణ, తదితరులు పాల్గొన్నారు.

## విమాన ప్రమాదంలో మరణించిన వారి ఆత్మకు శాంతి కలగాలి

### బిజెపి కంటెస్టెంట్ కార్పొరేటర్ మేకల కీర్తి హర్ష కిరణ్



**తెలంగాణసేన :** గుజరాత్ రాష్ట్రంలోని అహ్మద్ బాద్ లో జరిగిన విమాన ప్రమాదంలో మరణించిన వారికి ఆత్మ శాంతించాలని ప్రగాఢ సంతాప తెలియజేస్తూ వారి కుటుంబాలకు సానుభూతిని తెలియజేస్తున్నామని బిజెపి కంటెస్టెంట్ కార్పొరేటర్ మేకల కీర్తి హర్ష కిరణ్ అన్నారు. మరణించిన వారి పేరు మీద సికింద్రాబాద్ నియోజకవర్గంలోని మధుర నగర్ కాలనీలో చెట్లు నాటడం జరిగిందని వారి ఆత్మలకు శాంతి కలగాలని ఆ భగవంతుని వేడుకున్నమని మేకల కీర్తి హర్ష కిరణ్ అన్నారు. ఈ సంఘటన ప్రపంచంలో అందరికి దిగ్భ్రాంతిని కలిగించిందని అన్నారు. మరణించిన వారి ఆత్మకు శాంతి కలగాలని భగవంతుని ప్రార్థిస్తూ సికింద్రాబాద్ నియోజకవర్గంలో అన్ని ప్రాంతాల్లో చెట్లు నాటు తామని మేకల కీర్తి హర్ష కిరణ్ అన్నారు. ఈ సందర్భంగా రెండు నిమిషాలు మౌనం పాటించడం జరిగింది. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి మేకల సారంగపాణి, సీనియర్ నాయకులు మాజీ డివిజన్ అధ్యక్షులు హనుమంతు ముదిరాజ్, సత్యనారాయణ, ఓములు, బిక్షపతి, వెంకటేష్ యాదవ్, నాగరాజు,నాగరాణి, యాదమ్మ, సౌజన్య, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## పొట్లపల్లి కమల మనోహర్‌రావుపై డాక్యుమెంటరీ



పొట్లపల్లి కమల మనోహర్‌రావు డిసెంబర్ 20, 1919న జన్మించారు. స్వగ్రామం అశ్వరావుపల్లి (రఘునాథపల్లి మండలం, జనగాం జిల్లా). ఆయన నిజాం ప్రభుత్వంలోని సామాజిక సంక్షేమశాఖలో పనిచేశారు. ఆదివాసీ సమూహాల అభివృద్ధి కోసం, ప్రత్యేకంగా గిరిజన సంక్షేమశాఖ ఏర్పాటుకు కృషిచేసి సాధించారు. 1966లో గిరిజన సంక్షేమశాఖ స్థాపించినపుడు ఆయన దాని మొదటి డైరెక్టర్‌గా నియమితులయ్యారు. అప్పటి నుంచి 1975లో పదవీ విరమణ వరకు ఆదివాసీల జీవన విధానం మెరుగుపరచడం కోసం ఎంతో కృషి చేశారు. 'సింగిల్ విండో' పరిపాలనా సూత్రాన్ని ప్రవేశపెట్టిన శాస్త్రవేత్తగా గుర్తింపు పొందారు. ఆదిలాబాద్ గోండు ఆదివాసీలపై అధ్యయనం చేసిన ప్రొఫెసర్ హైమండార్ఫ్ కమల మనోహర్‌రావు సేవలను గుర్తించి, అభినందిస్తూ కొన్ని లేఖలు కూడా రాశారు. గోండులకు భూమి హక్కు, పట్టాలూ లభించడంలో కమల మనోహర్ రావు కృషి కూడా ఉంది. ఆయనపై ఒక డాక్యుమెంటరీ అధ్యయనం చేస్తున్నాం. ప్రభుత్వ అధికారిగా గిరిజన సంక్షేమానికి ఆయన చేసిన కృషికి సంబంధించిన వివరాలన్నీ సేకరించదలచుకున్నాము. ఆయనకు సంబంధించిన సమాచారం, ఆర్టికల్స్, పుస్తకాలు ఉంటే మాకు తెలియచేయాలని కోరుతున్నాం. ఆయనతో పరిచయం ఉన్నవారు ఆ జ్ఞాపకాలను పంచుకోదలిస్తే, మేమే వచ్చి ఆ వివరాలు రికార్డు చేసుకుంటాము.

# ఉదయాన్నే ఇవి తింటున్నారా.. జాగ్రత్త..



ఉదయాన్నే అల్పాహారం తినడం ఆరోగ్యానికి చాలా ముఖ్యం. ఆరోగ్యకరమైన అల్పాహారంతో మీ రోజును ప్రారంభించాలి. సరైన పోషకాలు లేని అల్పాహారం తీసుకుంటే రోజంతా అలసటగా ఉంటుంది. ఆరోగ్యంపై చెడు ప్రభావం పడుతుంది. కాబట్టి, అల్పాహారంను సమతుల్యంగా ఎంచుకోవాలి. అలా కాకుండా ఉదయాన్నే వీటిని తింటే ఆరోగ్య సమస్యలు వస్తాయని నిపుణులు చెబుతున్నారు. అవేంటో ఇప్పుడు తెలుసుకుందాం..

**పాలతో తృణధాన్యాలు**

చాలా మంది పాలలో తృణధాన్యాలు వేసుకోని తింటుంటారు. వీటిని ఆరోగ్యానికి మంచివిగా భావిస్తారు. కానీ ఇలా తినడం మంచిది కాదు. ఎందుకంటే తృణధాన్యాలలో చక్కెర ఉంటుంది. ఇది శరీరంలో చక్కెర స్థాయిని ఒక్కసారిగా పెంచేస్తుంది. దీని వల్ల త్వరగా ఆకలేస్తుంది, అంతే కాదు దీర్ఘకాలంలో మధుమేహం వచ్చే ప్రమాదం కూడా ఉంటుంది.

**బ్రెడ్‌జి**

చాలామంది బ్రెడ్ మంచిదని అల్పాహారంగా దీనిని తీసుకుంటుంటారు. కానీ, ఇది జీర్ణ సమస్యలను తెస్తుంది. బ్రెడ్ ఎక్కువగా ప్రాసెస్ చేయబడిన కార్బోహైడ్రేట్ కాబట్టి ఇది కడుపులో గ్యాస్, మలబద్ధకం వంటి సమస్యలు తలెత్తేలా చేస్తుంది. పైగా దీన్ని తిన్న తర్వాత త్వరగా ఆకలేస్తుంది.


**బాగెల్స్‌జి**

బాగెల్స్ కూడా ప్రాసెస్ చేసిన పిండితో తయారవుతాయి. వీటిలో ఫైబర్ లేకపోవడంతో శరీరానికి అవసరమైన పోషకాలు అందవు. అల్పాహారంగా తింటే రక్తంలో చక్కెర మితిమీరినంతగా పెరగొచ్చు. దాంతో పాటు రోజంతా మళ్లీ మళ్లీ తినాలనిపిస్తుంది.

**ఫ్రూట్ జ్యూస్**

చాలా మంది అల్పాహారంగా ఫ్రూట్ జ్యూసులు తీసుకుంటారు. అయితే, చాలా పండ్ల రసాల్లో చక్కెర శాతం అధికంగా ఉంటుంది. పైగా, పండ్లను రసం చేసేటప్పుడు వాటిలో ఉండే ఫైబర్ పోతుంది. ఫైబర్ లేకపోతే, జ్యూస్ తాగిన వెంటనే రక్తంలో చక్కెర పెరుగుతుంది. దీని బదులు తాజా పండ్లు తినడం మంచిది. ఆరోగ్యంగా అనిపించే ప్రతి అల్పాహారం నిజంగా మంచిదే అని అనుకోవద్దు. పోషకాలు సమతుల్యంగా ఉండేలా, జీర్ణశక్తికి అనుకూలంగా ఉండేలా అల్పాహారాన్ని ఎంచుకోవాలి. ఉదయం మీరు ఏమి తింటే అది మీ ఆరోగ్యాన్ని నిర్ధారిస్తుంది. కాబట్టి, జాగ్రత్తగా ఆలోచించి తినండి.

# వయసు పెరిగినా కంటి చూపు తగ్గకుండా ఉండాలా.. ఈ చిట్కాలు పాటించండి



వయసు పెరిగే కొద్దీ మన కంటి చూపు మందగిస్తుంటుంది. ముఖ్యంగా సమీప వస్తువులు స్పష్టంగా కనపడకపోవడం, కంటి శుక్లం , రెటీనా మధ్య భాగం దెబ్బతినడం వంటివి సాధారణంగా వృద్ధాప్యంలో వచ్చే సమస్యలు. ఇంకా మధుమేహం, రక్తపోటు వంటి వ్యాధులు కూడా కంటి ఆరోగ్యాన్ని ప్రభావితం చేస్తాయి. అయితే, కొన్ని అలవాట్లు పాటిస్తే వృద్ధాప్యం వచ్చినా కంటి చూపును కాపాడుకోవచ్చని నిపుణులు చెబుతున్నారు. అవేంటో ఇప్పుడు తెలుసుకుందాం..

**పోషకాల ఆహారం**

విటమిన్ , ఒమేగా-3 ఫ్యాటీ ఆమ్లాలు, అలాగే పోషకాలు ఉన్న ఆహారాలు కంటికి చాలా ఉపయోగపడతాయి. ఈ పోషకాలు ఆక్సిడేషన్ (శరీరంలో హాని కలిగించే ప్రాసెస్)ను తగ్గించి, రెటీనా ఆరోగ్యాన్ని కాపాడతాయి. అందుకే ఆకుకూరలు, చేపలు, క్యారెట్, గింజలు ఎక్కువగా తినడం మంచిది.

**నీరుజి**

తగినంత నీరు తాగితే కళ్ళు తేమగా ఉంటాయి. ఇది డ్రై ఐ సిండ్రోమ్ (కళ్ళు ఎండిపోయి అసౌకర్యం కలిగించటం)ను తగ్గిస్తుంది. ఇది వృద్ధాప్యంలో చాలా సాధారణం. కాబట్టి, ఎక్కువగా నీరు తాగుతూ ఆరోగ్యంగా ఉండండి.

**స్క్రీన్ ఎక్కువగా చూడకండి**

కంప్యూటర్, ఫోన్ స్క్రీన్ ఎక్కువగా చూస్తే కళ్ళు అలసిపోతాయి. అందుకే 20-20-20 నియమం పాటించండి. అంటే ప్రతి 20 నిమిషాలకి 20 అడుగుల దూరంలో ఉన్న దేనినైనా 20 సెకన్ల పాటు చూడండి. ఇది కంటి ఒత్తిడిని తగ్గిస్తుంది.

**వ్యాధులను నియంత్రించండి**

మధుమేహం, రక్తపోటు వంటి వ్యాధులను నియంత్రించండి. ఈ వ్యాధులు కంటి రక్తనాళాలకు హాని కలిగించి చూపు కోల్పోవడానికి కారణం అవుతాయి. కాబట్టి మీ చక్కెర, రక్తపోటును తరచూ తనిఖీ చేయించుకుని డాక్టర్ చెప్పిన మందులు సరిగా తీసుకోండి.

**సరైన వెలుతురు**

పుస్తకం చదవడం, పని చేయడం వంటి వాటికి తగినంత వెలుతురు ఉండాలి. తక్కువ వెలుతురులో పని చేస్తే కళ్ళ మీద ఒత్తిడి పెరుగుతుంది. కాబట్టి, వెలుతురు ఉన్న ప్లేస్‌లో పని చేయండి.

**వ్యాయామం చేయండి**

శరీరం ఆరోగ్యంగా ఉండటం కంటి ఆరోగ్యానికి కూడా మంచిది. అలాగే కంటికి సంబంధించిన కొన్ని ప్రత్యేక వ్యాయామాలు కూడా చేయడం వల్ల కంటి శక్తి మెరుగుపడుతుంది. మొత్తానికి, ఈ అలవాట్లు పాటిస్తే వయసు పెరిగినా మీ కంటి చూపును దెబ్బతీయకుండా రక్షించుకోవచ్చు.

# నల్లటి దుస్తులు ఉతికిన వెంటనే రంగు మారితే ఏం చేయాలి? అద్భుతమైన ట్రిక్స్!



ఉప్పును ఆహారంలో మాత్రమే ఉపయోగించరు. ఇంటి పనులలో కూడా ఇది చాలా ఉపయోగకరంగా ఉంటుంది. ఇది నల్లటి దుస్తులను కొత్తగా ఉంచడంలో సహాయపడుతుంది. ఒక బకెట్‌లో ఉప్పు వేసి అందులో నల్లటి దుస్తులను ఉతకాలి. ఇది రంగు మసకబారకుండా నిరోధిస్తుంది. మెరుపు కొత్తదిగా ఉంటుంది. అటువంటి.. నలుపు చాలా మందికి ఇష్టమైన రంగు. చాలా మందికి ఖచ్చితంగా ఈ రంగు చొక్కా లేదా దుస్తులు ఉంటాయి. ఈ రంగు బోల్డ్, అందంగా కనిపిస్తుంటుంది. కానీ దానిని ఉతకడం విషయానికి వస్తే, కొంత ఇబ్బందిగా ఉంటుంది. ఎందుకంటే రంగు మారుతుందేమోనన్న భయం ఉంటుంది. అయితే ఉతికిన తర్వాత కూడా అది మురికిగా ఉంటుంది. అటువంటి పరిస్థితిలో దానిని సరిగ్గా ఎలా శుభ్రం చేయాలో తెలుసుకోండి.

**నల్లటి దుస్తులను విడిగా ఉతకండి:**

చాలా మంది తెల్లటి దుస్తులను ఇతర దుస్తులతో కాకుండా విడిగా ఉతుకుతారు. కానీ నల్లటి దుస్తులను రంగు దుస్తులతో ఉతుతారు. దీనివల్ల నల్లటి దుస్తులపై పేరుకుపోయిన మురికి ప్రత్యేకంగా కనిపిస్తుంది. తెల్లటి దుస్తుల మాదిరిగానే నల్లటి దుస్తులను కూడా విడిగా ఉతకండి. ఇది వాటి రంగును అలాగే ఉంచుతుంది. ఇతర బట్టల నుండి వచ్చే మురికి కూడా వాటికి అంటుకోదు.

**చల్లటి నీటిలో ఉతకాలి:**

వేడి నీటిలో బట్టలు ఉతకడం వల్ల మురికి త్వరగా తొలగిపోతుందని అంటారు కానీ నల్లటి బట్టలు ఉతకేటప్పుడు ఈ తప్పు చేయకండి. వేడి నీటిలో నలుపు రంగు త్వరగా మసకబారుతుంది. అందువల్ల ఈ రంగు దుస్తులను ఎల్లప్పుడూ చల్లటి నీటిలో ఉతకాలి. మీరు వాటిని వాషింగ్ మెషీన్‌లో ఉతికినా లేదా చేతితో ఉతికినా. ఇది ముందు వైపు రంగును ఎక్కువసేపు చెక్కుచెదరకుండా ఉంచుతుంది.

**అల్యూమినియం ఫాయిల్ వాడండి:**

వాషింగ్ మెషీన్‌లో ఎల్లప్పుడూ తేలికపాటి డిటర్జెంట్ ఉంచండి. మెషీన్‌లోని డిటర్జెంట్ బాక్స్‌లో ఉంచడం మర్చిపోవద్దు ఎందుకంటే సబ్బు అందులో పేరుకుపోయి బట్టలకు అంటుకుంటుంది. నల్ల రంగు దుస్తులను మెషీన్‌లో మాత్రమే ఉంచండి. దీని తర్వాత అల్యూమినియం ఫాయిల్ బాల్‌ను తయారు చేసి మెషీన్‌లో ఉంచండి. ఇది బట్టలపై స్టాటిక్ విద్యుత్‌ను విడుదల చేస్తుంది. దీని కారణంగా ధూళి లేదా దారపు ఫైబర్‌లు బట్టలకు అంటుకోకుండా ఉంటుంది

**వెనిగర్ కలిపి కడగాలి:**

నల్లటి బట్టలు ఉతకేటప్పుడు 1 చెంచా తెల్లటి వెనిగర్‌ను డిటర్జెంట్‌తో పాటు వాషింగ్ మెషీన్‌లో కలపండి. మీరు చేతితో బట్టలు ఉతుకుతున్నప్పటికీ, నీటలో వెనిగర్ కలపండి. ఈ నీటిలో బట్టలను కొంతసేపు నానబెట్టండి. ఇది నల్లటి రంగును లాక్ చేస్తుంది. అంటే ఉతికిన తర్వాత కూడా బట్టల నుండి రంగు మసకబారదు. వాటి మెరుపు చెక్కుచెదరకుండా ఉంటుంది.

**ఎండలో నేరుగా ఆరబెట్టవద్దు:**

తరచుగా ప్రజలు బట్టలు ఉతికిన తర్వాత వాటిని ఎండలో నేరుగా ఆరబెడతారు. నల్లటి బట్టలతో ఈ తప్పు చేయకండి. అవి ఒక్కసారి ఉతికితే నీరసంగా, నిర్జీవంగా కనిపించడం ప్రారంభిస్తాయి. వాటిని ఎల్లప్పుడూ నీడలో ఆరబెట్టండి. ఇది సూర్యకిరణాలు నేరుగా బట్టలపై పడకుండా నిరోధిస్తుంది. బట్టల రంగు, నాణ్యత క్షీణించదు.

**ఉప్పు వాడండి**

ఉప్పును ఆహారంలో మాత్రమే ఉపయోగించరు. ఇంటి పనులలో కూడా ఇది చాలా ఉపయోగకరంగా ఉంటుంది. ఇది నల్లటి దుస్తులను కొత్తగా ఉంచడంలో సహాయపడుతుంది. ఒక బకెట్‌లో ఉప్పు వేసి అందులో నల్లటి దుస్తులను ఉతకాలి. ఇది రంగు మసకబారకుండా నిరోధిస్తుంది. మెరుపు కొత్తదిగా ఉంటుంది. అటువంటి దుస్తులను చేతితో ఉతకడం ఎల్లప్పుడూ మంచిది. ఇది బట్టల నాణ్యతను చెడగొట్టదు. అలాగే నల్లటి బట్టలు ఎక్కువ కాలం ఉంటాయి. మీరు వాటిని యంత్రంలో ఉతుకుతుంటే వాటిని సున్నితమైన రీతిలో ఉతకడం మంచిది.

# వర్సిటీల ప్రక్షాళన ఇలా మొదలుకావాలి



కూటమి ప్రభుత్వం చిత్తశుద్ధితో విశ్వవిద్యాలయాలను శుద్ధి చేయాలని ఆంధ్రజ్యోతిలో ఇటీవల ఒక రచయిత రాశారు. విశ్వవిద్యాలయాలకు రాజకీయ వాతావరణం కాకుండా విద్యా వాతావరణం అవసరమనేది నిజం. తదనుగుణంగా, అతిథి అధ్యాపక వ్యవస్థ ప్రక్షాళనతోనే ఆ కార్యాచరణ మొదలుకావాలి. ఒక విశ్వవిద్యాలయంలో అతిథి అధ్యాపకుల సగటు వయస్సు 45 నుంచి 50 సంవత్సరాల మధ్య ఉంటుంది. కొన్ని సందర్భాల్లో 55 సంవత్సరాల వరకూ ఉంటుంది. వారు దాదాపు 20 ఏళ్ల క్రితం తమ పీహెచ్‌డీలను పూర్తి చేసుకొని ఉంటారు. అయినా వారు దేశంలోని ప్రభుత్వ/ప్రైవేట్ విశ్వవిద్యాలయంలో అసిస్టెంట్ ప్రొఫెసర్ పదవిని పొందలేకపోయారంటే, సమర్థత కొరవడడం వల్ల, వారు రాష్ట్రం వెలుపల ఏ పదవికీ దరఖాస్తు చేసుకోలేదని భావించవచ్చు. ఇక, ఈ అతిథి అధ్యాపకులలో ఎంతమంది లేదా పరీక్షలో అర్హత సాధించారు? చాలా తక్కువ. అర్హత సాధించిన వారు కూడా అనేక ప్రయత్నాల తర్వాతే క్లియర్ చేశారు. ఉదాహరణకు 2018లో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం అసిస్టెంట్ ప్రొఫెసర్ల నియామకం కోసం స్క్రీనింగ్ పరీక్షను నిర్వహించినప్పుడు అతిథి అధ్యాపకులలో ఎక్కువమంది ఈ పరీక్షలో అర్హత సాధించనేలేదు. పైగా వీరిలో చాలామంది ఆంగ్లంలో ఉపన్యసించలేరు. ఆంధ్ర విశ్వవిద్యాలయంలో 79 దేశాలకు చెందిన విదేశీ విద్యార్థులున్నారు. తరచుగా వారు ఈ అతిథి అధ్యాపకులు అర్థం కాని ప్రాంతీయ భాషలో తమకు బోధిస్తున్నారని వైస్ ఛాన్సలర్‌కు ఫిర్యాదులు చేశారు. అతిథి అధ్యాపకులు భారతీయ విద్యార్థులు కాపీ చేయడాన్ని ప్రోత్సహిస్తారని కూడా విదేశీ విద్యార్థుల నుంచి ఫిర్యాదులు వచ్చాయి. ఒక విద్యార్థి కాపీ చేయడానికి సహకరిస్తూ ఒక గెస్ట్ ఫ్యాకల్టీ సభ్యుడు పట్టుబడ్డాడు కూడా. ఈ అధ్యాపకుల్లో అత్యధికులు ఆంగ్లంలో వ్యాసం రాయలేరు, ఆంగ్లంలో పుస్తకం చదవలేరు. కొంతమంది గెస్ట్ ఫ్యాకల్టీ సభ్యులకు ఉన్నత విద్యలో మార్పు గురించి అవగాహన లేదు. వీరిలో చాలామంది దేశంలోని ఉన్నతవిద్యా సంస్థలను సందర్శించలేదు, జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో సెమినార్ పత్రాన్ని సమర్పించలేదు. విశ్వవిద్యాలయాలలోని అతిథి అధ్యాపకులలో ఎక్కువ మంది రాజకీయ లేదా కుల కారణాల ద్వారా ప్రవేశించారు. అతి తక్కువమంది మాత్రమే అర్హతల కారణంగా విశ్వవిద్యాలయాలలో చేరారు. ఇచ్చిన మొదటి నివేదికలోని సిఫార్సులలో ఒకటి విశ్వవిద్యాలయంలో 'ఇన్ బ్రీడింగ్' తగ్గించడం. అంటే ప్రొఫెసర్లు, అసోసియేట్ ప్రొఫెసర్లు, అసిస్టెంట్ ప్రొఫెసర్లు వంటి విశ్వవిద్యాలయ పోస్టులను రాష్ట్రం వెలుపలి వ్యక్తులతో భర్తీ చేయాలి. ఆ సిఫార్సుకు వ్యతిరేకంగా, స్థానిక వ్యక్తులనే నియమిస్తున్నారు. వాస్తవానికి, అతిథి అధ్యాపకులలో ఎవరికీ సేజ్, రౌట్లెడ్జ్, స్ప్రింగర్ వంటి అంతర్జాతీయంగా ప్రసిద్ధి చెందిన జర్నల్స్‌లో ప్రచురణలు లేవు. అనర్హులైన అతిథి అధ్యాపకులను తొలగించడం ద్వారా విశ్వవిద్యాలయాల ప్రక్షాళన ప్రారంభించాలి. విదేశీ విద్యార్థులను ఆకర్షించడానికి కొత్త ప్రభుత్వం విశ్వవిద్యాలయ ఉపాధ్యాయుల సమగ్ర ఎంపిక ప్రక్రియ చేపట్టాలి. ఆంధ్రప్రదేశ్‌లోని విశ్వవిద్యాలయాలు గత వైభవాన్ని తిరిగి పొందాలి. ముఖ్యంగా, ఆంధ్ర విశ్వవిద్యాలయం దాని వందవ సంవత్సరంలో సంస్కరణలను చేపట్టాలి. భావితరాలకు రోల్ మోడల్‌గా మారే విద్యా పదవుల్లో ప్రతిభ ఉన్న వ్యక్తులను నియమించాలి.

# బాలకార్మికతకు అంతమెప్పుడు



ఈ రోజు అంతర్జాతీయ బాలకార్మిక వ్యవస్థ వ్యతిరేకదినం. అంటే బానిస సంకెళ్ళను తెంచుకొని, మూసిన కనురెప్పలు విప్పుకొని, రెక్కలు కట్టుకొని స్వేచ్ఛా విహంగాలై చిన్నారులు ఎగిరిపోవాల్సిన రోజు ఇది. ఈ ప్రపంచంలో అత్యంత దయనీయమైన విషయం ఏదైనా ఉందీ అంటే అది బాలకార్మిక వ్యవస్థ. రేపటి తరం అని మురుస్తున్న ఆ భవిష్యత్ తరం వేరే దిక్కులేక అన్నమో రామచంద్రా అంటూ రోడ్డున పడడం ప్రపంచంలో అన్నింటినీ మించిన విషాదం. పాపం, పుణ్యం, ప్రపంచ మార్గం ఏదీ తెలియని బాలలు మోయలేని భారాన్ని మోస్తున్నారు. పలకా బలపం పట్టాల్సిన చేతులు పత్తి చేలల్లో మగ్గిపోతున్నాయి. చెంగు చెంగున గంతులు వేయాల్సిన బాల్యం ఇటుక బట్టీల్లో మసిబారిపోతోంది. కాఫీ హోటళ్లలో, కారా?నాల్లో, ఇంకా కాదంటే ఖరీదైన ఇళ్ళల్లో పసిబతుకులు వసివాడి పోతున్నాయి. ఈ రోజు ప్రపంచ వ్యాప్తంగా 160 మిలియన్ల మంది బాలలు బాలకార్మిక వ్యవస్థ విషవలయంలో చిక్కుకున్నారని యూనిసెఫ్ లెక్కలు తెలియజేస్తున్నాయి. దీనర్థం ప్రపంచంలోని ప్రతి పదిమందిలో ఒక పసిప్రాణం బాలకార్మిక వ్యవస్థకు బలైపోతోంది. ఇది స్వయంగా ఐక్యరాజ్యసమితి ప్రకటించిన గణాంకాలు. బాలలను శారీరకంగా, మానసికంగా, సామాజికంగా అణచివేసి, శ్రమదోపిడీకి పాల్పడుతున్న ధనిక, పెట్టుబడీదారీ వర్గం బాలకార్మిక వ్యవస్థను పెంచి పోషిస్తోంది. బట్టీల్లోనూ, గనుల్లోనూ, కారా?నాల్లోనూ, కార్యాలయాల్లోనే కాదు... చివరకు అక్రమ రవాణా ద్వారా చిన్నారులపై లైంగిక దోపిడీ కూడా సర్వసాధారణంగా మారిపోయింది. దీన్ని అడ్డుకునేందుకు అరాకొరా చర్యలే తప్ప, పూర్తిస్థాయిలో, చిత్తశుద్ధితో జరుగుతున్న పనులు చాలా తక్కువ. బాలకార్మిక వ్యవస్థకు ప్రధానమైన కారణం పేదరికం. రెక్కలు ముక్కలు చేసుకున్నా కడుపు నిండని జీవితాలు చిట్టి చేతుల చిన్నారులను పనుల్లోకి దింపుతున్నాయి. దీనికి తోడు నిరక్షరాస్యత చిన్నారులను బడులవైపు కాకుండా పనుల వైపు మళ్ళిస్తోంది. యావత్ ప్రపంచాన్ని కుదిపేస్తోన్న చైల్డ్ లేబర్ సమస్యని ప్రపంచ దేశాలు దశాబ్దాల క్రితమే గుర్తించినప్పటికీ నేటికీ ఎక్కడ వేసిన గొంగడి అక్కడనే అన్న చందంగా ఉంది. ప్రభుత్వ లెక్కల ప్రకారం బాలకార్మిక వ్యవస్థ నిర్మూలన గణాంకాలకే పరిమితమైంది. ఈ నేలపైన పుట్టిన ప్రతి బిడ్డకీ జీవించే హక్కు ఉంటుంది. బాలలకు విద్య, ఆరోగ్యం... రాజ్యాంగం కల్పించిన హక్కులు. బాలకార్మిక వ్యవస్థ చిన్నారుల ప్రతి హక్కునీ హరించివేస్తోంది. కానీ పేదరికంలో జన్మించిన ప్రతి చిన్నారికీ ఇవేవీ వర్తించడం లేదు. బాలకార్మిక నిషేధ చట్టం పనితీరు, చట్టానికి వ్యతిరేకంగా పనిచేయించుకుంటున్న వారికి వేస్తున్న శిక్షలను బట్టి అంచనా వేయవచ్చు. ఇక స్వంత కుటుంబాల్లోనే బాలకార్మికులుగా మిగిలిపోతున్నవారు మన దేశంలో కోకొల్లలు. తల్లిదండ్రులు కూలికిపోతే, బడిమానేసి, బిడ్డల సంరక్షణ చేస్తున్న చిన్నారుల సంఖ్య మనదేశ పాలకుల లెక్కలకు అందనిది. బడ్జెట్ కేటాయింపుల్లో దేశంలో సంగతి సరే, ప్రపంచవ్యాప్తంగా చూసినా సామాజిక రక్షణ నగదు ప్రయోజనాలు (సోషల్ ప్రొటెక్షన్ క్యాష్ బెనిఫిట్స్) పొందుతున్న బాలలు 26.4 శాతం మాత్రమే. ఇక పేదల ఇళ్ళు గడవని స్థితిలో ప్రభుత్వ పథకాల కోసం ఎదురుచూస్తున్న స్థితి. పేదలు బతుకు గడవని స్థితిలో తమ బిడ్డలనే బానిసలుగా మారుస్తున్నారు. దీన్ని అడ్డుకోవడానికి వారి ఆర్థిక పరిస్థితులు మెరుగుపరచడం తప్ప మరో మార్గమే లేదు. బాలకార్మిక వ్యవస్థ నిర్మూలనకు చట్టం చేసి చేతులు దులుపుకునే పరిస్థితి నుంచి దేశం బయటపడాలంటే బడ్జెట్ కేటాయింపులపై దృష్టి సారించాలి. అలాగే వృద్ధుల సంఖ్య గణనీయంగా పెరుగుతూ, నైపుణ్యం లేమితో బాధపడుతున్న మన దేశంలో భవిష్యత్ తరాల చదువుకి ప్రాధాన్యత అత్యంత ఆవశ్యకం. చిన్నారులను విజ్ఞానవంతులుగా తయారుచేయడంలో తొలి అడుగు అక్షరాస్యతను పెంపొందించడం. బడుల నుంచి దూరమవుతోన్న బాలలను గుర్తించి పాఠశాలల్లోకి వారు అడుగిడే ప్రయత్నం చేయడం. నాణ్యమైన చదువుని పిల్లలకు అందించాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందన్న విషయం గుర్తించే వరకూ సమైక్యంగా పోరాడటం. ఇందుకు సుదీర్ఘ కార్యాచరణని రూపొందించుకొని ముందుకు సాగాల్సిన బాధ్యత మనందరిపై ఉంది.

తెలంగాణ సేన
TELANGANA SENA TELUGU DAILY
ఆదివారం 15 - 06 - 2025

# సామాన్య ప్రజలపై కక్షగట్టిన ప్రభుత్వాలు



అబద్ధాలతో అమాయక ప్రజలను నమ్మించి ఎన్నికలలో గెలిచాక ఊసరవెల్లులు కూడా సిగ్గుపడేటట్టు ఈ నాయకులు ఎందుకు తయారవుతున్నారు? వారిలో కనీస మానవ విలువలు లేకనా, లేక ప్రజల బుద్ధి మందగిస్తున్నదా? దీనికి ఏది కారణమైనా, బలయ్యేది మాత్రం నిస్సహాయులైన సామాన్య ప్రజలే! ప్రస్తుతం మన దేశ పరిస్థితి గమనిస్తే ఈ నరబలి ఏ స్థాయిలో జరుగుతుందో తెలుస్తుంది. గుజరాత్‌ను అప్రతిహతంగా మూడు సార్లు గెలిచి పాలించిన ప్రస్తుత ప్రధానమంత్రి పాలన ఆ రాష్ట్రంలో ఎలా జరిగిందో ఇతర రాష్ట్రాల ప్రజలకు తెలిసే అవకాశం లేదు. ఎందుకంటే ఇప్పుడు దేశంలో చేస్తున్నట్టే ప్రజాధనం కోట్లల్లో ఖర్చుపెట్టి మోదీ మానియా సృష్టించి తప్పుడు ప్రచారాలు చేసి ఉంటారాయన. సాంకేతికత అభివృద్ధిని స్వార్థ ప్రయోజనాలకు ఎలా ఉపయోగించుకోవచ్చో పాశ్చాత్య రాజకీయ నాయకులు మన ప్రధానమంత్రి దగ్గర నేర్చుకోవాలి.

అసలు ఇది మౌఖికంగా మొదలుపెట్టినది ఆయన కంటే సీనియర్‌ని, యాభై ఏండ్ల రాజకీయ అనుభవం ఉన్నవాడినని ప్రచారం చేసుకునే నారా చంద్రబాబు నాయుడు. పదే పదే చెయ్యని పనులు తానే చేశానని చెప్పడంతో దేశంలో, రాష్ట్రంలో నిరక్షరాస్య, అమాయక పల్లెటూరి ప్రజలు, ఆయన వలన లబ్ధి పొందిన ఇతర అక్రమ వ్యాపారాలు చేసేవాళ్లూ నమ్మే పరిస్థితి వస్తుంది. నిన్న మొన్న కడపలో బాబు చేసిన ప్రసంగం విన్నాం. తను 1999 నుంచీ 2004 వరకు వేసిన పునాదుల మీద కేసీఆర్ నడిచి తెలంగాణ రాష్ట్రంలో సంపద సృష్టించగలిగారని పాపం ఆ అమాయక ప్రజలకు చెప్పారు. మానవ చరిత్రలో ఇప్పటిదాకా అత్యంత ధనవంతుడు హైదరాబాద్ రాష్ట్ర అధిపతి నిజాం అన్న సంగతి పాపం ఆంధ్ర ప్రాంతం వారికి ఏమి తెలుస్తుంది? అయితే ఇప్పుడున్న భారతదేశ రాజకీయ నాయకులలో బాబు గారు అత్యంత ధనవంతుడన్న విషయం అందరికీ తెలిసిందే! మరి 1978లో రాజకీయాలలో అడుగుపెట్టినప్పుడు ఈయన ఉమ్మడి ఆస్తి రెండెకరాలు మాత్రమే ఉన్నవాడు.

బాబు సంపద తాను అధికారంలో ఉన్న పద్నాలుగేండ్లలోనే సంపాదించారన్నది తేటతెల్లం, ఎలా సంపాదించాడో అన్నదానికి మనకు రుజువులు దొరకకపోయినా! ప్రస్తుతం మోదీ, అదానీ, అంబానీ సాలెగూడు ప్రజలను కీటకాలని చేసి మింగేస్తుందన్న విషయాలు ఒక్కొక్కటీ బయట పడుతున్నాయి. 2014 ఎన్నికలకు ఆయన ఇస్తానన్న రూ.15 లక్షల ధనం 11 ఏండ్లయినా ప్రజలకు పైసా కూడా అందలేదు. కానీ, ఈ 11 ఏండ్లలో మోదీ వేల కోట్లు ప్రజా ధనం వెచ్చించి 154 విదేశీయాత్రలు చేశారన్నది మాత్రం సత్యం. పాపం 10 లక్షల డ్రెస్సు, 2 లక్షల నల్ల కళ్లజోడు, ఒక లక్ష రూపాయల బూట్లు ధరించి ఆ యాత్రలు చేసినా ఫలితం దక్కలేదు. పాకిస్థాన్ ఉగ్రవాదులు భారతీయులని నిర్దాక్షిణ్యంగా చంపినా, ఈ విశ్వ గురువు అనుకుంటున్న వారికి ఏ ఒక్క దేశమూ అండగా నిలవలేదు, రష్యాతో సహా. మరి ఈ పదకొండేండ్లు ఇటు ప్రజలకు ఏమి చెయ్యక, అటు విదేశాలలో పేరు ప్రఖ్యాతులు, ప్రతిష్టలు సంపాదించక ఈయన ఏమి ఉద్ధరించినట్టు? ప్రజాస్వామ్యబద్ధంగా ఎన్నికైన ప్రభుత్వాలను పడగొట్టడం, గెలిచిన విపక్ష నాయకులను భయపెట్టో, డబ్బిచ్చో కొనేయడం తప్ప ఈయన ఏమి సాధించినట్టు. అత్యంత వైవిధ్యం కలిగిన దేశంలో మత విద్వేషాలను రగిలించి, ప్రజలను విడదీయటం, విపక్షాల మీద అధికారం ఉపయోగించి కక్ష తీర్చుకోవటం తప్ప ఈయన ఆత్మకథలో ఇంకేముంటుంది?

ఇక యాభై ఏండ్ల రాజకీయ అనుభవజ్ఞుడు, తెలంగాణలో సర్‌ప్లస్ ధనం దోచుకొని, ఉద్యోగాలు, వ్యాపారాలు, తన వర్గం వారికి దోచిపెట్టి, భూములు ఆక్రమించి, ఏ సంక్షేమమూ తెలంగాణ వారికి రాకుండా జాగ్రత్త వహించి, 58 ఏండ్ల వలస పాలనలో జరిగిన 35 వేల రైతు ఆత్మహత్యలలో సింహభాగం ఆయన పాలనలో జరగగా నేతన్నల కడుపులు మాడ్చి, వేలమంది యువకులను నక్సలైట్ల నెపంతో చంపించి, కేవలం ఆంధ్ర వ్యాపారస్థులను అపర కుబేరులని చేసినది ఈయన ప్రజా పాలనే. రెండు కండ్ల సిద్ధాంతం వల్లిస్తూ, తెలంగాణ అన్న పదాన్ని అసెంబ్లీలో వాడొద్దని నిషేధించిన నియంత ఈయన. పోనీ తెలివి ఉందా అంటే మోసపూరిత విధానాలే కానీ ప్రగతికి కావలసిన మేధ లేదు. మూడేండ్లలో కట్టబడిన తెలంగాణ సచివాలయం లాంటి భవనం తన అమరావతిలో ఒక్కటీ కట్టలేకపోయారు. పదేండ్లలో వెనుకబడిన తెలంగాణ అని ముద్రవేసిన ఈ రాష్ట్రం ఒక మేధావంతుడి చేతిలో అన్నిరంగాలలో దేశానికే ఆదర్శంగా నిలిచింది.

ఇక మన రాష్ట్ర ప్రస్తుత ముఖ్యమంత్రి మోసపూరిత విధానాలలో చంద్రబాబు గురుకులంలోనూ, కక్ష సాధింపు విధానాలలో గుజరాతీ గురుకులంలోనూ ఉన్నతస్థాయి శిక్షణ పొందిన నాయకుడు. సామాన్య ప్రజలను పీడించటానికి బహుశా ఏ నియంతకూ ఈయనకు వచ్చినన్ని ఆలోచనలు వచ్చి ఉండవు. చెరువుల పరిరక్షణ పేరిట బీదవారి ఇండ్లు కూల్చడం, ట్రాఫిక్ నియంత్రణ కోసమని చిరు వ్యాపారులను తరిమెయ్యడం, స్వపక్ష నాయకులను కాపాడుతూ, విపక్ష నాయకుల నిర్మాణాలు కూల్చేయటం, పచ్చని పొలాలలో ఫార్మా కంపెనీ పేరిట విధ్వంసం, ప్రమాదకర కెమికల్ ఫ్యాక్టరీల కోసం బక్క రైతుల భూములు లాక్కోవటం, బడుగు రైతుల భూములలో గోశాలలు వంటివి సామాన్యులకు ప్రత్యక్షంగా నష్టం కలిగిస్తే, కాళేశ్వరం వంటి ప్రాజెక్టును బద్నాం చేసి, ఇతర ప్రాజెక్టులు పూర్తిచెయ్యకుండా, తెలంగాణను అత్యంత నష్టపరిచే బనకచర్ల వంటి ప్రాజెక్టుల మీద, నీటి చౌర్యం మీద నోరు మెదపకపోవటం తెలంగాణ వ్యతిరేక విధానాలకు అద్దం పడుతున్నాయి. ఓ వైపు అడుక్కు తినాల్సిన పరిస్థితి అంటూనే ప్రపంచ అందాల పోటీలు, రాష్ట్రంలో కరెంటు ఇవ్వకుండా ఎక్కడో ఉన్న హిమాచల్‌ప్రదేశ్‌లో రెండు విద్యుత్తు ప్లాంట్లు పెడతామనడం ఏ రకమైన తెలివో ప్రజలే తేల్చుకోవాలి

# మళ్లీ చేయి చాపుడేనా?



ఈయేడు కాలం జర జల్దే జేసేటట్టున్నది. ఆయిటి పూనంగ మల్ల రైతులు పత్తిత్తనాలకు, మక్కిత్తనాలకు దుకాణాలల్లకు ఉరుకాలే. కాలానికి ఎనుకకు పోకుండా ముందుబడి ఇత్తనాలు తేవాలంటే జేబుల గవ్వక్కలు ఉండాలే! కానీ, మల్లొచ్చే పంటకు పెట్టుబడి ఎట్ల తేవాల్నో తెలియక తెలంగాణ రైతన్న తండ్లాడుతుండు. కష్ట సమయంలో రైతు పెట్టుబడిసాయం కోసం ప్రభుత్వం మీద ఆశ పెట్టుకుందామన్న ఆదున్నది కేసీఆర్ ప్రభుత్వం కాదాయె. కేసీఆర్ ముఖ్యమంత్రిగా ఉన్నన్ని నాళ్లు, కరోనా కష్టకాలంలోనూ రైతుబంధు వేసిండ్రు. ఆశలు చూపి అందలమెక్కిన రేవంత్‌రెడ్డి పాలనలో రైతన్నలకు దిక్కుమొక్కు లేకుండాపోయింది. గత రెండుసార్లు ఇచ్చామా అంటే ఇచ్చామన్నట్టు రైతు బంధు సాయం చేశారు. ఈసారి మొత్తానికే మంగళం పాడేందుకు సిద్ధమయ్యారు. ఉమ్మడి రాష్ట్రంలో అప్పుల విషపు కోరల్లో చిక్కుకొని ఉరికొయ్యలకు వేలాడిన తెలంగాణ రైతున్నలు ఎందరో. ఆరుగాలం కష్టపడి పండించిన పంట అప్పులోనికి సరిపోలేదనే ఆవేదనతో పురుగు మందు డబ్బాలకు బలైన రైతుల దుస్థితిని ఉద్యమ నాయకుడు కేసీఆర్ కండ్లారా చూశారు. అందుకే స్వరాష్ట్రాన్ని సాధించాక రైతుబంధు పథకాన్ని ప్రారంభించారు.

మొత్తంగా 11 విడతల్లో లక్షల మంది రైతుల ఖాతాల్లో మొత్తం రూ.72,910 కోట్లు జమచేశారు. నాడు బీజేపీ, కాంగ్రెస్ నేతలు ఈ పథకంపై అవాకులు, చెవాకులు పేలారు. బడా రైతులకు ఎక్కువగా సాయం అందుతున్నదని విమర్శలు చేసినా.. 90 శాతం (42 లక్షలు) ఉన్న రెండెకరాల్లోపు సన్నకారు రైతులకు జరుగుతున్న మేలు వైపే కేసీఆర్ మొగ్గుచూపారు. కేసీఆర్ రైతు బంధు పథకం రైతుల విషయంలో ముమ్మాటికీ గేమ్ ఛేంజరే. రైతు బంధు పథకం అమలు ద్వారా తెలంగాణల రైతులకు అప్పుల బాధలు తప్పాయని అనేక సర్వేలు, నివేదికలు చెప్పినయి. ఇంకా చెప్పాలంటే ప్రపంచ దేశాల్లో రైతుల సంక్షేమం కోసం తీసుకొచ్చిన 20 వినూత్న పథకాల్లో మన రైతుబంధు పథకం కూడా ఒకటని ఐక్యరాజ్య సమితి గుర్తించడం గర్వకారణం. పరాయి పాలనలో తెలంగాణ ఎవుసం ఆకలి చావులు, అప్పులు, ఆత్మహత్యలకు నిలయంగా చేసిండ్రనే గదా నాడు కేసీఆర్ పోరాడారు. రాష్ట్రాన్ని సాధించి ఎవుసాన్ని బాగుచేసిండ్రు. అప్పులు తెచ్చుకునే కాడి నుంచి అప్పులు ఇచ్చే కాడికి రైతన్నలను చేర్చిండ్రు. అట్లాంటి మన తెలంగాణ ఎవుసాన్ని మార్పు పేరుతో కాంగ్రెస్ ఏమార్చింది. 2023లో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ ఎకరానికి రూ.15 వేలు రైతు భరోసా ఇస్తానని నమ్మబలికి మోసం చేసింది. ఆఖరుకు మాటమార్చి ఇస్తామన్న రూ.12 వేలకు ఎగనామం పెట్టి నయవంచన చేస్తున్నది. గత అర్ధ శతాబ్దానికి పైగా తెలంగాణ వెనుకబాటుకు కారణమైన కాంగ్రెస్ మళ్లా ఇప్పుడు సంక్షోభం వైపునకు నడిపిస్తున్నది. కాంగ్రెస్ ప్రభుత్వ అసమర్థ పాలనతో రాష్ట్ర రైతాంగం మళ్లీ అప్పుల మొఖాన చూడాల్సిన పరిస్థితి వచ్చింది. లక్షల రైతు కుటుంబాలకు ధీమాగా మారిన పెట్టుబడి సాయాన్ని స్వార్థ రాజకీయాలకు బలిచేయడం సరికాదు. ఈ సీజన్‌లోనైనా అదును దాటకముందే పెట్టుబడిసాయం అందించాలె.

# సంపన్న దేశం- నిరుపేద ప్రజలు




భారత్ ఈ ఏడాది ప్రపంచంలో నాలుగో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా ఎదుగుతుందని ఐఎంఎఫ్ అంచనా వేస్తున్నది. ప్రస్తుతం నాలుగో స్థానంలో ఉన్న జపాన్‌ను భారత్ దాటేస్తుందని ఓ నివేదికలో వెల్లడించింది. ఇదిలా ఉండగా నీతి ఆయోగ్ సీఈవో బీవీఆర్ సుబ్రమణ్యన్ ఈ సరికే దాటేసిందని గతవారం ఓ ప్రకటన ఇచ్చేశారు. దీనిపై ఆర్థిక నిపుణులలో ఏకాభిప్రాయం లేదన్నది వేరే సంగతి. మోదీ అనుకూల జాతీయ మీడియాకు ఈ శషభిషలు ఏమీ ఉండవు కదా! దేశం ఓ గొప్ప ఆర్థిక మైలురాయి దాటేసిందని, ఏకంగా జపాన్‌నే 'ఓడించిందని' టాంటాం వేస్తున్నది. మోదీ 'విజన్-47' అప్పుడే ప్రభావం చూపుతున్నదని చర్చలతో, విశ్లేషణలతో ఆకాశానికెత్తుతున్నది. ఇదంతా పదకొండేండ్ల బీజేపీ పాలన వల్లే సాధ్యమైందంటూ ఊదరగొడుతున్నది. నాలుగో సంఖ్య చెప్తున్నది ఎంత? దాస్తున్నది ఎంత? సగటు భారతీయునికి దీనివల్ల దక్కేదేమిటి? 'మాది ఇంత గొప్ప ఆర్థిక వ్యవస్థ' అని జబ్బలు చరుచుకోవడం వరకు సరే. తలసరి ఆదాయం, మానవాభివృద్ధి సూచీ వంటి అంశాల్లోకి తొంగిచూస్తే కనిపించే వాస్తవాలు వేరేగా ఉన్నాయి. మన తలసరి జీడీపీ 2,500 డాలర్ల కంటే తక్కువగానే ఉన్నది. అగ్రస్థాయి ఆర్థిక వ్యవస్థల్లో ఇదే కనిష్ఠం కావడం గమనార్హం. అదే శిశు మరణాల రేటులో మాత్రం (24.5 శాతం) ఐదు అగ్రస్థాయి దేశాల్లో శిఖరాగ్రంలో ఉన్నాం.

ఈ మధ్యకాలంలో మోదీనామిక్స్ అనే పదబంధాన్ని కొందరు ఉపయోగిస్తున్నారు. మోదీ హయాంలో అమలైన ఆర్థిక విధానాల సారాంశంగా వారు దీన్ని ఎంచుకొని ఉండవచ్చు. ఇంతకూ ఆ విధానాల రూపురేఖలు ఏమిటనేది పరిశీలిస్తే నిరాశాజనకమైన దృశ్యమే ఆవిష్కృతమవుతుంది. ప్రపంచ కుబేరుల సంఖ్యలో అమెరికా, చైనా తర్వాత భారత్ మూడవ స్థానాన్ని ఆక్రమిస్తున్నది. మరి అంతరాల మాటేమిటి? కుబేరుల సంఖ్యను బట్టి దేశ ప్రజల స్థితిగతులను అంచనా వేయలేం. జీడీపీ తలసరిలో మన ర్యాంకు 144. కొనుగోలు శక్తి అంతరాల్లో 127. మనం ఓడించామని ప్రచారం చేస్తున్న జపాన్‌లో తలసరి జీడీపీని మనం ఇప్పట్లో అందుకునే అవకాశమే లేదు. ప్రపంచ దేశాలతో పోలిస్తే మన సంపద భారీగా కనిపించవచ్చు. కానీ, తలాపిడికెడు అంటే మాత్రం ఎక్కడా నిలవలేం. సంపన్నులు మరింత సంపన్నులవుతుంటే, పేదలు మరింత పేదలవుతున్నారు. భారతదేశంలో దుర్భర పేదరికం దశాబ్ద కాలంలో 27.1 శాతం నుంచి 5.3 శాతానికి తగ్గిందని తాజాగా ప్రపంచ బ్యాంకు ప్రకటించడాన్ని కూడా కేంద్రప్రభుత్వం గొప్పగా చెప్పుకొంటున్నది. కానీ, రోజుకు 3 డాలర్ల కనీస ఆదాయం ఆధారంగా ఈ అంచనా వేస్తారనే సంగతి దాచేస్తున్నారు.డాలర్ రూ.80కి అటిటుగా అనుకున్నా రోజుకు 250 రూపాయలతో గౌరవప్రదమైన జీవితం సాధ్యమేనా అనేది ప్రశ్న. శిఖరాగ్రంలో ఉన్న ఒక శాతం సంపన్నుల దగ్గర 40 శాతానికిపైగా దేశ సంపద మూలుగుతున్నది. 10 శాతం దగ్గర అయితే 77 శాతం సంపద ఉన్నది. అట్టడుగుస్థాయిలోని 50 శాతం జనాభా దగ్గర 11 శాతం సంపద మాత్రమే ఉన్నది. సంపద పంపిణీలో దారుణమైన వ్యత్యాసాలు ఇంకా కొనసాగుతుండటం సంబురాలు చేసుకునే విషయమైతే కాదు.

## ఖాళీ కడుపుతో కలబంద జ్యూస్ తాగితే ఎన్ని లాభాలో తెలిస్తే..



జ్యూస్ తాగలేను అనుకునేవారు అందులో కాస్త నిమ్మరసం, తేనెలాంటివి కలుపుకొని తాగవచ్చు. బీపీ, షుగర్ వంటివి తగ్గడానికి అలోవెరా ఉపయోగపడుతుంది. రోజుకు రెండు స్పూన్ల కలబంద జ్యూస్ తాగాలి. స్నానానికి ముందు చర్మానికి కలబందను సబ్బు రాసుకున్నట్టుగా రాసుకోవాలి. ఆ తర్వాత స్నానం చేస్తే చర్మం క్లీన్ అయిపోతుంది. గుండె సంబంధిత వ్యాధుల నుంచి కూడా రక్షణ కల్పిస్తుంది. రోగనిరోధక శక్తిని పెంచడంతలో కలబంద దోహదం చేస్తుంది. కలబంద ఎన్నో సుగుణాలు ఉన్న ఔషధ మొక్క. కలబందలోని విటమిన్ %దీ, జ, జు%, ఫోలిక్ యాసిడ్ వంటి అనేక పోషకాలు ప్రమాదకర వ్యాధుల నుంచి రక్షణ కల్పిస్తాయి. ఉదయం ఖాళీ కడుపుతో కలబంద జ్యూస్ తాగితే మెరుగైన ఫలితాలు ఉంటాయి. కలబంద రసం మీ పేగు ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తుంది. బరువు తగ్గాలనుకునే వారికి కూడా ఇది బాగా పని చేస్తుంది. శరీరంపై ఏర్పడే గాయాలు మాన్పించే గుణాలు కలబందలో ఉన్నాయి. ఇది చర్మానికి ఎంతో మేలు చేస్తుంది. కలబంద గుజ్జు, కొబ్బరి నూనెను కలిపి జుట్టుకు పట్టిస్తే ఎంతో మృధువుగా తయారవుతుంది. తలలో చుండ్రు వదిలిపోతుంది. కలబందలోని పోషకాలు, ఎంజైములు, అమైనో యాసిడ్స్, ఖనిజాలు అధిక బరువును తగ్గిస్తాయి. ప్రతిరోజూ గ్లాస్ నీటిలో 20 శాతం అలోవెరా గుజ్జును కలిపి తాగాలి. ఇది ఎంతో మేలు చేస్తుంది. కడుపులోని కొవ్వు, చెడుపదర్థాలు, పేగులకు అంటుకుపోయే ఆయిల్ వంటివన్నీ క్లీన్ అయిపోతాయి. శరీరంలోని టాక్సిన్స్‌ను బయటికి పంపించడంలో అలోవెరా జ్యూస్ సాయం చేస్తుంది. జ్యూస్ తాగలేను అనుకునేవారు అందులో కాస్త నిమ్మరసం, తేనెలాంటివి కలుపుకొని తాగవచ్చు. బీపీ, షుగర్ వంటివి తగ్గడానికి అలోవెరా ఉపయోగపడుతుంది. రోజుకు రెండు స్పూన్ల కలబంద జ్యూస్ తాగాలి. స్నానానికి ముందు చర్మానికి కలబందను సబ్బు రాసుకున్నట్టుగా రాసుకోవాలి. ఆ తర్వాత స్నానం చేస్తే చర్మం క్లీన్ అయిపోతుంది. గుండె సంబంధిత వ్యాధుల నుంచి కూడా రక్షణ కల్పిస్తుంది. రోగనిరోధక శక్తిని పెంచడంతలో కలబంద దోహదం చేస్తుంది.

## లేట్ నైట్ తినే అలవాటా.. వెంటనే మార్చుకోండి..

## లేదంటే ఈ 5 వ్యాధులు జీవితాంతం వెంటాడతాయి..



గత కొన్నేళ్ళ క్రితం వరకూ తినడం, నిద్రపోవడం పని చేయడం ఇలా ప్రతి విషయంలోనూ కొన్ని నియమాలున్నాయి. రాత్రి త్వరగా తిని.. త్వరగా నిద్రపోవడం.. తెల్లవారుజామునే నిద్ర లేవడం చేసేవారు. అయితే మారిన కాలంతో పాటు జీవన శైలిలో కూడా అనేక మార్పులు వచ్చాయి. ఇప్పుడు తినడానికి, నిద్రపోవడానికి.. నిద్ర లేవడానికి కూడా సమయం సందర్భం లేదు. ఎప్పుడు బడితే అప్పుడు చేస్తున్నారు. అయితే ఆలస్యంగా తినడం అలవాటు మీకుందా.. ఈ అలవాటు ఎంత ప్రమాదమో ఈ రోజు తెలుసుకుందాం.. నేటి మనిషి జీవితం ఉరుకుల పగురులతో సాగుతోంది. కాలంతో పోటీ పడుతూ మనషి జీవిస్తున్న తరుణంలో జీవన శైలిలో అనేక మార్పులు చోటు చేసుకున్నాయి. దినచర్యలో కూడా మార్పులు జరుగుతున్నాయి. ఆలస్యంగా నిద్రపోవడం, ఆలస్యంగా తినడం చాలా మందికి అలవాటుగా మారింది. దీనికి కారణం పని భారం లేదా అధిక చదువుల ఒత్తిడి అని అని కూడా చెప్పవచ్చు. మనం ఎటువంటి టైమ్ టేబుల్ లేకుండా వివిధ కారణాల వల్ల తినే అలవాటులో విపరీతమైన మార్పులు వచ్చాయి. భోజనం చేయడానికి సమయం లేకపోతే..రాత్రి భోజనం ఆలస్యంగా తింటున్నారని నిపుణులు అంటున్నారు. అయితే ఇలా ఆలస్యంగా తినడం వలన ఆరోగ్యానికి స్లో పాయిజన్ గా ఆ ఆహారం మారుతుందని మీకు తెలుసా?

### ఆలస్యంగా తినడం వల్ల నిద్ర నాణ్యతపై ప్రతికూల ప్రభావం

రాత్రి 8 గంటల తర్వాత తినడం వల్ల శరీరం జీర్ణక్రియ, హార్మోన్ల సమతుల్యత , నిద్ర నాణ్యతపై చెడు ప్రభావం చూపుతుందని నిపుణుల చెబుతున్నారు. సమయానికి ఆహారం తినకపోవడం వలన అనేక వ్యాధులకు కారణమవుతుంది. ఆలస్యంగా తినడం వల్ల కలిగే నష్టాలు.. దానిని నివారించే మార్గాలను తెలుసుకుందాం.

### ఆలస్యంగా తినడం వల్ల కలిగే నష్టాలు ఏమిటి?


జీర్ణవ్యవస్థపై ప్రభావాలు: రాత్రి ఆలస్యంగా తినడం వల్ల శరీరంలో జీర్ణ ప్రక్రియ మందగిస్తుంది. భోజనం చేసిన వెంటనే నిద్రపోయినప్పుడు.. ఆహారం సరిగ్గా జీర్ణం కాదు, దీనివల్ల గ్యాస్, అసిడిటీ, మలబద్ధకం వంటి సమస్యలు వస్తాయి. బరువు పెరగడం ఖాయం: రాత్రి ఆలస్యంగా భోజనం చేసినప్పుడు శరీరం ఆ ఆహారాన్ని జీర్ణం చేయడనికి బదులుగా కొవ్వుగా నిల్వ చేయడం ప్రారంభిస్తుంది. ఇది వేగంగా బరువు పెరగడానికి దారితీస్తుంది. ముఖ్యంగా బొడ్డు, నడుము దగ్గర కొవ్వు పెరుగుతుంది.

### ఈ పరిహారాలు చేసి చూడండి.. లక్ష్మీదేవి అనుగ్రహం మీ సొంతం

నిద్ర లేమి సమస్య: రాత్రి సమయంలో అధిక మొత్తంలో ఆహారం తినడం వల్ల శరీరంలో జీర్ణక్రియ ప్రక్రియ కొనసాగుతుంది. ఇది గాఢ నిద్రను నిరోధిస్తుంది. తరచుగా మేల్కొనడం, విశ్రాంతి లేకపోవడం లేదా నిద్రలేమి వంటి సమస్యలు కూడా సంభవించవచ్చు. మధుమేహం, గుండె జబ్బుల ప్రమాదం: ఆలస్యంగా తినడం వల్ల రక్తంలో చక్కెర స్థాయి అసమతుల్యత చెందుతుందని , ఇన్సులిన్ ప్రభావం తగ్గుతుందని, టైప్ 2 డయాబెటిస్, గుండె జబ్బుల ప్రమాదాన్ని పెంచుతుందని పరిశోధనలు చెబుతున్నాయి. యాసిడ్ రిఫ్లక్స్, గుండెల్లో మంట: రాత్రి ఆలస్యంగా భోజనం చేసిన వెంటనే నిద్రపోవడం వలన కడుపులో ఆమ్లం పెరుగుతుంది. ఇది గుండెల్లో మంట, యాసిడ్ రిఫ్లక్స్‌కు దారితీస్తుంది. మంచి ఆరోగ్యం కోసం ఏమి చేయాలంటే రాత్రి 7 నుంచి 8 గంటల మధ్య భోజనం చేయండి. తిన్న తర్వాత కనీసం 2 గంటల వరకూ నిద్రపోవద్దు. అంటే తిన్న ఆహారానికి.. నిద్రకు మధ్య రెండు గంటల గ్యాప్ ఉండేలా చూసుకోండి. రాత్రి సమయంలో కిచిడి, గంజి లేదా కూరగాయల సూప్ వంటి తేలికైన , సులభంగా జీర్ణమయ్యే ఆహారాన్ని తినండి. రాత్రి కెఫిన్ , చక్కెర కలిగిన ఆహారాలకు దూరంగా ఉండండి. దినచర్యలో యోగా, నడక, వ్యాయామం చేర్చుకోండి. రాత్రి భోజనం తర్వాత 10-15 నిమిషాలు నడవడం చాలా ప్రయోజనకరంగా ఉంటుంది

## ఆరోగ్యంతో పాటు ఐశ్వర్యం..

## ఈ మొక్క ఇంట్లో పెంచితే పైసలు మస్తుగా వస్తాయి..!



వాస్తు నిపుణులు చెప్పినట్లు మందార పువ్వుకు దైవశక్తిని ఆకర్షించే శక్తి ఉంటుంది. ఈ మొక్కను పెంచడం వల్ల ఇంట్లో ఉండే దోషాలు పోతాయని నమ్మకం. ముఖ్యంగా ఈ మొక్కను తూర్పు లేదా ఉత్తర దిశలో పెంచితే మంచిదని చెబుతారు. ఈ రెండు దిశలు అదృష్టాన్ని ఆకర్షిస్తాయని వాస్తులో భావిస్తారు. మందార పూలు సాధారణంగా పల్లెటూళ్లలో ఎక్కువగా కనిపిస్తాయి. ఇప్పటికీ చాలా పల్లెటూరి ఇళ్లలో ఇవి నెమ్మదిగా పెరుగుతూ.. ఇంటిని శుభంగా ఉంచే మంచి చిహ్నంగా ఉన్నాయి. ఈ మొక్కను ఇంట్లో పెంచడం వల్ల లక్ష్మీ కటాక్షం లభిస్తుందని నమ్ముతారు. అయితే మొక్క ఎండిపోకుండా తరచుగా నీరు పోస్తూ జాగ్రత్తగా పెంచాలి. ఆర్థికంగా ఇబ్బందులు ఉన్నవారు.. అప్పుల్లో కూరుకుపోయిన వారు ఈ మందార మొక్కను ఇంట్లో పెంచితే దోషాలు తగ్గుతాయని వాస్తు నిపుణులు చెబుతున్నారు. ముఖ్యంగా శుక్రవారం రోజున మీ ఇంట్లో డబ్బు నిల్వ చేసే చోట మందార పూలను ఉంచి.. గణపతిని దుర్గాదేవిని ధ్యానిస్తే మంచి ఫలితాలు వస్తాయని నమ్మకం. ఈ పనిని 7 రోజులపాటు రోజూ చేస్తే డబ్బు సమస్యలు దూరమవుతాయట. కుటుంబ సంబంధాల్లో గొడవలు, తారసాలు జరుగుతున్నప్పుడు బంధాన్ని బలోపేతం చేసుకోవడానికి మందార పువ్వుతో ఒక పరిష్కారం ఉంది. మీరు నిద్రపోయేటప్పుడు తల కింద పెట్టుకునే దిండు కింద ఈ పువ్వును ఉంచి నిద్రపోండి. ఇది మనసును ప్రశాంతంగా ఉంచి సంబంధాలను మెరుగుపరుస్తుందని నమ్మకం. ఇంట్లో శాంతి కోరే వారు రాత్రివేళ రాగి గిన్నెలో నీటితో కలిపి మందార పూలను ఉంచి.. సూర్యోదయం సమయంలో సూర్యుడికి పూజ చేసి ఆ నీటిని ఇంటి చుట్టూ చల్లుకోవచ్చు. ఇది శుభాన్ని పెంచి, చెడు శక్తులను తొలగించడానికి సహాయపడుతుంది. ఈ విధంగా వాస్తు ప్రకారం మందార మొక్క ఇంట్లో ఉండటం వల్ల ఆధ్యాత్మిక శక్తిని కలగజేయడమే కాకుండా.. డబ్బుకు సంబంధించిన ఇబ్బందులను తగ్గించే అవకాశం కూడా ఉందని నిపుణులు చెబుతున్నారు. మన ఇంట్లో పచ్చదనం, అందం, మంచి వాతావరణాన్ని తీసుకురావడంలో ఈ మొక్క ఎంతో ముఖ్యమైన పాత్ర పోషిస్తుంది.

# బ్లాక్ బాక్స్ అంటే ఏమిటి? విమానానికి ఇది ఎంతకంత ముఖ్యం




అహ్మదాబాద్ విమాన ప్రమాదానికి గల కారణాలను తెలుసుకునేందుకు దర్యాప్తు అధికారులు చర్యలు చేపట్టారు. ఈ ప్రమాదానికి కారణాలు తెలియాలంటే కీలక సాక్ష్యం బ్లాక్ బాక్స్. బ్లాక్ బాక్స్‌లోని డేటాను విశ్లేషించడం ద్వారా అహ్మదాబాద్ విమాన ప్రమాదానికి కచ్చితమైన కారణాలు వెలుగులోకి వస్తాయని అధికారులు భావిస్తున్నారు. విమానంలో జరిగే ప్రతీది బ్లాక్ బాక్స్‌లో రికార్డ్ రేడియో ట్రాఫిక్, సిబ్బందితో జరిపే చర్చలు. పైలట్ల అనౌన్స్‌మెంట్, ప్రైవేట్ సంభాషణలు రికార్డ్. సాధారణంగా విమానాల్లోని బ్లాక్ బాక్స్, కంప్యూటర్ హార్డ్‌డిస్క్ లాంటిది. విమాన ప్రమాదాలు జరిగిన తర్వాత విచారణ సమయంలో కీలక పాత్ర పోషించేది బ్లాక్ బాక్స్. దీని వల్లనే అసలు విమాన ప్రమాదం ఎలా జరిగిందనేది తెలుస్తోంది. విచారణ అధికారులూ ఈ బ్లాక్ బాక్స్‌పైనే ఆధారపడుతుంటారు. విమానంలో జరిగే ప్రతి విషయాన్ని ఇది రికార్డ్ చేసుకుంటుంది. కేవలం కాక్‌పిట్‌లోని సంభాషణలే కాకుండా రేడియో ట్రాఫిక్, సిబ్బందితో జరిపే చర్చలు, పైలట్ల అనౌన్స్‌మెంట్, పైలట్లు ప్రైవేట్‌గా జరిపే సంభాషణలను సైతం రికార్డ్ చేస్తుంది. విమానం బయలు దేరినప్పటి నుంచి ల్యాండ్ అయ్యేదాక ప్రతీది ఇందులో రికార్డ్ అవుతుంది.

### బ్లాక్ బాక్స్ అంటే ఏమిటి?

ప్రతి కమర్షియల్ విమానంలో రెండు బ్లాక్ బాక్స్‌లు ఉంటాయి. ఫ్లైట్ డేటా రికార్డర్, విమానం వేగం, ఎత్తు, ఇంజిన్ పనితీరు, కాక్‌పిట్ వాయిస్ రికార్డర్, పైలట్ల సంభాషణలు, విమానంలో ఇతర శబ్దాల రికార్డ్ చేస్తుంది. పేరుకే బ్లాక్ బాక్స్ కానీ.. ఇది బ్రైట్ ఆరెంజ్ కలర్‌లో ఉంటుంది. ఇది ఏ తీవ్రమైన ప్రమాదాన్నైనా, ఎంతటి అగ్నినైనా తట్టుకొనేలా రూపుదిద్దుకున్న క్రాష్ రెసిస్టెంట్ డివైజ్. ప్రతి కమర్షియల్ విమానంలో ఇలాంటివి రెండు రికార్డర్లు ఉంటాయి. ఒకటి ఫ్లైట్ డేటా రికార్డర్.. ఇది విమానం వేగం, ఎత్తు, ఇంజిన్ పనితీరు, నియంత్రణ ఉపరితలాల కదలికలు వంటి టెక్నికల్ డేటాను రికార్డ్ చేస్తుంది. రెండోది కాక్‌పిట్ వాయిస్ రికార్డర్.. ఇది కాక్‌పిట్‌లో పైలట్ల సంభాషణలు, ఎయిర్ ట్రాఫిక్ కంట్రోల్‌తో వారి కమ్యూనికేషన్లు, విమానంలో ఇతర శబ్దాలను రికార్డ్ చేస్తుంది. ఈ రెండు రికార్డర్‌లలోని డేటాను విశ్లేషించి ప్రమాదానికి ముందు విమానంలో ఏమి జరిగిందో పైలట్లు ఏమి మాట్లాడారో ఏ వ్యవస్థలు ఎలా పనిచేశాయో దర్యాప్తు అధికారులు తెలుసుకుంటారు. బ్లాక్ బాక్స్ ..ప్రమాదానికి దారితీసిన కచ్చితమైన కారణాన్ని గుర్తించి భవిష్యత్తులో ఇలాంటి ప్రమాదాలను జరగకుండా నివారించేందుకు అవసరమైన సమాచారాన్ని అందిస్తుంది. అందుకే బ్లాక్ బాక్స్ విమాన ప్రమాదంలో కారణాలను గుర్తించేందుకు కీలక సాక్ష్యం. ఈ బ్లాక్ బాక్స్ దొరికితే విమాన ప్రమాదానికి కారణాలు తెలుసుకోవడం సులువు అవుతుంది.

### బ్లాక్ బాక్స్ లభించాక ఏం చేస్తారు?

ప్రస్తుతం బ్లాక్ బాక్స్ కోసం వెతుకుతున్నారు. రెస్క్యూ పూర్తయిన వెంటనే దాన్ని వెలికితీస్తారు. అది దొరికిన తరువాత బ్లాక్ బాక్స్‌ను డిజీసీఏ లేదా విమాన ప్రమాదాల దర్యాప్తు సంస్థ ల్యాబ్‌కు పంపిస్తారు. అక్కడ మెమొరీ డేటా డీకోడ్ చేస్తారు. ఆడియో, డేటాను తీస్తారు. రాడార్, %ూుజ% లాగ్స్‌తో అనుసంధానిస్తారు. ఈ ప్రక్రియ పూర్తి కావడానికి కొన్ని రోజులు నుంచి వారం వరకు పడవచ్చు.

### గతంలో బ్లాక్ బాక్స్ ద్వారానే దర్యాప్తు

జర్మన్‌వింగ్స్ విమాన ప్రమాదం (2015), మలేసియా ఎయిర్‌లైన్స్ విమాన ప్రమాద కేసులు, 2020 కోజికోడ్ విమాన ప్రమాదం దర్యాప్తుల్లో బ్లాక్ బాక్స్ కీలక ఆధారమైంది. అప్పట్లో కూడా పైలట్ నిర్ణయాలు, రన్‌వే పరిస్థితులు అన్నీ దీని ద్వారానే తెలిశాయి. సాక్ష్యాలు లేకుండా జరిగిన ప్రమాదాల్లోనూ, బ్లాక్ బాక్స్ ద్వారానే నిజాలు వెలుగులోకి వచ్చాయి.

## రూ.5 లక్షల వరకూ హెల్త్ ఇన్సూరెన్స్ ప్రీమియంపై జీఎస్టీ రద్దు.. జీఎస్టీ జీఓఎం సిఫారసు..!



టర్మ్ లైఫ్ ఇన్సూరెన్స్ పాలసీలు, సీనియర్ సిటిజన్లకు హెల్త్ ఇన్సూరెన్స్ పాలసీ ప్రీమియంలపై జీఎస్టీ పూర్తిగా రద్దు చేయాలని బీహార్ డిప్యూటీ సీఎం సామ్రాట్ చౌదరి అధ్యక్షతన జరిగిన జీఎస్టీ మంత్రుల బృందం (జీఓఎం) సమావేశం ప్రతిపాదించింది. ప్రస్తుతం రూ.5 లక్షల వరకూ ఆరోగ్య బీమా పథకాలపై అందరికీ జీఎస్టీ రద్దు చేయాలని పేర్కొంది. అయితే రూ5. లక్షలు దాటిన ఆరోగ్య బీమా పాలసీలపై 18 శాతం జీఎస్టీ కొనసాగుతుంది. వచ్చేనెలలో కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ అధ్యక్షతన జరిగే జీఎస్టీ కౌన్సిల్ సమావేశంలో హెల్త్ బీమా పాలసీలు, టర్మ్ జీవిత బీమా పాలసీల ప్రీమియం చెల్లింపులపై జీఎస్టీ తగ్గింపు, మినహాయింపు విషయమై తుది నిర్ణయం తీసుకోనున్నది. ఇక కొన్ని వస్తువులపై జీఎస్టీ వసూళ్లను క్రమబద్ధీకరించాలని ప్రతిపాదించింది. తాగునీరు, సైకిళ్లు, ఎక్సర్‌సైజ్ నోట్ బుక్‌లు, లగ్జరీ రిస్ట్ వాచీలు, బూట్లపై తగ్గించాలని సూచించింది. 20 లీటర్ల ప్యాకేజ్డ్ డ్రింక్ వాటర్ మీద జీఎస్టీ 18 నుంచి ఐదు శాతానికి తగ్గించాలని జీఓఎం కోరింది. జీఎస్టీ జీఓఎం సిఫారసులను జీఎస్టీ కౌన్సిల్ ఆమోదిస్తే సైకిళ్లపై 12 నుంచి ఐదు శాతానికి జీఎస్టీ తగ్గి రూ.10 వేల లోపు ధరకు దిగి వస్తాయి. ఎక్సర్‌సైజ్ నోట్ బుక్‌లపై జీఎస్టీ 12 నుంచి ఐదు శాతానికి తగ్గించాలని జీఓఎం ప్రతిపాదించింది. ఇక రూ.25 వేల పై చిలుకు ధర గల లగ్జరీ రిస్ట్ వాచీలపై జీఎస్టీ 18 నుంచి 28 శాతానికి పెంచాలని సూచించింది. రూ.15 వేల పై చిలుకు విలాసవంతమైన బూట్లపై జీఎస్టీని 18 నుంచి 28 శాతానికి పెంచాలని పేర్కొంది.

# కొత్తగా ఉద్యోగం వచ్చిందా? ఆ విషయంలో కచ్చితమైన ప్లానింగ్ ఉండాల్సిందే..!




ప్రస్తుతం డిగ్రీ లేదా ఇంజినీరింగ్ ఫైనల్ ఇయర్‌లో చేరే వారికి ఉద్యోగం అనేది ఓ ఎమోషన్. తమ సొంత కాళ్లపై తాము నిలబడతామనే నమ్మకం కోసం చాలా మంది యువత కొత్త ఉద్యోగాల కోసం చూస్తూ ఉంటారు. అయితే ఉద్యోగం వస్తేనే సరిపోదని ఉద్యోగం వచ్చిన తర్వాత నుంచి ఫైనాన్షియల్ ప్లానింగ్ చాలా ముఖ్యమని నిపుణులు చెబుతున్నారు. ఈ నేపథ్యంలో కొత్త ఉద్యోగం వచ్చిన వాళ్లు తీసుకోవాల్సిన ఫైనాన్షియల్ ప్లానింగ్ గురించి మరిన్ని వివరాలను తెలుసుకుందాం. మొదటి ఉద్యోగం చేసిన వారు కచ్చితంగా ఆర్థిక పరిస్థితులను తిరిగి గాడిలో పెట్టాలని లక్ష్యంగా ఉంచుకోవాలని నిపుణులు చెబుతున్నారు. ఇలా చేయడానికి ఆర్థిక ప్రణాళిక చాలా ముఖ్యమని వివరిస్తున్నారు. మంచి ఆర్థిక ప్రణాళిక మీ ఖర్చులపై స్పష్టత, నియంత్రణను తీసుకురావడమే కాకుండా దీర్ఘకాలిక ఆర్థిక శ్రేయస్సుకు బలమైన పునాది వేస్తుందని చెబుతున్నారు. ఈ నేపథ్యంలో ఆర్థిక ప్రణాళిక విషయంలో తెలుసుకోవాల్సిన ముఖ్య సమాచారాన్ని చూద్దాం.

### ఆర్థిక స్థితి

మీ ఆర్థిక స్థితి గురించి స్పష్టమైన అవగాహన పొందడం చాలా ముఖ్యం. మీ ఆస్తుల నుంచి మీ అప్పులను తీసివేయడం ద్వారా మీ నికర విలువను లెక్కించాలి. ఖర్చు విధానాలు, పొదుపు ప్రాంతాలను గుర్తించడానికి మీ నెలవారీ ఆదాయం, ఖర్చులను ట్రాక్ చేయాలి. అలాగే మీ ప్రస్తుత పొదుపులు, పెట్టుబడి హోల్డింగ్‌లు, బాకీ ఉన్న అప్పులు, ఇప్పటికే ఉన్న బీమా కవరేజీని కూడా పరిశీలించాలి. ఈ స్వీయ అంచనా మీకు సమాచారంతో కూడిన ప్రణాళికతో ముందుకు సాగడానికి అవసరమైన స్పష్టతను ఇస్తుంది.

### ఆర్థిక లక్ష్యాలు

స్మార్ట్ ఫ్రేమ్‌వర్క్‌ని ఉపయోగించి స్వల్పకాలిక (1%-%3 సంవత్సరాలు), దీర్ఘకాలిక (5ం సంవత్సరాలు) లక్ష్యాలను ఏర్పరచుకోవాలి. ఇంటి కోసం పొదుపు చేయడం, పదవీ విరమణ కోసం పెట్టుబడి పెట్టడం లేదా మీ పిల్లల విద్యకు నిధులు సమకూర్చడం వంటివి ఉండవచ్చు. స్పష్టమైన లక్ష్యాలు మీ ప్రణాళిక ఉద్దేశ్యం మరియు దిశను అందిస్తాయి. ఇక వీరు జూలై 1 నుంచి తత్కాల్ టికెట్లు బుక్ చేసుకోలేరు! పాన్ కార్డు ఉన్నవారికి అలర్ట్.. ఇది చేయకపోతే రూ.10 వేల జరిమానా! విజయ్ మాల్యాకు వివిధ దేశాలలో ఎలాంటి ఆస్తులు ఉన్నాయి? వాటి విలువ? బంపర్ ఆఫర్.. ఈ మారుతి కారుపై డిస్కౌంట్.. జూన్ వరకే అవకాశం!

### వాస్తవిక బడ్జెట్

50/30/20 నియమాన్ని ఉపయోగించి మీ బడ్జెట్‌ను రూపొందించుకోవాలి. మీ ఆదాయంలో 50 శాతం నిత్యావసరాలకు, 30 శాతం విచక్షణా ఖర్చులకు, 20 శాతం పొదుపు మరియు రుణ చెల్లింపులకు కేటాయించండి. మీ ఖర్చు అలవాట్లను క్రమం తప్పకుండా పర్యవేక్షించాలి. మీరు మీ ఆదాయానికి తగ్గట్టుగా జీవిస్తున్నారని, మీ లక్ష్యాల వైపు స్థిరంగా పనిచేస్తున్నారని నిర్ధారించుకోవడానికి అవసరమైన చోట సర్దుబాటు చేయాలి.

### అత్యవసర నిధి

మూడు నుంచి ఆరు నెలల జీవన వ్యయాలను ప్రత్యేక, సులభంగా యాక్సెస్ చేయగల ఖాతాలో పక్కన పెట్టాలి. ఈ నిధి వైద్య అత్యవసర పరిస్థితులు, ఉద్యోగ నష్టం లేదా అత్యవసర మరమ్మతులు వంటి ఊహించని సంఘటనలకు ఆర్థిక పరిపుష్టిగా పనిచేస్తుంది. సంక్షోభంలో అప్పులను నివారించడానికి మీకు సహాయపడుతుంది.

### అధిక వడ్డీ అప్పులు

ముఖ్యంగా క్రెడిట్ కార్డ్ బ్యాలెన్స్‌ల వంటి అధిక వడ్డీ రేట్లు ఉన్న అప్పులను చెల్లించడం అత్యంత ప్రాధాన్యతగా ఉండాలి. విలువ తగ్గుతున్న ఆస్తులపై కొత్త అప్పులను నివారించడం గురించి జాగ్రత్త వహిం

### బీమాజి

ఆర్థిక రక్షణకు బీమా చాలా అవసరం. మీ కుటుంబ భవిష్యత్తును కాపాడుకోవడానికి మీకు టర్మ్ లైఫ్ ఇన్సూరెన్స్ పాలసీ ఉండడం చాలా ముఖ్యం. ఆరోగ్యం, ప్రమాద బీమా కూడా అంతే ముఖ్యమైనవి. అవి మీ పొదుపును కోల్పోకుండా వైద్య ఖర్చులను భరించడంలో సహాయపడతాయి. మీ జీవనశైలి అవసరాల ఆధారంగా మీరు వాహన, గృహ లేదా ప్రయాణ బీమా వంటి ఇతర కవరేజీని కూడా పరిగణించవచ్చు. కొత్తగా ఉద్యోగం వచ్చిందా? ఆ విషయంలో కచ్చితమైన ప్లానింగ్ ఉండాల్సిందే..!


# ఒక్కటి చాలు..




రోజురోజుకూ ఎలక్ట్రానిక్ గ్యాడ్జెట్ల వినియోగం పెరుగుతున్నది. ఫోన్, ట్యాబ్, ల్యాపీ.. ఇలా ఒక్కరే మూడునాలుగు ఉపకరణాలను వాడాల్సి వస్తున్నది. వీటికోసం మళ్లీ వేర్వేరు చార్జర్స్ ఉండాల్సిందే! ఇక వేరే దేశాలకు వెళ్లినప్పుడు అక్కడి విద్యుత్ వినియోగానికి అనుగుణంగా.. వేరేవి వాడాల్సిందే! ఈ సమస్యకు ఒకే ఒక్క పరికరం పరిష్కారం చూపుతున్నది. 'మోమ్యాక్స్-1 వరల్డ్' పేరుతో వచ్చిన ఈ ఆల్ ఇన్ వన్ వరల్డ్ ట్రావెల్ అడాప్టర్.. ప్రపంచవ్యాప్తంగా 200 కంటే ఎక్కువ దేశాలను కవర్ చేస్తుంది. మీ ప్రయాణ సమయంలో ప్లగ్‌లను మార్చడంలో ఉండే అన్ని సమస్యలకూ పరిష్కారం చూపుతుంది. ఇందులో జపాన్, అమెరికా, ఆఫ్రికా ఖండం (ఏయూ), యూరోపియన్ యూనియన్ దేశాలు, ఇంగ్లాండ్ దేశాల్లో పనిచేసే యూనివర్సల్ అవుట్‌లెట్ ఉంటుంది. కాబట్టి, ఆయా దేశాల్లోని ప్లగ్ పాయింట్లకు అనుగుణంగా దీన్ని వాడుకోవచ్చు. ఇందులో మూడు యూఎస్‌బీ సీ, రెండు యూఎస్‌బీ ఏ, పోర్టులతోపాటు 1 ఏసీ అవుట్‌లెట్ ఉంటాయి. 70 వాట్స్ పవర్‌తో ల్యాప్‌టాప్, స్మార్ట్‌ఫోన్, ట్యాబ్లెట్, పవర్ బ్యాంక్, కెమెరా మొదలైన వాటిని నిమిషాల్లో పూర్తిగా చార్జ్ చేస్తుంది. ఈ పరికరాన్ని ఉపయోగించి ఒకేసారి నాలుగు పరికరాలను చార్జింగ్ చేసుకోవచ్చు. ఐఫోన్ల కోసం ఫాస్ట్ చార్జింగ్‌ను సపోర్ట్ చేస్తుంది. ఆపిల్ వాచ్‌తో సహా అన్నిరకాల స్మార్ట్‌వాచ్‌లు, ఐప్యాడ్ వంటి టాబ్లెట్లు, టీడబ్ల్యూఎస్ బడ్స్ వంటివి ఈజీగా చార్జ్ చేస్తుంది. కేవలం 226 గ్రాముల బరువుండే దీనిని ఎక్కడికైనా సులభంగా తీసుకువెళ్లొచ్చు. కాబట్టి, తరచూ ప్రయాణాలు చేసేవారికి ఎంతో సౌకర్యవంతంగా ఉంటుంది. మీ సమయం, డబ్బును కూడా ఆదా చేస్తుంది.ఒక్కటి చాలు.. రోజురోజుకూ ఎలక్ట్రానిక్ గ్యాడ్జెట్ల వినియోగం పెరుగుతున్నది. ఫోన్, ట్యాబ్, ల్యాపీ.. ఇలా ఒక్కరే మూడునాలుగు ఉపకరణాలను వాడాల్సి వస్తున్నది. వీటికోసం మళ్లీ వేర్వేరు చార్జర్స్ ఉండాల్సిందే! ఇక వేరే దేశాలకు వెళ్లినప్పుడు అక్కడి విద్యుత్ వినియోగానికి అనుగుణంగా.. వేరేవి వాడాల్సిందే! ఈ సమస్యకు ఒకే ఒక్క పరికరం పరిష్కారం చూపుతున్నది.

## పెట్టుబడిదారులకు శుభవార్త.. ఆ పథకంలో

# పెట్టుబడితో తక్కువ సమయంలో అధిక రాబడి




భారతదేశంలోని పెట్టుబడిదారులు తక్కువ సమయంలో అధిక రాబడి వచ్చే పథకాలపై ఆసక్తి చూపుతున్నారు. ముఖ్యంగా పెట్టుబడి రిస్క్ అయినా పర్లేదు కానీ మంచి రాబడి కోరుకునే వారి సంఖ్య పెరిగింది. ఇలాంటి వారికి లిక్విడ్ మ్యూచువల్ ఫండ్స్ మెరుగైన ఎంపిక అని నిపుణులు చెబుతున్నారు. ఈ నేపథ్యంలో లిక్విడ్ మ్యూచువల్ ఫండ్స్ గురించి మరిన్ని వివరాలను తెలుసుకుందాం. లిక్విడ్ మ్యూచువల్ ఫండ్ అనేది స్వల్పకాలిక రుణ సాధనాల్లో పెట్టుబడి పెట్టే రుణ నిధి. సాధారణంగా లిక్విడ్ మ్యూచువల్ ఫండ్స్‌లో పెట్టుబడి ట్రెజరీ బిల్లులు (టి-బిల్లులు), వాణిజ్య పత్రాలు, డిపాజిట్ సర్టిఫికెట్లు, కొలేటరలైజ్డ్ లెండింగ్, బారోయింగ్ ఆబ్లిగేషన్స్ (సీబీఎల్‌ఓ) వంటి సాధనాల్లో చేస్తారు. వీటి పరిపక్వత కాలం సాధారణంగా 91 రోజుల వరకు ఉంటుంది.

### ఈ నేపథ్యంలో ఈ పథకం ద్వారా వచ్చే ముఖ్య ప్రయోజనాలను తెలుసుకుందాం.

లిక్విడ్ మ్యూచువల్ ఫండ్ ప్రయోజనాలు సాధారణంగా లిక్విడ్ మ్యూచువల్ ఫండ్‌లో ఎంట్రీ, ఎగ్జిట్ రుసుములు ఉండవు. లిక్విడ్ మ్యూచువల్ ఫండ్లలో పెట్టుబడులు స్వల్ప కాలానికి ఉద్దేశించినవి కాబట్టి అవి వడ్డీ రేటు హెచ్చుతగ్గుల నుంచి తక్కువ రిస్క్‌ను ఎదుర్కొంటాయి. కనీస పెట్టుబడి మొత్తం పథకాలను బట్టి మారుతూ ఉంటుంది. పెట్టుబడిదారులు తమ బడ్జెట్ ప్రకారం పెట్టుబడి పెట్టడానికి సరళతను అందిస్తుంది.

### లిక్విడ్ మ్యూచువల్ ఫండ్ పనితీరు

లిక్విడ్ మ్యూచువల్ ఫండ్ పెట్టుబడిదారునికి భద్రత, ద్రవ్యతను అందిస్తుంది. దీని ప్రకారం ఫండ్ మేనేజర్ మంచి క్రెడిట్ రేటింగ్, డిఫాల్ట్ అవకాశాలు తక్కువగా ఉన్న సాధనాల్లో పెట్టుబడి పెడతాడు. రాబడిని సృష్టించడం కంటే మూలధన రక్షణ చాలా ముఖ్యం. ఇది స్వల్పకాలిక పెట్టుబడి ఎంపిక కాబట్టి, వడ్డీ రేటు హెచ్చుతగ్గులకు ఇది తక్కువ హాని కలిగిస్తుంది.

### వీరికి అదనపు ప్రయోజనాలు

తక్కువ రిస్క్‌తో స్వల్పకాలిక పెట్టుబడి పెట్టాలనుకునే పెట్టుబడిదారులు లిక్విడ్ మ్యూచువల్ ఫండ్లలో పెట్టుబడి పెట్టవచ్చు.

వెంటనే నగదు అవసరం లేని మిగులు నగదు ఉన్న వ్యక్తి లిక్విడ్ మ్యూచువల్ ఫండ్లలో పెట్టుబడి పెట్టడం ద్వారా మంచి రాబడిని పొందవచ్చు. లిక్విడ్ ఫండ్లు సాధారణంగా సేవింగ్స్ బ్యాంక్ డిపాజిట్ కంటే మెరుగైన రాబడిని అందిస్తాయి. పెట్టుబడిదారులు తరచుగా అత్యవసర నిధిని నిర్మించడానికి తమ డబ్బును లిక్విడ్ ఫండ్లలో పెడతారు. అవసరమైన సమయంలో డబ్బును సులభంగా పొందవచ్చు.

### పెట్టుబడి పెట్టడం ఇలా

లిక్విడ్ ఫండ్‌లో పెట్టుబడి పెట్టడానికి, మీరు పెట్టుబడి పెట్టాలనుకుంటున్న పథకాన్ని అందించే ఫండ్ హౌస్ వెబ్‌సైట్‌ను సందర్శించవచ్చు. మీరు వెబ్‌సైట్‌లోకి ప్రవేశించిన తర్వాత పెట్టుబడి పెట్టడానికి అవసరమైన దశలను అనుసరించాల్సి ఉంటుంది. లిక్విడ్ మ్యూచువల్ ఫండ్లలో పెట్టుబడి పెట్టడానికి మీరు థర్డ్ పార్టీ పెట్టుబడి యాప్‌లను కూడా ఉపయోగించవచ్చు.పెట్టుబడిదారులకు శుభవార్త.. ఆ పథకంలో పెట్టుబడితో తక్కువ సమయంలో అధిక రాబడి భారతదేశంలోని పెట్టుబడిదారులు తక్కువ సమయంలో అధిక రాబడి వచ్చే పథకాలపై ఆసక్తి చూపుతున్నారు. ముఖ్యంగా పెట్టుబడి రిస్క్ అయినా పర్లేదు కానీ మంచి రాబడి కోరుకునే వారి సంఖ్య పెరిగింది. ఇలాంటి వారికి లిక్విడ్ మ్యూచువల్ ఫండ్స్ మెరుగైన ఎంపిక అని నిపుణులు చెబుతున్నారు. ఈ నేపథ్యంలో లిక్విడ్ మ్యూచువల్ ఫండ్స్ గురించి మరిన్ని వివరాలను తెలుసుకుందాం.

## పాత ఆదాయం పన్ను విధానానికి నిర్మలమ్మ రాంరాం..

## అందరూ కొత్త విధానంలోనే ఐటీ ఫైల్ చేయాలా..?!



వచ్చే ఆర్థిక సంవత్సరా (2025-26)నికి వార్షిక బడ్జెట్‌ను ఫిబ్రవరి ఒకటో తేదీన పార్లమెంట్‌కు సమర్పించేందుకు కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ సర్వ సన్నద్ధం అయ్యారు. ఎప్పటి మాదిరే వేతన జీవులు ఆదాయం పన్ను చట్టంలో మినహాయింపులు పెంచుతారని ఆశిస్తున్నారు. అయితే భారతీయ స్టేట్ బ్యాంక్ (ఎస్బీఐ).. కేంద్ర ప్రభుత్వానికి ప్రీ-బడ్జెట్ సిఫారసుల పేరిట కొన్ని ప్రతిపాదనలు చేసింది. పాత ఆదాయం పన్ను విధానంలోని మినహాయింపులను దశల వారీగా తొలగిస్తూ ఆదాయం పన్ను చెల్లింపు వ్యవస్థను సంఘటితం చేయాలని సూచించింది. మొత్తం 8.2 కోట్ల మంది పన్ను చెల్లింపుదారులను నూతన ఆదాయం పన్ను విధానంలోకి తీసుకురావాలని ప్రతిపాదించింది. 2024జూలైలో 2024-25 ఆర్థిక సంవత్సరానికి పూర్తిస్థాయి బడ్జెట్ సమర్పిస్తూనే కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్.. 1961-ఆదాయం పన్ను చట్టాన్ని సమగ్రంగా సమీక్షించి ఆధునీకరిస్తామని, టాక్స్ ఫ్రేమ్‌వర్క్‌ను సరళతరం చేస్తామని ప్రకటించారు. ఈ నెల 31 నుంచి ప్రారంభమయ్యే బడ్జెట్ సమావేశాల్లోనే కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ కొత్త ఆదాయం పన్ను చట్టాన్ని పార్లమెంట్‌కు సమర్పిస్తారని వార్తలొస్తున్నాయి. ఎస్బీఐ ప్రతిపాదించిన ప్రీ-బడ్జెట్ సూచనలివే.. నేషనల్ పెన్షన్ స్కీం (ఎన్పీఎస్) కింద మినహాయింపు రూ.50 వేల నుంచి రూ.లక్షకు పెంపు. ఆదాయం పన్నుచట్టంలోని 80డీ సెక్షన్ కింద వైద్య ఆరోగ్య బీమా కవరేజీ మినహాయింపు రూ.25 వేల నుంచి రూ.50 వేలకు పెంపు. రూ.15 లక్షల పై చిలుకు ఆదాయం గల వారిపై పన్ను 25 శాతానికి తగ్గించాలి. బ్యాంకు డిపాజిట్లపై పన్ను 15 శాతం చేయాలి. ఆరోగ్య బీమా లేదా ఎన్పీఎస్ పరిమితి రూ.50/75 వేలు లేదా రూ.లక్ష వరకూ పెంచాలి. దీనివల్ల ప్రభుత్వ ఖజానాకు రూ.74 వేల కోట్ల నుంచి రూ.1.08 లక్షల కోట్లు నష్టం. రూ.15 లక్షల పై చిలుకు ఆదాయం కల వారిపై 30 శాతం పన్ను కొనసాగించినా రూ.10-15 లక్షల మధ్య ఆదాయం గల వారిపై 15శాతం పన్ను విధించాలి. హెల్త్‌కేర్/ ఎన్పీఎస్ మినహాయింపులు రూ.25,000/ రూ.50,000 లేదా రూ.50 వేలు /75 వేలు లేదా రూ.50 వేలు లేదా రూ.లక్ష పెంచాలి. దీనివల్ల ప్రభుత్వ ఖజానాకు రూ.16 వేల నుంచి రూ.50 వేల కోట్ల నష్టం. అదే సమయంలో మధ్య తరగతి కుటుంబాలకు రూ.34,000 నుంచి రూ.1.15 లక్షల వరకూ ఆదా అవుతుంది. రూ.15 లక్షల పై చిలుకు ఆదాయం గల వారిపై పన్ను 25 శాతానికి పరిమితం చేయాలి. రూ.10-15 లక్షల్లోపు ఆదాయం గల వారిపై 15 శాతం విధించాలి. హెల్త్‌కేర్, ఎన్పీఎస్ మినహాయింపులను బట్టి ప్రభుత్వ ఖజానాకు రూ.85,000 కోట్ల నుంచి రూ. 1.19 లక్షల కోట్ల నష్టం వాటిల్లుతుంది. మధ్య తరగతి కుటుంబాలకు బెనిఫిట్లు కల్పించడం వల్ల ద్రవ్య లభ్యతపై మోస్తరు ప్రభావం పడుతుంది. రూ.15 లక్షల పై చిలుకు ఆదాయం గల వారిపై 30 శాతం ఐటీతోపాటు రూ.10-15 లక్షల్లోపు ఆదాయం గల వారికి పన్ను తగ్గింపుతో నేరుగా డిస్పోజబుల్ ఇన్‌కం వల్ల ప్రభుత్వ ఖజానాకు మేలు జరుగుతుందని ఎస్బీఐ పేర్కొంది. ఒకవైపు ప్రత్యక్షంగా ఆదాయం పన్ను చెల్లిస్తూ, మరోవైపు అధిక జీఎస్టీ రేట్లు చెల్లించాల్సి వస్తున్నదని మధ్య తరగతి పన్నుచెల్లింపుదారులు అంటున్నారు. ఇది అసమానతలకు దారి తీస్తుందని చెబుతున్నారు. పట్టణాల్లో ఆహార వస్తువుల ధరలు ప్రజల డిస్పోజబుల్ ఇన్‌కం హరించేస్తాయి. ఫలితంగా ప్రయివేట్ వస్తువుల వినియోగం తగ్గుతుంది. తాత్కాలికంగా ఆదాయం నష్టపోయినా దీర్ఘకాలికంగా ప్రభుత్వ ఖజానకు మేలు జరుగుతుందని ఎస్బీఐ ప్రీ బడ్జెట్ సూచనల్లో పేర్కొంది.

# రామాయణ్‌ను వదిలేసుకున్న ప్రియాంక

## శూర్పణఖగా రకుల్!



ప్రస్తుతం తెరకెక్కుతున్న భారీ బడ్జెట్ చిత్రాల్లో రామాయణ్ ఒకటి. రణ్‌బీర్ కపూర్ రాముడిగా, సౌత్ స్టార్ హీరోయిన్ సాయిపల్లవి సీతగా నటిస్తోంది. కన్నడ స్టార్ యశ్ రావణుడి పాత్ర పోషిస్తున్నాడు. నితేశ్ తివారీ దర్శకత్వం వహిస్తున్న ఈ సినిమా షూటింగ్ ఇదివరకే మొదలైంది. వచ్చే ఏడాది దీపావళికి తొలి భాగాన్ని, 2027లో రెండో భాగాన్ని రిలీజ్ చేయాలని మేకర్స్ ఆలోచిస్తున్నారు.

**ప్రియాంక అవుట్**

తాజాగా ఈ సినిమాకు సంబంధించిన ఓ ఆసక్తికర విషయం ఫిల్మీదునియాలో చక్కర్లు కొడుతోంది. రావణుడి చెల్లెలు శూర్పణఖ పాత్ర కోసం స్టార్ హీరోయిన్లను సంప్రదించారట! మొదట ఈ అవకాశం గ్లోబల్ బ్యూటీ ప్రియాంక చోప్రాను వరించిందట. కానీ, తన చేతిలో ఉన్న ?ప్రాజెక్టులతో ఆమె ఫుల్ బిజీగా ఉందట. దీంతో రామాయణ్ చిత్రయూనిట్.. ప్రియాంకను వదిలేసి రకుల్ ప్రీత్ సింగ్‌ను శూర్పణఖ పాత్ర కోసం సంప్రదించినట్లు తెలుస్తోంది. ఇంత పెద్ద ప్రాజెక్టులో భాగం కావడం కంటే సంతోషం ఇంకేముంటుందని రకుల్ వెంటనే రామాయణ్‌కు ఓకే చెప్పినట్లు భోగట్టా!

రామాయణ్..

ఈ క్రమంలో ఆమెకు లుక్ టెస్ట్ చేసేందుకు సిద్ధమవుతున్నారని సమాచారం. మరి ఇదెంతవరకు నిజమన్నది తెలియాల్సి ఉంది. రామాయణ్ విషయానికి వస్తే సన్నీ డియోల్ హనుమంతుడిగా, లారా దత్తా కైకేయిగా కనిపించనున్నారు. ఇక ప్రియాంక చోప్రా.. ప్రస్తుతం రాజమౌళి- మహేశ్‌బాబు (%యాపీడీ%29) సినిమాతో బిజీగా ఉంది. అటు రకుల్.. చివరగా మేరే హజ్బెండ్ కీ బీవీ మూవీలో కనిపించింది. ప్రస్తుతం ఇండియన్ 3, దేదే ప్యార్ దే 2 చిత్రాల్లో నటిస్తోంది.

# ఒక వ్యక్తి వల్ల మాత్రమే తాను ఇబ్బంది ఎదుర్కొన్నా..

దక్షిణాదిలో తాను క్యాస్టింగ్ కౌచ్ ఎదుర్కొన్నట్లు గతంలో చెప్పిన మాటలు నిజమేనని మరోసారి 'దంగల్' నటి ఫాతిమా పేర్కొంది. కానీ, తను చేసిన వ్యాఖ్యలను కొందరు తప్పుగా అర్థం చేసుకున్నారని తెలిపింది. ఒక వ్యక్తి వల్ల మాత్రమే తాను ఇబ్బంది ఎదుర్కొన్నానని క్లారిటీ ఇచ్చింది. అతను ఒక ఏజెంట్ కావచ్చు లేదా చిన్న నిర్మాత కావచ్చని చెప్పింది. కానీ, దక్షిణాది చిత్ర పరిశ్రమ మొత్తాన్ని తాను తప్పుపట్టలేదని స్పష్టత ఇచ్చింది. ఒకరి గురించి చెప్పిన మాటలను కొందరు అదేపనిగా అక్కడి పరిశ్రమ మొత్తాన్ని ఆపాదిస్తూ ప్రచారం చేయడం చాలా తప్పని పేర్కొంది. ' కాస్టింగ్ కౌచ్ అనేది ప్రతి పరిశ్రమలో ఉంది. అనేక రంగాలలో కూడా ఇలాంటి వాతావరణమే ఉంది. దారి వెంట వెళ్తున్న ఒక స్త్రీని అదేపనిగా చూస్తూ ఆమెను తప్పుగ చూసే వారు ఎందరో ఉన్నారు. వాటిని దాటుకుని నేటి మహిళ ముందుకు వెళ్తుంది.' అని ఆమె చెప్పింది. అమిర్ ఖాన్ నటించిన దంగల్ మూవీతో నటి ఫాతిమాకు మంచి గుర్తింపు వచ్చింది. గీతా ఫోగట్ పాత్రలో ఆమె అదరగొట్టేసింది. 2015లో ఆమె తెలుగులో నటించిన 'నువ్వు నేను ఒకటవుదాం' చిత్రం విడుదలైంది. ఆ మూవీ తర్వాత మరో సినిమా చేస్తున్న క్రమంలోనే ఒక నిర్మాత నుంచి కాస్టింగ్ కౌచ్ ఎదుర్కొన్నట్లు గతంలో ఇలా చెప్పింది. ' హైదరాబాద్‌లో నేను చిన్నస్థాయి నిర్మాతలను కలుసుకున్నాను. ఒక హౌటల్‌లో దిగాను. ఆ నిర్మాతలు కాస్టింగ్ కౌచ్ గురించి నాతో మాట్లాడారు.



# కుబేర ప్రీ రిలీజ్ ఈవెంట్ వాయిదా



చిత్రం ప్రీ రిలీజ్ తాజాగా వాయిదా పడింది. త్వరలోనే కొత్త తేదీని ప్రకటిస్తామని మేకర్స్ ప్రకటించారు. శేఖర్ కమ్ముల దర్శకత్వంలో తమిళ నటుడు ధనుష్, టాలీవుడ్ నటుడు నాగార్జున, రష్మిక మందన్నా ప్రధాన పాత్రల్లో నటిస్తున్న పాన్ ఇండియా చిత్రం కుబేర తెలుగు, తమిళం, హిందీ, కన్నడ, మలయాళ భాషల్లో మల్టీ లింగ్వల్ ప్రాజెక్ట్‌గా తెరకెక్కుతున్న ఈ సినిమాను శ్రీ వెంకటేశ్వర సినిమాస్ అమిగోస్ క్రియేషన్స్ ప్రైవేట్ లిమిటెడ్ బ్యానర్లపై సునీల్ నారంగ్, పుస్కూర్ రామ్మోహన్ రావు నిర్మిస్తున్నారు. ఈ చిత్రం జూన్ 20, 2025న ప్రేక్షకుల ముందుకు రాబోతుంది. ఈ సందర్భంగా వరుస ప్రమోషన్స్ నిర్వహిస్తుంది చిత్రయూనిట్. ఇందులో భాగంగానే నేడు ప్రీ రిలీజ్ ఈవెంట్‌తో పాటు ట్రైలర్ లాంఛ్ చేసేందుకు మేకర్స్ ప్లాన్ చేసుకున్నారు. అయితే ఈ క్రమంలోనే గుజరాత్‌లోని అహ్మదాబాద్‌లో విమాన ప్రమాదం జరుగడంతో 241 మంది మరణించారు. దీంతో వారికి నివాళులు అర్పిస్తూ.. ప్రీ రిలీజ్ వేడుకను వాయిదా వేసుకుంది చిత్రయూనిట్. త్వరలోనే కొత్త తేదీతో ముందుకు రాబోతున్నట్లు ప్రకటించింది.

# మూడు రోజుల ముందే ఇలా జరిగిందేంటి?



ప్రభాస్ 'రాజాసాబ్' సినిమా టీజర్.. ఈ నెల 16న రిలీజ్ చేస్తామని కొన్నిరోజుల క్రితం ప్రకటించారు. దీంతో అభిమానులు ఆత్రుతతో ఎదురుచూస్తున్నారు. సరిగ్గా ఇలాంటి సమయంలో అనుకోనిది జరిగింది. ఎవరో టీజర్‌ని లీక్ చేశారు. దీంతో ఇందుకు సంబంధించిన ఫొటోలు, వీడియో క్లిప్స్ సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. దీంతో మూవీ టీమ్ అలెర్ట్ అయిపోయింది. హెచ్చరిస్తూ ట్వీట్ చేసింది. రాజాసాబ్ కంటెంట్ ఎవరి సోషల్ మీడియాలోనైనా కనిపిస్తే కఠిన చర్యలు తీసుకుంటాం. అలానే అకౌంట్ సస్పెండ్ చేస్తాం. అందరూ మాకు సహకరిస్తారని అనుకుంటున్నాం' అని మూవీ టీమ్ ట్వీట్ చేసింది. మారుతి దర్శకత్వం వహించిన ఈ సినిమాని ఈ ఏడాది డిసెంబరు 5న థియేటర్లలోకి తీసుకురాబోతున్నట్లు కొన్నిరోజుల క్రితమే అనౌన్స్ చేశారు. హారర్ కామెడీ బ్యాక్ డ్రాప్ స్టోరీతో తీస్తున్న ఈ సినిమాలో ప్రభాస్ సరసన మాళవిక మోహనన్, నిధి అగర్వాల్ నటించారు. సంజయ్ దత్ విలన్‌గా చేశాడు. తమన్ సంగీతమందించాడు. ఇప్పటికే చాన్నాళ్లుగా షూటింగ్ జరుపుకొంటున్న ఈ చిత్రంలో వీఎఫ్ఎక్స్ వర్క్ ఎక్కువగా ఉండటం వల్ల ఆలస్యమవుతున్నట్లు తెలుస్తోంది. మరో మూడు రోజుల్లో రాబోయే టీజర్‌తో మూవీ కంటెంట్ ఏంటనేది క్లారిటీ వస్తుంది




# ఓటీటీలోకి వచ్చేసిన 'రానా నాయుడు 2'

విక్టరీ వెంకటేష్, రానా దగ్గుబాటి ప్రధాన పాత్రల్లో నటించిన 'రానా నాయుడు' వెబ్ సిరీస్ సీజన్ 2 తాజాగా ఓటీటీలోకి వచ్చేసింది. తెలుగుతో పాటు హిందీ, తమిళ, కన్నడ, మలయాళ, ఇంగ్లీష్ భాషల్లో ప్రస్తుతం నెట్‌ఫ్లిక్స్ వేదికగా అందుబాటులో ఉంది. అమెరికన్ సిరీస్ రే డోనవన్‌కి రీమేక్‌గా వచ్చిన ఫస్ట్ సీజన్ మంచి విజయాన్ని అందుకుంది. దీంతో దీనికి కొనసాగింపుగా రెండో సీజన్‌ను తీసుకువచ్చారు మేకర్స్. కరణ్ అంశుమాన్, సుపర్ణ్ ఎస్. వర్మ సంయుక్తంగా దర్శకత్వం వహించిన ఈ వెబ్ సిరీస్‌లో సుర్వీన్ చావ్లా, సుశాంత్ సింగ్, అభిషేక్ బెనర్జీ, గౌరవ్ చోప్రా, ప్రియ బెనర్జీ, రాజేష్ జైస్ తదితరులు కీలక పాత్రల్లో నటించారు.




# 'కుబేరా' ప్రీ రిలీజ్ ఈవెంట్.. కొత్త డేట్ ఇదే.!

శేఖర్ కమ్ముల దర్శకత్వంలో తమిళ నటుడు ధనుష్, టాలీవుడ్ నటుడు నాగార్జున, రష్మిక మందన్నా ప్రధాన పాత్రల్లో నటిస్తున్న పాన్ ఇండియా చిత్రం 'కుబేర' పాన్ ఇండియా లెవల్లో తెరకెక్కుతున్న ఈ సినిమాను శ్రీ వెంకటేశ్వర సినిమాస్ అమిగోస్ క్రియేషన్స్ ప్రైవేట్ లిమిటెడ్ బ్యానర్లపై సునీల్ నారంగ్, పుస్కూర్ రామ్మోహన్ రావు నిర్మిస్తున్నారు. ఈ చిత్రం జూన్ 20, 2025న ప్రేక్షకుల ముందుకు రాబోతుంది. అయితే ఈ మూవీ ప్రీ రిలీజ్ వేడుకను వాయిదా వేసిన విషయం తెలిసిందే. గుజరాత్‌లోని అహ్మదాబాద్‌లో విమాన ప్రమాదం జరగడంతో ఈ వేడుకను వాయిదా వేసుకున్నారు మేకర్స్. తాజాగా ఈ వేడుకకి సంబంధించి కొత్త డేట్‌ని ప్రకటించారు. కుబేరా ప్రీ రిలీజ్ వేడుకను జూన్ 15న హైదరాబాద్‌లో గ్రాండ్‌గా నిర్వహించబోతున్నట్లు తెలిపారు. అలాగే ఈ మూవీ నుంచి రేపు ట్రైలర్‌ను విడుదల చేయనున్నట్లు చిత్రయూనిట్ ప్రకటించింది.

Editor, printed and owned by Bommarboyina Venkanna, Associate Editor K Rajendra Prasad “office: Amber Nagar, Parshigutta, Secundrabad, Cell.no: 099592 36324, 9912824332